'ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలు ఎవరినీ క్షమించవు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12 సంచిక: 98

శనివారం 29-6-2019

లంకను ముంచిన దక్షిణాఫ్రికా

ప్రపంచకప్‌లో మూడో ఓటమితో లంక సెమీస్ అవకాశాలు సంక్లిష్టం. - స్పోర్ట్స్‌లో

ఖరీదైన నగరం ముంబై

మెర్సెర్ నివేదికలో వెల్లడి.. ఆసియా టాప్-20లో చోటు -బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

చట్ట సవరణతో పుర'పోరు'

- వార్డులను ఖరారు చేస్తూ ఆర్డినెన్స్ జారీ
- 138 పట్టణ స్థానిక సంస్థల్లో డివిజన్లు/వార్డుల ప్రకటన
- జనాభా, ఓటర్ల ప్రాతిపదికన వార్డులు, డివిజన్ల విభజన
- జూలై నెలాఖర్లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకే...
- ఎన్నికల తర్వాతే కొత్త మున్సిపల్ చట్టం - 4లో

గోదావరి నుంచి కృష్ణాకు..

రోజుకు 4 టీఎంసీలు

సాగర్‌కు రెండు, శ్రీశైలానికి రెండు టీఎంసీలు

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఏకాభిప్రాయం

- దీనిపై అధ్యయనం చేసి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- అభయారణ్యం, వైల్డ్ లైఫ్ శాంక్చరీలను తప్పిస్తూ అలైన్‌మెంట్ రూపొందించాలని సూచన
- నీటి వినియోగం ఆధారంగా దామాషా పద్ధతిలో ప్రాజెక్టు వ్యయం భరించాలని నిర్ణయం
- గోదావరి-కృష్ణా అనుసంధానం రెండేళ్లలోగా పూర్తి కావాలని కేసీఆర్, వైఎస్ జగన్ ఆకాంక్ష

శుక్రవారం ప్రగతి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: కృష్ణా పరీవాహక ప్రాంతంలో నీటి లభ్యత తగ్గడం, ఆల్మట్టి జలాశయం ఎత్తును కర్ణాటక ప్రభుత్వం 519.6 అడుగుల నుంచి 524.65 అడుగులకు పెంచుతుండటం వల్ల రానున్న రోజుల్లో నీటి లభ్యత మరింత తగ్గే ప్రమాదం ముంచుకొస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల పరిధిలో సాగునీటికే కాదు తాగునీటికీ తీవ్ర ఇబ్బందులు తప్పవని సాగునీటి రంగ నిపుణులు తేల్చి చెబుతున్నారు. ఇదే సమయంలో గోదావరి నుంచి ఏటా సగటున మూడు వేల టీఎంసీల చొప్పున సముద్రంలో మిగతా 2వ పేజీలో ▶

బేసిన్లు లేవు.. భేషజాల్లేవు!

- సుహృద్భావ వాతావరణంలో సీఎంల భేటీ
- కరువు నేలలకు గోదారి తరలింపునకు నిర్ణయం
- ప్రతిపాదనలు రెడీ చేయాలని అధికారులకు ఆదేశం

- వివరాలు 2లో

సగం మహిళలకే

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఉద్యోగాలు

- ఆర్‌పీఎఫ్‌లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 50% కేటాయించనున్నట్లు రైల్వే మంత్రి గోయల్ శుక్రవారం రాజ్యసభలో ప్రకటించారు. దీంతో ఖాళీగా ఉన్న మొత్తం 9,000 పోస్టుల్లో మహిళలకు సగం అంటే 4,500 పోస్టులు దక్కనున్నాయి. - 5లో

హజ్ కోటా పెంపు

2 లక్షలకు పెంచుతామని సౌదీ రాజు హామీ

- భారత్ నుంచి ఏటా హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల సంఖ్యను 1.7 లక్షల నుంచి 2 లక్షలకు పెంచనున్నట్లు సౌదీ అరేబియా వెల్లడించింది. జీ-20 సదస్సులో ప్రధాని మోదీ, సౌదీ రాజు సల్మాన్‌తో చర్చలు జరిపారు. - 5లో

జపాన్‌లోని ఒసాకాలో జీ-20 సదస్సు సందర్భంగా ప్రత్యేకంగా భేటీ అయిన ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ - 5లో

బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు జవాన్లు, ఒక బాలిక మృతి

- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సల్స్‌తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి చెందారు. ఎన్‌కౌంటర్ జరుగుతుండగా అటుగా వెళ్తున్న ఇద్దరు బాలికలకు బుల్లెట్లు తగలడంతో ఒకరు మరణించారు. మరో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. - 5లో

ఛాయాదేవి కన్నుమూత

- సాహితీవేత్త, రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి ఇకలేరు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు వృద్ధాశ్రమంలో కన్నుమూశారు. - 14లో

'విలువ'నామా - ఫ్యామిలీలో

శుక్రవారం ప్రగతిభవన్‌లో సమావేశమైన తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్ జగన్. చిత్రంలో ఇరు రాష్ట్రాల మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, ఈటల రాజేందర్, కన్నబాబు తదితరులు

రోజుకు 4 టీఎంసీలు

▶ మొదటి పేజీ తరువాయి

కలుస్తున్నట్లు 47 ఏళ్ల సగటు లెక్కల ఆధారంగా కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కడలి పాలవుతున్న గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌లోని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తరలించి ఆయకట్టును స్థిరీకరించే అంశంపై శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కె.చంద్రశేఖరరావులు చర్చించారు.

జూలై 15లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశం

గోదావరిలో జూలై నుంచి అక్టోబర్ వరకూ సుమారు నాలుగు నెలలపాటు వరద ప్రవాహం ఉంటుంది. ఈ నేపథ్యంలో రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున నాలుగు నెలల్లో 400 – 500 టీఎంసీల గోదావరి జలాలను తరలించి శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల కింద ఆయకట్టును స్థిరీకరించాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చారు. తెలుగు రాష్ట్రాల మధ్య సంబంధాల్లో ఇదో గొప్ప ముందడుగుగా సాగునీటి రంగ నిపుణులు అభివర్ణిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీళ్లను శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తరలించడంపై సమగ్రంగా అధ్యయనం చేసి 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులను ఇద్దరు సీఎంలు ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా ప్రాజెక్టును చేపట్టి రెండేళ్లలోగా పూర్తి చేసి శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు తెలంగాణలోని పాత మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు నీరు అందించాలని నిర్ణయించారు. మరోవైపు నాగార్జునసాగర్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలతోపాటు తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం జిల్లాలను దీనిద్వారా సస్యశ్యామలం చేయాలని నిర్ణయించారు.

ఉమ్మడిగా కమిటీ ఏర్పాటు

ఇద్దరు ముఖ్యమంత్రుల ఆదేశాల మేరకు గోదావరి జలాలను శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తరలించడంపై అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ హైడ్రాలజీ విభాగం సీఈ రత్నకుమార్, తెలంగాణ అంతరాష్ట్ర విభాగం సీఈ నర్సింహారావుల నేతృత్వంలో ఉమ్మడిగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ఆంధ్రప్రదేశ్ తరఫున రిటైర్డు ఈఎన్‌సీలు రోశయ్య, బీఎస్ఎన్‌రెడ్డి, రెహమాన్, సుబ్బారావు, రౌతు సత్యనారాయణలు, తెలంగాణ తరఫున రిటైర్డు ఈఎన్‌సీలు శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరామారావు, సత్తిరెడ్డి తదితరులు సహకరించనున్నారు.

ఐదు రకాల ప్రతిపాదనలు...

అభయారణ్యం, వైల్డ్ లైఫ్ శాంక్చరీ, అటవీ భూములు అధికంగా ఉంటే కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతులు సాధించడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో అటవీ భూములు తక్కువగా సేకరించేలా, అభయారణ్యం, వైల్డ్ లైఫ్ శాంక్చరీలను తప్పిస్తూ గోదావరి జలాలను శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు తరలించేలా అలైన్‌మెంట్ రూపొందించాలని ఇద్దరు సీఎంలు వైఎస్ జగన్, కేసీఆర్‌లు అధికారులను ఆదేశించారు. మైదాన ప్రాంతం ద్వారా నీటిని తరలించేలా చర్యలు చేపట్టగలిగితే ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా తగ్గించవచ్చని, వీటిని దృష్టి పెట్టుకుని అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. వాటిని పరిగణనలోకి తీసుకుని రెండు రాష్ట్రాల జలవనరుల విభాగం అధికారులు ఐదు రకాల ప్రతిపాదనలు చేశారు.

ప్రతిపాదన - 1

దుమ్ముగూడెం–టెయిల్‌పాండ్ ప్రాజెక్టును రీ–ఇంజనీరింగ్ చేయడం. అంటే.. దుమ్ముగూడెం నుంచి గోదావరి జలాలను టెయిల్‌పాండ్ ప్రాజెక్టులోకి కాకుండా నేరుగా నాగార్జునసాగర్‌కు సగం నీటిని తరలించడం. మరో బ్రాంచ్ కాలువ ద్వారా సగం నీటిని శ్రీశైలంలోకి తరలించడం.

ప్రతిపాదన - 2

అకినేపల్లి నుంచి గోదావరి జలాలను తరలించి నాగార్జునసాగర్‌లోకి సగం నీటిని ఎత్తిపోయడం. మరో బ్రాంచ్ కాలువ ద్వారా సగం నీటిని శ్రీశైలంలోకి తరలించడం.

ప్రతిపాదన - 3

రాంపూర్ నుంచి గోదావరి జలాలను తరలించి నాగార్జునసాగర్‌లోకి సగం నీటిని తరలించడం. మరో బ్రాంచ్ కాలువ ద్వారా సగం నీటిని శ్రీశైలంలోకి ఎత్తిపోయడం.

ప్రతిపాదన - 4

ఇంద్రావతి కలసిన తర్వాత మేడిగడ్డకు దిగువన తుపాకులగూడెంకు ఎగువ నుంచి గోదావరి జలాలను తరలించి.. సగం నీటిని నాగార్జునసాగర్‌లోకి, మరో బ్రాంచ్ కాలువ ద్వారా సగం నీటిని శ్రీశైలంలోకి తరలించడం.

ప్రతిపాదన - 5

పోలవరం ఎగువ నుంచి గోదావరి జలాలను తరలించి ఒక బ్రాంచ్ ద్వారా సగం నీటిని నాగార్జునసాగర్‌లోకి, మరో బ్రాంచ్ కాలువ ద్వారా సగం నీటిని శ్రీశైంలోకి ఎత్తిపోయడం. (పోలవరం నుంచి నీటిని తరలించాలంటే అధిక శాతం అటవీ భూమిని సేకరించాల్సి వస్తుందని, అభయారణ్యం అడ్డొస్తుందనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదనను ఇరు రాష్ట్రాల అధికారులు ఆదిలోనే తిరస్కరించారు).

శరవేగంగా సర్వే..

గోదావరి జలాల తరలింపుపై రెండు రాష్ట్రాల అధికారులు, నిపుణులు చేసిన ప్రతిపాదనల ఆధారంగా టోపోగ్రాఫికల్ అలైన్‌మెంట్‌ను రూపొందించి క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేయనున్నారు. 15 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదేశించిన నేపథ్యంలో లేడార్ సర్వే ద్వారా శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు గోదావరి జలాలను తరలించే రెండు మూడు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులు భావిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ నీటిని తరలించే ప్రతిపాదనలను రూపొందించి ఇద్దరు సీఎంలు ఖరారు చేసిన ప్రతిపాదనల ఆధారంగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక, అంచనాలు తయారు చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజులకు ఒకసారి రెండు రాష్ట్రాల జలవనరుల ఉన్నతాధికారులు సమావేశమై సర్వే పురోగతిని సమీక్షించాలని నిర్ణయించారు.

దామాషాలో ప్రాజెక్టు ఖర్చు

కృష్ణా నది ద్వారా శ్రీశైలం, నాగార్జునసాగర్‌లకు ఏ మేరకు ప్రవాహం వస్తుంది? ఏ మేరకు నీటి కొరత ఉంటుంది? నీటి ఎద్దడిని అధిగమించడానికి ఏ ప్రాజెక్టులకు ఎంత మేరకు నీరు అవసరం? అనే వివరాలను సేకరించాలని రెండు రాష్ట్రాల అధికారులను ఇద్దరు సీఎంలు వైఎస్ జగన్, కేసీఆర్ ఆదేశించారు. దీని ఆధారంగా గోదావరి నుంచి రోజుకు ఎన్ని టీఎంసీల జలాలను తరలించాలనే అంశంపై తుది నిర్ణయం తీసుకోవచ్చని భావిస్తున్నారు. గోదావరి నుంచి తరలించే జలాల వినియోగం ఆధారంగా దామాషా పద్ధతిలో ప్రాజెక్టు వ్యయాన్ని, నిర్వహణ ఖర్చులను భరించేలా ఇద్దరు సీఎంలు ఏకాభిప్రాయానికి వచ్చారు.

గొప్ప ప్రారంభం: కేసీఆర్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలసి ముందడుగు వేయాలని నిర్ణయించుకున్న తర్వాత జరిగిన మొదటి సమావేశం గొప్ప ప్రారంభమని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. విభజన సందర్భంగా తలెత్తిన అన్ని సమస్యలను సామరస్యపూర్వకంగా, సానుకూల ధృక్పథంతో పరిష్కరించుకుంటామని చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య ఖడ్గచాలనం అవసరం లేదని, కరచాలనం కావాలన్నారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరించాలనేది తమ విధానమని, అదే విధానంతో మహారాష్ట్రతో వ్యవహరించి ఫలితం సాధించామన్నారు. తెలంగాణ, ఏపీ కూడా అలాగే వ్యవహరించి పరస్పరం మేలు కలిగే విధంగా వ్యవహరిస్తాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఫలితాలు అందించాలని అధికారులకు సూచించారు.

దేశానికి ఆదర్శం: వైఎస్ జగన్

రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యలను పరిష్కరించే విషయంలో, నీటిపారుదల రంగం విషయంలో కేసీఆర్ అందిస్తున్న సహకారం చాలా గొప్పదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తాను హాజరయ్యే విషయంలో అనేక రకాల అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని, రెండు రాష్ట్రాలు కలసి నదీ జలాలను తమ సాగునీటి అవసరాలు తీర్చే విధంగా మలుచుకుంటే ఎంతో ఉత్తమమని తాను భావించానని వివరించారు. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలను ఎవరో పరిష్కరించడం కంటే, ఈ రెండు రాష్ట్రాలే పరిష్కరించుకోవాలన్నది తమ ఉద్దేశమని వివరించారు. రెండు రాష్ట్రాలు వేసిన అడుగు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

సమావేశానికి హాజరైన ఏపీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు

సమావేశంలో పాల్గొన్న తెలంగాణ సీఎస్ ఎస్.కె.జోషి, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు తదితరులు

తక్షణ పరిష్కారాంశాలపై చర్చించండి

- అధికారులకు ఏపీ, తెలంగాణ సీఎంల ఆదేశం
- జూలై 15లోగా గోదావరి జలాలపై నివేదికకు సూచన
- సీఎంల భేటీ వివరాలను వెల్లడించిన మంత్రులు ఈటల, బుగ్గన

విలేకరులతో మాట్లాడుతున్న ఈటల, బుగ్గన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర విభజన సమస్యలకు సంబంధించి తక్షణమే పరిష్కరించుకోగల అంశాలపై సమావేశమై చర్చించాలని ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులను తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు కె. చంద్రశేఖర్‌రావు, వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించారు. శుక్ర, శనివారాల్లో చర్చలు చేపట్టాలని రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, సలహాదారులు, ఇతర అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, ఏపీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య ఆర్థికపర వివాదాలపై ఈ సమావేశాల్లోనే అధ్యయనం జరిపి ఆమోదయోగ్యంగా పరిష్కరించుకోవాలని రెండు రాష్ట్రాల సీఎస్‌లను కేసీఆర్, జగన్ ఆదేశించారని బుగ్గన తెలిపారు. గోదావరి నదీ జలాల సంపూర్ణ వినియోగంపై జూలై 15లోగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారన్నారు. అన్నదమ్ముల్లా ఇచ్చిపుచ్చుకునే విధానంలో ముందుకెళ్లాలని, దేశానికి ఒక మార్గదర్శకం కావాలనే ఆలోచన చేయాలని అధికారులను కోరారన్నారు. గోదావరి జలాల సంపూర్ణ వినియోగంతో పాటు రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ, ఏపీ సీఎంలు కేసీఆర్, జగన్ శుక్రవారం ప్రగతి భవన్‌లో సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో చర్చించిన అంశాలను రెండు రాష్ట్రాల మంత్రులు ఈటల రాజేందర్, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఉమ్మడి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ, ఏపీ వ్యవసాయ రంగంలో దేశంలోనే గొప్ప రాష్ట్రాలుగా ఎదగడానికి, నీళ్లు, విద్యుత్ కష్టాలు నిర్మూలించుకోవడానికి పటిష్ట పునాది వేసుకోవడంలో ముందడుగు పడిందన్నారు. ఇదే ఒరవడి, సంప్రదాయాన్ని కొనసాగించాలని భావిస్తున్నామన్నారు.

విడిపోయినా కలిసే ఉంటాం: ఈటల

ఒకప్పుడు అన్నదమ్ముల్లా కలసిమెలసి జీవించిన ఆ నాటి ఆంధ్రప్రదేశ్ ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినా మళ్లీ అన్నదమ్ముల్లుగా కలసిమెలసి జీవించే సంప్రదాయాన్ని నెలకోల్పాలని ఇరు రాష్ట్రాల సీఎంలు నిర్ణయించారని మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. ఇరు రాష్ట్రాల ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలనే అభిప్రాయానికి వచ్చారన్నారు. విడిపోయిన రాష్ట్రాలు కలసకట్టుగా, గొప్పగా ఉన్నత స్థితికి వెళ్తున్నాయనే సందేశాన్ని యావత్ దేశానికి ఇవ్వాలని సీఎంలిద్దరూ సంకల్పించారన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా నీటిపారుదలరంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఇతర చిన్న అంశాలూ ప్రస్తావనకు వచ్చాయన్నారు. నీళ్ల కోసం ప్రజలు ఎలా తపనపడ్డారో, బోర్లు వేసి బావులు తవ్వి కరెంట్ కోసం ఎన్ని కష్టాలు పడ్డారో, కరువు కాటకాల్లో ప్రజలు ఎలా ఇబ్బంది పడ్డారో ఆ నాటి ఉద్యమ నేతగా కేసీఆర్ కళ్లారా చూశారన్నారు. అందుకే తాగు, సాగునీరు లేక ఇబ్బంది పడుతున్న ఏపీ, తెలంగాణ మెట్ట ప్రాంతాలైన కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలు, తెలంగాణలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు నీటి తరలింపు కోసం అధ్యయనం జరిపి వెంటనే నివేదిక సమర్పించాలని ఇరు రాష్ట్రాల ఇంజనీరింగ్ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీర్లను సీఎం కేసీఆర్ కోరారన్నారు. తెలంగాణలో సాగు, తాగునీటి సమస్యను అధిగమించేందుకు తీసుకున్న చర్యలను ఏపీ సీఎం జగన్‌కు కేసీఆర్ వివరించారన్నారు. దేశంలో ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలన్న ఉద్దేశంలో భాగంగానే గతంలో మహారాష్ట్రతో జల ఒప్పందం కుదుర్చుకున్నామని, కర్ణాటకతో సరిహద్దులు మార్చుకున్నామని ఈటల గుర్తు చేశారు. అదే కోవలో ఏపీతో కలసిమెలసి ఉంటున్నామన్నారు.

చరిత్రాత్మక రోజు: బుగ్గన

ఇరు రాష్ట్రాల సీఎంలు సమావేశమైన రోజును చరిత్రాత్మకమైనదిగా ఏపీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అభివర్ణించారు. ఏపీ, తెలంగాణ సీఎంలు, మంత్రులు, సీఎస్‌లు, సలహాదారులు సమావేశమై రెండు రాష్ట్రాలు కలసిమెలసి నదీ జలాలను వినియోగించడంపై దిశానిర్దేశం చేసుకోవడం జరిగిందన్నారు. ఏపీ సీఎం జగన్ గత ఐదేళ్లు ప్రధాన ప్రతిపక్ష నేతగా, అంతకు ముందు నాలుగున్నరేళ్లు ముఖ్యమైన ప్రతిపక్ష నాయకుడిగా ఏపీలో విస్తృతంగా పర్యటించారని బుగ్గన గుర్తుచేశారు. ఓదార్పు యాత్ర, ఎన్నికల పర్యటనలు, గతేడాది 3,600 కి.మీ. పాదయాత్ర నిర్వహించిన జగన్‌కు ఏపీలో ఎక్కడ నీటి ఎద్దడి ఉంది? సాగు, తాగునీటికి ఇబ్బంది ఎక్కడెక్కడ ఉందనే విషయమై బాగా అవగాహన ఉందన్నారు. అందుకే ఈ సమావేశంలో రెండు రాష్ట్రాలు కలసి గోదావరి, ఇతర నదుల జలాలను ఏయే ప్రాంతాలకు ఎక్కువ అవసరముందో అక్కడికి తరలించుకోవడానికి పరిశీలించాయన్నారు. నాయకులుగా కాకుండా రాజనీతిజ్ఞులుగా ఇరు రాష్ట్రాల సీఎంలు ఆలోచించారన్నారు. 'మనం ఒకరి దగ్గరకు పోవాల్సిన అవసరమేముంది. మనమే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవచ్చు'అని సీఎంలిద్దరూ అభిప్రాయపడ్డారన్నారు. ఏపీ, తెలంగాణ ప్రజలంతా ఒకటేననే స్ఫూర్తిని అధికారులకు కలిగించారన్నారు.

బేసిన్లు లేవు.. భేషజాల్లేవు!

సుహృద్భావ వాతావరణంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ

- ఇరు రాష్ట్రాల్లోని కరువు నేలలకు గోదారి తరలింపునకు నిర్ణయం
- కృష్ణా, గోదావరిలోని 4వేల టీఎంసీల సద్వినియోగంపై చర్చ
- కలిసి ముందుకు సాగాలని నిర్ణయించిన కేసీఆర్, జగన్
- గోదావరి నీటిని శ్రీశైలం, సాగర్‌లకు తరలించాలన్న సీఎం కేసీఆర్
- జగన్ స్వచ్ఛమైన హృదయంతో వ్యవహరించారని ప్రశంస
- రాయలసీమ, దక్షిణ తెలంగాణ సాగునీటి సమస్యలు తీర్చేలా ప్రతిపాదనలు
- ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: కృష్ణా, గోదావరి నదీజలాల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను సంపూర్ణంగా, సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్, వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాలో నీటి లభ్యత తక్కువవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతం, తెలంగాణలోని పాలమూరు, ఉమ్మడి నల్గొండ జిల్లాలు ఎదుర్కొంటున్న దశాబ్దాల సాగునీటి కష్టాలను దూరం చేసేందుకు గోదావరి నీటిని శ్రీశైలం తరలించాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జరిగిన భేటీలో పలు కీలకమైన అంశాలపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిపారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ మూలకు సాగు, తాగునీరు అందించే విషయంలో కలిసి ముందుకు సాగుతామని వీరిరువురు స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలు పచ్చగా కళకళ్లాడాలని, వ్యవసాయానికి, తాగునీటికి, పరిశ్రమలకు నీటికొరత రాకుండా చూడాలనే లక్ష్యంతో ముందుకెళ్తామని వెల్లడించారు. నదీ జలాల వినియోగానికి సంబంధించి గతంలో ఉన్న వివాదాలను పూర్తిగా పక్కనబెట్టాలని కూడా శుక్రవారం నాటి భేటీలో నిర్ణయించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండూ వేర్వేరనే భావన తమకు లేదని, రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలన్నదే తమ అభిమతమని వెల్లడించారు. గోదావరి నీటిని శ్రీశైలం రిజర్వాయర్‌కు తరలించే వ్యూహం ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు.

తొలి అధికారిక భేటీలో..

రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న సమస్యలను సుహృద్భావ వాతావరణంలో చర్చల ద్వారా పరిష్కరించుకునే దిశగా అడుగు వేయాలని నిర్ణయించుకున్న తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల తొలి అధికారిక సమావేశం శుక్రవారం ప్రగతి భవన్‌లో జరిగింది. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితోపాటు ఆ రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, బాలినేని శ్రీనివాసరెడ్డి, బి.రాజేంద్రనాథ్, కురసాల కన్నబాబు, పేర్ని వెంకట్రామయ్య (నాని), ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, సీఎం ముఖ్య కార్యదర్శి అజయ్ కల్లం, నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ఎస్ రావత్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, సీనియర్ అధికారులు ఎల్.ప్రేమ చంద్రారెడ్డి, కె.ధనుంజయ రెడ్డి, నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వర్ రావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు ఈటల రాజేందర్, ఎస్.నిరంజన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ కె.కేశవరావు, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, జెన్‌కో–ట్రాన్స్‌కో సీఎండీ డి.ప్రభాకర్ రావు, సలహాదారు టంకశాల అశోక్, ముఖ్య కార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధర్, రిటైర్డ్ ఇంజనీర్లు శ్యాంప్రసాద్ రెడ్డి తదితరులున్నారు. ఉదయం 11.15 గంటలకు ప్రగతి భవన్ చేరుకున్న జగన్ బృందానికి కేసీఆర్, తెలంగాణ మంత్రులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగన్‌కు తెలంగాణ అధికారులను కేసీఆర్ పరిచయం చేశారు. జగన్‌ను తన చాంబర్‌కు తీసుకెళ్లిన కేసీఆర్ కాసేపు మాట్లాడారు. 11.30 గంటలకు ఇద్దరు సీఎంలు సమావేశ మందిరానికి చేరుకున్నారు. కేసీఆర్ ప్రారంభోపన్యాసం చేశారు.

నదీ జలాలపై కేసీఆర్ ప్రజెంటేషన్

ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాల సంబంధాల్లో గుణాత్మక మార్పు వచ్చిందని ఈ సందర్భంగా కేసీఆర్ స్పష్టం చేశారు. 'బేషజాలు లేవు. బేసిన్ల గొడవ లేదు. అపోహలు లేవు. వివాదాలు అక్కర్లేదు. వివాదాలే కావాలనుకుంటే మరో తరానికి కూడా మనం నీళ్ళివ్వలేము. కేసీఆర్, జగన్‌లు వ్యక్తిగతంగా ఆలోచించరు. ప్రజలకోణం నుంచే ఆలోచిస్తరు. ప్రజలు నమ్మి మాకు ఓటేశారు. వారికి మేలు చేయడమే మా బాధ్యత. రెండు రాష్ట్రాలు కలిసి నడిస్తేనే ప్రగతి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధాల్లో ఇప్పుడు గుణాత్మక మార్పు వచ్చింది. పూర్తి అవగాహనతో, పరిస్థితిని సంపూర్ణంగా అర్థం చేసుకుంటూ, రెండు రాష్ట్రాల ప్రజలు మనవారే అనే భావనతో ముందుకు పోవాలని నిర్ణయించుకున్నాం. ఏపీ సీఎం జగన్ స్వచ్ఛమైన హృదయంతో వ్యవహరించారు. కలిసి నడుద్దామనుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని ముఖ్యమంత్రులు కలిసి పాల్గొనడం మంచి సంకేతం ఇచ్చింది. మహారాష్ట్రతో సయోధ్య కుదుర్చుకోవడం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించుకోగలిగాం. అదే విధంగా రెండు రాష్ట్రాల మధ్య మంచి సంబంధాలుంటే, అంతిమంగా ప్రజలకు మేలు కలుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. ప్రజలకు ఎంత వీలయితే అంత మేలు చేయడమే మా లక్ష్యం'అని కేసీఆర్ పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా నదుల్లో నీటి లభ్యతపై సీఎం కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలు గోదావరి, కృష్ణా వాటి ఉపనదులపై బ్యారేజీలు నిర్మించడం వల్ల కిందికి నీరు రాని పరిస్థితిని వివరించారు. సీడబ్ల్యూసీ లెక్కల ప్రకారం ఏ పాయింట్ వద్ద ఎంత నీటి లభ్యత ఉందో వివరించారు. గూగుల్ మ్యాపుల సహకారంతో గోదావరి, కృష్ణా నదుల నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకోవడానికున్న మార్గాలను ప్రతిపాదించారు.

4వేల టీఎంసీలతో ఇరు రాష్ట్రాలు సుభిక్షం

ఈ సందర్భంగా లభ్యతగా ఉన్న జలాలు, వృథాగా సముద్రంలో కలుస్తున్న జలాలు, వాటిని శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు తరలించే మార్గాలపై తన అభిప్రాయాలను సీఎం కేసీఆర్ వెల్లడించారు. 'గోదావరి, కృష్ణా నదుల్లో కలిపి 4వేల టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఈ నీళ్లను ఉపయోగించుకుని రెండు రాష్ట్రాలను సుభిక్షం చేయవచ్చు. కావాల్సినంత నీళ్లున్నాయి. ఆ నీళ్లను ఉపయోగించుకోవడానికి విజ్ఞత కావాలి. ఎన్ని నీళ్లను ఉపయోగించుకుంటామన్నది మన సమర్థత మీద ఆధారపడి ఉంది. ప్రతీ ఏటా దాదాపు 3వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. వాటిని ఉపయోగించుకోవాలి. నీళ్లకోసం ట్రిబ్యునళ్ల చుట్టూ, కోర్టుల చుట్టూ, మరొకరి చుట్టూ తిరగడం వల్ల ఏ ప్రయోజనమూ లేదు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుకుని, కలిసి నడిస్తే చాలు. రెండు నదుల్లో ఉన్న నీటిని రెండు రాష్ట్రాల ప్రజలకు వినియోగించే విషయంలో ఏకాభిప్రాయం ఉంటే చాలు. కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం అనే ప్రతిపాదన తెస్తున్నది. మన నదుల నీళ్లు మన అవసరాలు తీర్చాక కేంద్రం చెప్పే ప్రతిపాదన విషయంలో మనం నిర్ణయం తీసుకోవచ్చు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువ ఉన్నందున గోదావరి నది నుంచి శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లకు నీటిని తరలించాలి. దీనివల్ల సాగునీటికి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న రాయలసీమ, పాలమూరు, నల్గొండ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నీటి గోస తీరుతుంది. పోలవరం నుంచి వేలేరు ద్వారా విశాఖపట్నం వరకు నీళ్లు తీసుకుపోవాలి. వంశధార, నాగావళి నదుల నీళ్లను కూడా సముద్రం పాలు కాకుండా సమర్థంగా వినియోగిస్తే తమకు నీళ్లు రావడం లేదని, తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామనే ఉత్తరాంధ్ర వాసుల బాధ కూడా తీరుతుంది'అని సీఎం కేసీఆర్ ప్రతిపాదించారు.

కరువుకు గోదావరే పరిష్కారం: జగన్

దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తేనే సాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. 'తక్కువ ఖర్చుతో రెండు రాష్ట్రాల ప్రజలకు కావాల్సిన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయించుకున్నాం. ఉత్తమమైన, సులభమైన మార్గం ద్వారా సాగునీటి కష్టాలు తీర్చాలి. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువవుతోంది. రాబోయే కాలంలో ఇంకా తగ్గవచ్చు. అందుకే గోదావరి నీటిని ఉపయోగించుకుని రాయలసీమ, పాలమూరు, నల్గొండ ప్రాంతాల సాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రభుత్వాలు కృతనిశ్చయంతో ఉన్నాయి. నీటిని ఎలా తరలించాలనే విషయంలో అ

ఎట్టకేలకు 'ఎడారి' నుంచి విముక్తి

- కేటీఆర్, సుష్మా చొరవతో ఇంటికి చేరిన వీరయ్య
- ఉద్వేగానికి లోనైన కుటుంబ సభ్యులు
- 'సాక్షి' కథనంలో స్పందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

అల్లునూర్ (మానకొండూర్): ఎడారి దేశం సౌదీ అరేబియాలో బందీ అయిన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తపల్లికి చెందిన పాలేటి వీరయ్య ఎట్టకేలకు స్వగ్రామం చేరుకున్నాడు. ఉపాధి నిమిత్తం విజిట్ వీసాపై సౌదీ వెళ్లిన బాధితుడు అక్కడ ఒంటెల కాపరిగా పనిచేశాడు. వీసా గడువు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తానన్న వీరయ్యను యజమాని ఇంటికి పంపేందుకు నిరాకరించాడు. పైగా ఒంటె చనిపోయిందని చిత్రహింసలు పెట్టాడు. దీంతో బాధితుడు తన బాధను సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీనిపై 'సాక్షి'లో 'ఎడారిలో బందీ'శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. అప్పటి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్‌తో మాట్లాడారు. వీరయ్యను క్షేమంగా ఇంటికి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి సౌదీ అరేబియాలోని విదేశాంగ శాఖ కార్యాలయం అధికారులతో మాట్లాడారు. వెంటనే అధికారులు వీరయ్య ఉన్న ప్రదేశానికి చేరుకుని అతడిని వెంటనే భారత రాయబార కార్యాలయానికి తీసుకెళ్లారు. ఆందోళన చెందవద్దని అభయమిచ్చారు. అక్కడి నుంచే కుటుంబ సభ్యులతో మాట్లాడించారు. అనంతరం స్థానికంగా నివాసముండే తెలుగువారికి అప్పగించి జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

ప్రత్యేక వీసా

వీరయ్య వీసా ముగియడంతో అతడిని స్వదేశానికి పంపించేందుకు అధికారులు ప్రత్యేక వీసా తయారు చేయించారు. ఈనెల 25న విమానం టికెట్ బుక్ చేశారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ముంబై వరకు టికెట్ బుక్ చేయడంతో వీరయ్య ఈ నెల 26న వేకువ జామున సౌదీ అరేబియా నుంచి బయల్దేరాడు. 27వ తేదీన ముంబై చేరుకున్నాడు. అనంతరం అక్కడి నుంచి బస్సులో జగిత్యాలకు వచ్చి శుక్రవారం కరీంనగర్ చేరుకున్నాడు.

కుటుంబ సభ్యుల ఉద్వేగం: క్షేమంగా ఇంటికి వచ్చిన వీరయ్యను చూసి కుటుంబ సభ్యులు ఉద్వేగానికి లోనయ్యారు. కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబాన్ని చూసిన ఆనందంలో వీరయ్య కూడా కన్నీటిపర్యంతమయ్యాడు. తాను మళ్లీ ఇంటికి చేరుతానని అనుకోలేదని ఈ సందర్భంగా వీరయ్య తెలిపాడు. తాను ఇంటికి రావడానికి సహకరించిన కేటీఆర్, సుష్మాస్వరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. ఉన్న ఊరిలో ఉపాధి కరువై సౌదీ వెళ్లిన తాను అక్కడ నరకం అనుభవించానని, గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు అన్ని సక్రమంగా ఉంటేనే వెళ్లాలని పేర్కొన్నాడు. తమకు స్థానికంగా ఉపాధి లేదని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

ఉద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకుంటున్న వీరయ్య

'నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి'

సాక్షి, హైదరాబాద్: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేస్తూ ఇప్పుడున్న నిఘా వ్యవస్థను అభివృద్ధి చేయాలని, పరస్పర సంప్రదింపులు, సమాచార వ్యవస్థలను మరింత మెరుగుపరుచుకోవాలని సీఆర్‌పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ ఆర్. నాయక్ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్-ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దుల్లో వామపక్ష తీవ్రవాద నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం బంజారాహిల్స్‌లోని సీఆర్‌పీఎఫ్ సౌత్ జోన్ ఐజీ కార్యాలయంలో ఏపీ, తెలంగాణకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష తీవ్ర ప్రాంతాల్లో అనుసరించాల్సిన భద్రతా వ్యూహాలు, మావోప్రాబల్య ప్రాంతాల్లో నిఘా, మౌలిక సదుపాయాల కొరతపై చర్చించారు. ముఖ్యంగా మెరుగైన నిఘా వ్యవస్థ, సీఆర్‌పీఎఫ్-రాష్ట్ర పోలీసుల మధ్య సత్సంబంధాలు, సంప్రదింపులపై మాట్లాడారు. తెలంగాణలో ఒకప్పుడు మావోల ప్రాబల్యం ఎలా ఉండేది? దాన్ని ఎలా నియంత్రించారు తదితర విషయాలను సమావేశంలో ప్రస్తావించారు. తాజాగా కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో తిరిగి ఉనికి కోసం మావోలు కొనసాగిస్తున్న ప్రయత్నాలపైనా చర్చించారు. కార్యక్రమంలో వరంగల్ రేంజ్ ఐజీ వై.నాగిరెడ్డి, ఐబీ జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, తెలంగాణ ఇంటలిజెన్స్ డీఐజీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఎన్నారైల సభ్యత్వ నమోదు ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నలభై దేశాల్లోని టీఆర్ఎస్ ఎన్నారై శాఖలు పార్టీ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ చేపట్టాయని ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల తెలిపారు. శుక్రవారం కేటీఆర్ చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ పార్టీ రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఎన్నారై శాఖలు తమవంతు సహాయం చేశాయన్నారు. అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు ప్రారంభించినందుకు ఎన్నారైలు హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

'కమిషన్ ముందు హాజరుకండి'

సాక్షి, హైదరాబాద్: జేఎన్‌టీయూ ఆచార్యుల నియామక ప్రక్రియపై వీసీ, రిజిస్ట్రార్‌లు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ముందు వచ్చే నెల 3న హాజరు కావాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదేశించారు. జేఎన్‌టీయూ నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని వచ్చిన ఫిర్యాదు ఆధారంగా నియామకాలను నిలిపేయాలని యూనివర్సిటీని ఆదేశించిన విషయం తెలిసిందే.

నిత్యం 1.25 లక్షల టన్నుల బొగ్గు తరలింపు

- రైల్వే-సింగరేణి మధ్య ఒప్పందం
- కొత్త గనులకు వేగంగా రైల్వే లైన్ నిర్మాణం
- వచ్చే ఏడాది సత్తుపల్లి నుంచి రైళ్లు ప్రారంభం
- ఇక కేవలం 3 గంటల్లోనే లోడింగ్ పూర్తి

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న అధికారులు

సాక్షి, హైదరాబాద్: బొగ్గు ఉత్పత్తి, ఎగుమతులను భారీగా పెంచేందుకు దక్షిణ మధ్య రైల్వే, సింగరేణి బొగ్గు గనుల సంస్థలు నడుంబిగించాయి. సంయుక్త కార్యాచరణకు సిద్ధమయ్యాయి. సింగరేణి గనుల నుంచి దక్షిణ మధ్య రైల్వే నిత్యం లక్ష టన్నుల బొగ్గును వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తోంది. సరుకు రవాణాగే రైల్వేకు ఆయువుపట్టు అయినందున బొగ్గు తరలింపుపై దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక దృష్టి సారిస్తోంది. బొగ్గు తరలింపురూపంలో దక్షిణ మధ్య రైల్వే భారీ ఆదాయాన్ని సమకూర్చుకుంటోంది. ఇప్పుడు నిత్యం జరుగుతున్న లక్ష టన్నుల రవాణాను మరో 25 వేల టన్నుల మేర పెంచాలని భావిస్తోంది. సత్తుపల్లిలో గనిని ప్రారంభించనున్నందున అక్కడికి ప్రత్యేక రైల్వే లైన్‌ను నిర్మిస్తున్నారు. భద్రాచలం నుంచి సత్తుపల్లి వరకు 53 కి.మీ. మేర నిర్మితమయ్యే ఈ లైన్‌ను దక్షిణ మధ్య రైల్వే-సింగరేణి సంస్థలు సంయుక్తంగా చేపడుతున్నాయి. ఇందుకు అవసరమయ్యే 340 హెక్టార్ల భూమి సేకరణకు రూ.95 కోట్లను రైల్వే శాఖ భరిస్తోంది. లైన్ నిర్మాణానికి అవసరమయ్యే రూ.600 కోట్లను సింగరేణి భరిస్తోంది. యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న ఈ పనులు వచ్చే సంవత్సరం పూర్తికానున్నాయి. ఆ వెంటనే కొత్త గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి, సరఫరాను ఈ రెండు సంస్థలు ప్రారంభించనున్నాయి. దీంతో బొగ్గు సరఫరాలో నిత్యం అదనంగా 25 వేల టన్నుల రవాణా సామర్థ్యం కలుగుందని ఉన్నతాధికారి ఒకరు పేర్కొన్నారు. ఇది అటు సింగరేణి, ఇటు రైల్వే పురోగతికి కొత్త బాటలు వేస్తుందన్నారు.

ఇక నుంచి 4 గంటల్లోనే లోడింగ్....

ప్రస్తుతం సింగరేణి గనుల నుంచి నిత్యం దాదాపు 20 నుంచి 25 వరకు సరుకు రవాణా రైళ్లు బొగ్గును తరలిస్తున్నాయి. కానీ, పాత పద్ధతుల్లో బొగ్గు లోడింగ్ జరుగుతుండటంతో ఈ సామర్థ్యాన్ని పెంచుకోవటం సాధ్యం కావటం లేదు. ఒక్కో రేక్ (రైలు) బొగ్గు లోడింగ్‌కు 12 నుంచి 18 గంటల సమయం పడుతోంది. వ్యాగన్‌లను నిలిపి అక్కడి నుంచి ఇంజిన్ వెళ్లిపోతుంది. లోడింగ్ తర్వాత మరో ఇంజిన్ కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఉంటోంది. దీంతో వేగంగా లోడింగ్ జరిగేలా తాజాగా రెండు సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. జూలై ఒకటి నుంచి ఇది అమలులోకి రానుంది. దీని ప్రకారం ఇంజిన్‌తో కూడిన రేక్ రాగానే వెంటనే లోడ్ చేసి పంపించాలి. ఇంజిన్‌ను మరో చోటికి పంపి, లోడింగ్ తర్వాత మరో ఇంజిన్ కోసం ఎదురుచూసే పనిలేకుండా, రేక్ రాగానే కేవలం మూడు గంటల్లో లోడింగ్ పూర్తి చేసి పంపాలనేది ఒప్పంద సారాంశం. దీనివల్ల బొగ్గు రవాణా మరింత పెరిగి రెండు సంస్థలకు లాభం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ శివప్రసాద్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జాన్ ప్రసాద్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జె.ఆల్విన్ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వేకు 4 పురస్కారాలు

సాక్షి, హైదరాబాద్: జాతీయస్థాయిలో దక్షిణ మధ్య రైల్వే నాలుగు కీలక విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పురస్కారాలు సాధించింది. 2018-19 సంవత్సరానికిగాను ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్, పర్సనల్ మేనేజ్‌మెంట్, సివిల్ ఇంజనీరింగ్, స్టోర్స్ విభాగాల్లో ఈ పురస్కారాలను దక్కించుకుంది. జూలై 7న ముంబైలో జరిగే 64వ రైల్వే వారోత్సవాల్లో రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్ పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. ఉద్యోగుల సమున్నత కృషి వల్లే నాలుగు ప్రతిష్టాత్మక పురస్కారాలకు దక్షిణ మధ్య రైల్వే ఎంపికైందని జీఎం గజానన్ మాల్యా హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ఉద్యోగులకు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ పురస్కారం: రైల్వే బోర్డు నిర్దారించిన లక్ష్యం కంటే 10 శాతం అధికంగా సరుకు రవాణా చేసింది. 122.51 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసింది. 2152 ప్రత్యేక రైలు ట్రిప్పులు, 10 వేల అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసి మరీ సరుకును తరలించి టాప్‌లో నిలిచింది.

పర్సనల్ మేనేజ్‌మెంట్ షీల్డ్: ఉద్యోగుల సంక్షేమ, ఉల్లాస కార్యక్రమాలు నిర్వహించటంలో ముందంజలో నిలిచింది. ఉద్యోగులకు విదేశీ పర్యటన అవకాశం, క్యాంటీన్ ఏర్పాటు, మెరుగ్గా నిర్వహణ, పలు డిజిటల్ ఆవిష్కరణలతో మానవ వనరుల వికాసం, విజ్ఞాన కార్యక్రమాల అమలు, ఉద్యోగులకు యూనిక్ మెడికల్ ఐడెంటిటీ కార్డు సరఫరా తదితర చర్యలతో ఈ పురస్కారానికి ఎంపికైంది.

స్టోర్స్: తుక్కును విక్రయించటం ద్వారా ఏకంగా రూ.340 కోట్లు సాధించి బోర్డు లక్ష్యం కంటే 17 శాతం ఎక్కువ పనితీరు కనబరిచింది. ప్రయాణికుల భద్రత, వారికి కావాల్సిన వస్తువుల లభ్యత 100 శాతంగా ఉండటం, అన్‌రిజర్వ్‌డ్ టికెట్లపై ప్రకటనల ముద్రణ ద్వారా రూ.3 కోట్ల ఆదాయ సముపార్జన.

సివిల్ ఇంజనీరింగ్: నిర్ధారిత లక్ష్యం కంటే ముందుగానే కాపలాలేని లెవల్ క్రాసింగ్‌లను తొలగించి దక్షిణ మధ్య రైల్వే రికార్డు సృష్టించింది. బాలాస్ట్ క్లీనింగ్ మెషీన్‌లు వినియోగించి 628 కి.మీ. నిడివి గల రైలు పట్టాల పునరుద్ధరణ పనులు చేపట్టింది. ఈ విభాగంలో పశ్చిమ, ఉత్తర రైల్వేలతో కలసి సంయుక్తంగా ఈ పురస్కారం సాధించింది.

తెలంగాణ ప్రభుత్వము
తెలంగాణ సాంఘిక సంక్షేమ మరియు గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ
R.C.No. 0434/OSD/OPE/2019 తేది : 28.06.2019
ప్రకటన
తెలంగాణ సాంఘిక సంక్షేమ మరియు గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి కులాల మరియు పెద్దపల్లి తెగల బాలబాలికలకు IIT లాంగ్ టర్మ్ శిక్షణ ఇవ్వటానికి సర్దుబాటునిగాను, ఇట్టి శిక్షణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం (బాలుర) గౌరెడ్డి నందు 15.07.2019 నుండి ప్రారంభించబడును. SC, ST/ బాలబాలికలు 2019, జనవరి మరియు ఏప్రిల్‌లో నిర్వహించిన JEE MAIN లో 60-70 పర్సంటైల్ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులు. 2019-20 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న SC బాలబాలికలకు CLAT శిక్షణ ద్వారా జాతీయ స్థాయి "లా" కళాశాల నందు సీటు పొందేటట్లు బాలురకు TSWRJC ఇబ్రహీంపట్నం నందు మరియు బాలికలకు TSWRJC మేడ్చల్ నందు మరియు గిరిజన బాలబాలికలకు TTW(PVTG) పాయిలీనగర్ (ఐంకల పార్క్ ప్రక్కన) నందు శిక్షణ మార్గాలు చేయడమైనది. దీని విద్యార్థుల 2018-19 విద్యా సంవత్సరం నందు 10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ARTS & SCIENCE విద్యార్థులు చదువుకు చేసుకోనగలరు. వివరములకు ఈ క్రింది ఫోన్ నంబర్లను సంప్రదించగలరు. 1. బబిలి లాంగ్ టర్మ్ కోచ్ ప్రిన్సిపల్, TSWRJC గౌరెడ్డి (బాలుర), 9398795047 2A. CLAT లాంగ్ టర్మ్ కోచ్ ప్రిన్సిపల్, TSWRJC ఇబ్రహీంపట్నం (బాలుర), 9949356339. 2B. బాలికలు (SC) TSWRJC మేడ్చల్ నందు, 9704550234. 3. ST బాలబాలికలు TTW (PVTG) పాయిలీనగర్, 8374161149.
సం/- కార్యదర్శి, తెలంగాణ సాంఘిక సంక్షేమ మరియు గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ
DIPR RO No. : 203-PP/CL/Advt/1/2019-20, Dt : 28.06.2019

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ, వరంగల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీస
e-Proc Notice No.01/DB/EE/R&B/NHW/2019-20 తేది: 25-06-2019
NIT No.01-09/DB/EE/R&B/NHW/2019-20 తేది: 25-06-2019
R&B NH డివిజన్, వరంగల్‌లో 2019-20 సంవత్సరానికి రోడ్ వార్షిక నిర్వహణ పనులు చేపట్టుట కొరకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం ECV : రూ. 50.66 లక్షలు. టెండర్ల స్వీకరణకు చివరి తేది మరియు సమయం : 06-07-2019. ఫోన్ : 0870-2978108. తదుపరి వివరాల కొరకు: www.eprocurement.gov.in.
DIPR RO. No.478-DP/CL/ADVT/1/2019-20, Dt: 28/06/2019 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B), NH డివిజన్, వరంగల్

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నంబర్ 01/2019-20 మరియు తేది: 07-06-2019 పనులకు గాను రూ. 211.57 లక్షలకు లభ్యమగు తేది: 26-06-2019 నుండి 10-07-2019 వరకు టెండర్లు ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.inలో చూడగలరు. పర్యవేక్షక అభియంత, సాగునీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, I&CADD., (FAC), ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాద్.
DIPR Ro.No.199-PP/CL/Advt/1/2019-20, Dt:28-06-2019

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, గిరిజన సంక్షేమం, వరంగల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
e-Proc Tender Notice No. DB4/56/E-P-N.I.T./118/2019-2020, తేది: 21.06.2019 NIT No. SE/TW/WGL/NIT/118/2019-2020, తేది: 21.06.2019. పని పేరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్దవంకటాపూర్ అల్లపల్లి (మం.) మీదుగా అల్లపల్లి నుండి సింగారం వరకు 15 కి.మీ రోడ్‌పై CD నిర్మాణ పనులు. అంచనా వ్యయం: రూ.203.00 లక్షలు, (1వ పిలుపు). బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది (ఆన్‌లైన్): 02-07-2019న మ.3.00 గం. నుండి. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం (ఆన్‌లైన్): 17-07-2019 సా.5.00 గం. వరకు. టెక్నికల్ మరియు కమర్షియల్ బిడ్ తెరచు తేది: 19-07-2019 సా.5.00 గం.కు. ఫోన్: 0870-2567645, ఇ-మెయిల్ ID: setwwgl7@gmail.com. తదుపరి వివరాలను TWED డిపార్ట్‌మెంట్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, గిరిజన సంక్షేమం, వరంగల్
DIPR Ro. No.467-DP/CL/Advt/1/2019-20, Dt: 28.06.2019

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, నిజామాబాద్
ప్రకటన
ఇచ్చట ప్రచురించబడిన ఫోటోలోని బాబు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, నిజామాబాద్ పరిధి నందలి బాలసదనము, సుభాష్‌నగర్ ఆవరణలో గల శిశు గృహ వారి సంరక్షణలో ఉంచబడినాడు. ఈ బాబుకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా తగిన సాక్ష్యాధారాలతో సహా దిగువ సంతకందారు గారిని సంప్రదించవచ్చును. లేని పక్షంలో ఈ బాబును అనాథగా ప్రకటించబడును మరియు ప్రభుత్వముచే నిర్దేశించబడిన నియమ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వబడును.
చంద్ర కాంత్
జననం : 09-06-2013
సం/- జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, నిజామాబాద్.
DIPR Ro. No. 475-DP/CL/ADVT/1/2019-20, Dt: 28-06-2019

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
APMSIDC, ఫ్లాట్ నం.9, సర్వే నం.49, IT పార్క్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.
టెండరు ప్రకటన నం: 40(19-20)/APMSIDC/Medicine Wing/2019-22, తేది: 27.06.2019
సివిల్ డిస్పెన్సరీలు, ఆం.ప్ర. సెక్రటేరియట్, వెలగపూడి మరియు గొల్లపూడి వద్ద అర్హులైన లబ్దిదారుల కోసం రోజువారీ ప్రాతిపదికన నిర్దేశిత బ్రాండెడ్ డ్రగ్స్ సరఫరా చేయుటకు అర్హతగల మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ / ఏజెన్సీస్ / హోల్‌సేలర్స్ / రిటెయిలర్స్ నుండి సేకరణ.
పూర్తి వివరాల కోసం 29.06.2019 నుండి https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను దర్శించండి.
ఎలాంటి కారణం తెలియజేయకుండానే ఏ సమయంలోనైనా టెండరును రద్దుచేయుటకు APMSIDC హక్కు కలిగి ఉంది.
సం/- మేనేజింగ్ డైరెక్టర్ తరఫున
DIPR Ro No.48-PP/CL/Advt/1/1/2019-20, Dt: 28-06-2019

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
239, విధాన్ భవన్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400 021.
బహిరంగ ప్రకటన
మా ఆదరణీయ ఖాతాదారులకు ముఖ్య గమనిక
కెవైసీని (KYC) అనువర్తింపుట
నో యువర్ కస్టమర్ (కెవైసి) మార్గదర్శకాలను పాటించేందుకు, 01.04.2010కి ముందు ఖాతాలు తెరిచి Pan No. లేదా ఫారం 60ని సమర్పించని బ్యాంకు ఖాతాదారులకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, Pan No. లేదా ఫారం 60ని సంబంధిత యూనియన్ బ్యాంక్ బ్రాంచిలకు వెంటనే ఇవ్వవలసిందిగా కోరడమైనది. 15 జూలై, 2019 లోపల Pan No. లేదా ఫారం 60 సమర్పించకపోతే, అవసరమైన లాంఛనాలను పూర్తిచేసేంత వరకు ఖాతాలలో డెబిట్‌ను స్తంభింపజేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు.
దయచేసి ఈ కింది సమాచారం/ అధికారికంగా చెల్లుబాటయ్యే డాక్యుమెంట్లను (OVD) కూడా ఇవ్వగలరు.
- ఖాతాదారు యొక్క తాజా ఫోటోగ్రాఫ్ (పాస్‌పోర్టు సైజు)
- గుర్తింపు కార్డు మరియు మొబైల్ నంబరు
- తాజా నివాస చిరునామా ధృవీకరణ పత్రము
మీకు మెరుగైన సేవలందించేందుకు మీ సత్వర స్పందన కోసం మేము ఎదురుచూస్తున్నాము.
హెడ్
జనరల్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ డిపార్టుమెంట్
సెంట్రల్ ఆఫీస్, ముంబయి

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల శాఖ
కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి
:ఫారము - సి:
పెద్దపల్లి ప్రా.నెం.41/570/2019 తేదీ:19.06.2019
(భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనలకు సారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం -2016 (కార్య చట్టం 21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ పునరావాస, పునరావాస కల్పనలకు సారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు 2013 (చట్టము నెం.30/2013) యొక్క సెక్షన్ 11(1) ప్రకరణ మరియు 16(1) మినహాయింపు సవరించిన (మార్చి 6/12 నాడు)
-: ప్రకటన :-
పెద్దపల్లి జిల్లా, మంథని మండలములోని సర్కోజిపల్లి గ్రామము పరిధిలో గల, ఈ దిగువ పేర్కొనబడిన భూమి (సొంతపట్టాలలోని మెత్తని పిస్తోర్లు) ఎ.16.14 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా "కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా లాజికల్ యూనిట్ నీటిమట్టపు రేక్షమట్టానికి మరియు లాజికల్ గ్రైడ్ బండ్ నిర్మాణం కొరకు అవసరమైనందున తెలంగాణ ప్రభుత్వంతరఫున కలెక్టర్ పెద్దపల్లి గారు భావిస్తున్నారు. కావున ఆక్షి ప్రకటన జారీ చేయడమైనది.
షెడ్యూల్
గ్రామము : సర్కోజిపల్లి మండలం : మంథని జిల్లా : పెద్దపల్లి
క్రమ సంఖ్య	సర్వే నెం.	సబ్ డివిజన్ నెం. (ఉంటే)	భూమి రకం (సాగు/ పట్టా/ బంజరు)	భూమి రకం (ఆయకట్టు/ మెట్ట/ తోట)	విస్తీర్ణం (హెక్టారులలో)	పట్టాదారు మరియు అనుభవదారు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం
1	2	3	4	5	6	7	8	9	10	11
1	17		పట్టా	మెట్ట	0.03	పట్టాదారులు & అనుభవదారులు: పెద్దపల్లి మల్లారెడ్డి తండ్రి రుద్రయ్య, గంగా పోచయ్య భర్త బుచ్చయ్య, కోరబోయిన పద్మనాభయ్య తండ్రి పెద్ద రాజయ్య, కోరబోయిన రాజయ్య తండ్రి రుద్రయ్య, కోట్ల తుకారి తండ్రి భారయ్య	17/1	26	22/2	26/1
2	23		పట్టా	మెట్ట	1.34	పట్టాదారులు & అనుభవదారులు: కోరబోయిన పద్మనాభ తండ్రి పెద్ద రాజయ్య, పందిరి గట్టయ్య తండ్రి పిల్లయ్య, కోయిపోల పాపరి తండ్రి పింగయ్య, బత్తుల సందీప్ తండ్రి పద్మనాభయ్య, పందిరి శ్రీధర్ తండ్రి బత్తయ్య, కోరబోయిన బాపు తండ్రి పెద్ద రాజయ్య	23/1	26	24/4/3	22
3	25		పట్టా	మెట్ట	0.30	పట్టాదారులు & అనుభవదారులు: కోట్ల బంగారు తండ్రి బుచ్చయ్య	24/4/3	25/1	24/4/3	26
4	27		పట్టా	మెట్ట	1.25	పట్టాదారులు & అనుభవదారులు: కోరబోయి మనుకి భర్త కవి, కుడుదుల సెంధిల్ తండ్రి నారాయణ, ఎల్లపోల కొమరయ్య తండ్రి గౌరయ్య, కుడుదుల రాజయ్య తండ్రి నారాయణ, మరియు బాపు తండ్రి శిల్పయ్య	22/2	27/1	26/2	28/
5	28		పట్టా	మెట్ట	1.28	పట్టాదారులు & అనుభవదారులు: బత్తిని సదయ్య తండ్రి గట్టయ్య, బత్తిని సాయిలు తండ్రి ఓదెలు, బత్తిని కనకయ్య తండ్రి గట్టయ్య, బత్తిని సదయ్య తండ్రి గట్టయ్య	28/1, 27	28/2	22/2, 27/2	30/3
6	30		పట్టా	మెట్ట	0.12	పట్టాదారులు & అనుభవదారులు: ఎల్లపోల రాజయ్య భర్త రాజయ్య, బత్తిని సాయిలు తండ్రి ఓదెలు, బత్తిని కనకయ్య తండ్రి గట్టయ్య, బత్తిని సదయ్య తండ్రి గట్టయ్య	30/1	30/2	28	31
మొత్తం					6.14					

రోడ్డు

సర్వే నెం.	రకము	సంఖ్య
	రోడ్డు	

కల్వర్టులు

సర్వే నెం.	రకము	సంఖ్య
17	పైపులైన్ (5 పిల్లరు)	1
23	పైప్ బ్రిడ్జ్	1
30	పైపు	3

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలకు సారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం - 2016 (కార్య చట్టం 21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలకు సారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టము నెం.30/2013) యొక్క సెక్షన్ 11(1) ప్రకారము సంబంధిత భూ యజమానులందరికి తెలియజేయుటకుగాను జారీ చేయబడినది.
భూమి యొక్క స్కెచ్

చట్ట సవరణతో పురపోరు

వార్డులను ఖరారు చేస్తూ ఆర్డినెన్స్ జారీ

- 138 పట్టణ స్థానిక సంస్థల్లో డివిజన్లు/వార్డుల ప్రకటన
- జనాభా, ఓటర్ల ప్రాతిపదికన వార్డులు, డివిజన్ల విభజన
- జూలై నెలాఖర్లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకే...
- ఎన్నికల తర్వాతే కొత్త మున్సిపల్ చట్టం

సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత మున్సిపల్ చట్టం ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త పురపాలక చట్టం కొలిక్కి రాకపోవడంతో చట్ట సవరణతో వార్డుల సంఖ్యను ఖరారు చేసింది. దీనికి అనుగుణంగా శుక్రవారం అర్డినెన్స్ జారీ చేసింది. జూలై నెలాఖరులోగా ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కృతనిశ్చయంతో ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 పట్టణ స్థానిక సంస్థల్లో డివిజన్లు/వార్డుల సంఖ్యను ప్రకటించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న వార్డుల విభజనలో శాస్త్రీయత లోపించినందున వార్డులను హేతుబద్ధీకరిస్తూ పురపాలకశాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు సగటున 1,500 నుంచి 15 వేల జనాభా వరకు ఒక్కో వార్డు ఉండగా దీన్ని పునర్విభజనతో సవరించింది. 2011 లెక్కల ప్రకారం మున్సిపాలిటీల జనాభా, ఓటర్ల నిష్పత్తికి అనుగుణంగా వార్డుల సంఖ్యను ఖరారు చేసింది. వాస్తవానికి కొత్త మున్సిపల్ చట్టం మనుగడలోకి వచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ముసాయిదా చట్టాన్ని కూడా రూపొందించింది. అయితే ఈ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. కొత్త చట్టం కోసం ఎదురుచూడకుండా ప్రస్తుత చట్టం ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. దీనికి అనుగుణంగా వార్డులను ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు.

గణనీయంగా పెరిగిన వార్డులు...

సగటున జనాభా, ఓటర్ల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకోవడంతో మున్సిపాలిటీల్లో భారీగా వార్డులు పెరిగాయి. గతంలో 74 మున్సిపాలిటీల పరిధిలో 1,900 వార్డులుండగా ప్రస్తుతం 138 మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో తాజాగా జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రకారం ఈ సంఖ్య 3,385కి చేరింది. ఆర్డినెన్స్‌కు ముందు ఈ వార్డుల సంఖ్య 2,631గా ఉండేది. చిన్న పురపాలికల్లో 1,000–1,500 ఓటర్లకు ఓ వార్డును సర్కారు ఏర్పాటు చేసింది. ఇక 50 వేల జనాభా ఉన్న మున్సిపాలిటీల్లో 2,500 నుంచి 3 వేల ఓటర్లకు ఒక వార్డు ఉండనుంది. వరంగల్ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో వార్డుల సంఖ్య భారీగా పెరిగింది. దాదాపు 8 లక్షల జనాభా ఉన్న ఈ కార్పొరేషన్‌లో డివిజన్‌కు దాదాపు 15 వేల ఓటర్లు ఉంటే ఐదు లక్షలలోపు జనాభా ఉన్న మిగతా కార్పొరేషన్లలో సగటున ఆరు నుంచి ఎనిమిది వేల మంది ఓటర్లకు ఒక డివిజన్‌ను ఖరారు చేసింది.

కనిష్టం 10 వార్డులు...

గతేడాది ఆగస్టు 2న కొత్తగా 68 మున్సిపాలిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాటిలో అతితక్కువ జనాభా ఉన్న మండల కేంద్రాలు కూడా పురపాలికలుగా మారాయి. పట్టణీకరణను పరిగణనలోకి తీసుకున్న సర్కారు భారీగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో చిన్న మున్సిపాలిటీల్లో కనిష్టంగా 10 వార్డులు ఏర్పడ్డాయి. అందులో అలంపూర్, వడ్డేపల్లి, భూత్పూర్, అమరచింత, ఆత్మకూరు, చండూరు మున్సిపాలిటీలున్నాయి.

'మెట్రోమ్యాన్' పదవీకాలం పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోమ్యాన్‌గా అందరికీ సుపరిచితులైన హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పదవీకాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ తాజాగా ఉత్తర్వులిచ్చారు. ఆయనకు పదవీకాలం పొడిగింపు వరుసగా నాలుగోసారి దక్కడం విశేషం. ఆయన పదవీకాలం జూలై ఒకటితో ముగియనున్నందున తాజాగా మరో ఏడాది పాటు ఆయన సర్వీసును పొడిగించారు.

జస్టిస్ స్వరూప్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

సాక్షి, హైదరాబాద్: ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ (ఏఎఫ్ఆర్‌సీ) చైర్మన్‌గా నియమితులైన హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ స్వరూప్‌రెడ్డి శుక్రవారం ఉన్నత విద్యామండలి భవనంలోని ఏఎఫ్ఆర్‌సీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు ముగ్గురూ ఫీజులకు సంబంధించిన పరిణామాలపై కొద్దిసేపు చర్చించారు.

పొన్నం రాజీనామా..

రాహుల్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలి..

సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ తన రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ సహా పీసీసీ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నేతలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో సమావేశమైన నేతలు రాహుల్ గాంధీ తన రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాలని తీర్మానించారు. అప్పటివరకు తాము పదవుల్లో కొనసాగబోమని స్పష్టం చేస్తూ పొన్నం ప్రభాకర్ సహా 145 మంది నేతలు రాజీనామాలు చేశారు. రాహుల్ తన రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ఏఐసీసీ ముందు నిరసన తెలుపుతామని చెప్పారు.

'అఖిలపక్ష భేటీలు అవసరం'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాజెక్టులపై అఖిలపక్ష భేటీని నిర్వహించి, వీటి నిర్మాణాల వ్యయం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. కృష్ణా, గోదావరి జలాల కేటాయింపుపై రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చించడం మంచి పరిణామమేనని, అయితే ఈ భేటీకి ముందే సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని పిలిచి జల విధానాన్ని ఖరారు చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధనకు కృషి చేయాలన్నారు. శుక్రవారం మఖ్దూంభవన్‌లో పార్టీ నేతలు అజీజ్ పాషా, పశ్య పద్మలతో కలసి చాడ మాట్లాడారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే కొత్త సచివాలయం, అసెంబ్లీ భవన సముదాయాల నిర్మాణం ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు.

పీవీది చెరగని ముద్ర: సీఎం

సాక్షి, హైదరాబాద్: ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధిలో పీవీ చెరగని ముద్ర వేశారని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి పీవీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

కరీంనగర్‌లో ప్రొటోకాల్ రగడ

సాక్షి, న్యూఢిల్లీ: కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రొటోకాల్ రగడ కొనసాగుతోంది. టీఆర్ఎస్ పార్టీ నేతల ఒత్తిళ్ల వల్ల అధికారులు ప్రొటోకాల్ విస్మరిస్తున్నారని, స్థానిక ఎంపీ బండి సంజయ్ కు అధికారిక కార్యక్రమాలపై ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని బీజేపీ లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.మురళీకృష్ణ శుక్రవారం ఫ్యాక్స్ ద్వారా లోక్‌సభ స్పీకర్‌కు ఈ ఫిర్యాదు చేశారు. కరీంనగర్ లోక్‌సభ స్థానం పరిధిలోని వివిధ శాఖల అధికారులు ప్రొటోకాల్ పాటించేలా తక్షణం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

వివిధ నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలకు గతంలోని డివిజన్లు/వార్డులు. తాజాగా ఖరారు చేసిన డివిజన్లు/వార్డులు ఇవీ

నగరపాలక సంస్థ	జనాభా (2011 ప్రకారం)	డివిజన్లు పాతవి	డివిజన్లు కొత్తవి
వరంగల్	8,19,406	58	66
కరీంనగర్	2,93,401	50	60
రామగుండం	2,39,324	50	50
నిజామాబాద్	3,56,640	50	60
ఖమ్మం	3,10,233	50	60

మున్సిపాలిటీ	జనాభా (2011 ప్రకారం)	వార్డులు పాతవి	వార్డులు కొత్తవి
జనగామ	52,712	28	30
పరకాల	24,444	20	22
నర్సంపేట	37,070	20	24
వర్ధన్నపేట	13,732	07	12
మహబూబాబాద్	68,935	28	36
డోర్నకల్	14,425	07	15
మరిపెడ	17,685	09	15
తొర్రూర్	19,100	09	16
భూపాలపల్లి	59,458	20	30
జమ్మికుంట	44,182	20	30
హుజూరాబాద్	46,784	20	30
చొప్పదండి	16,444	09	14
కొత్తపల్లి	11,058	07	12
జగిత్యాల	1,04,759	38	48
కోరుట్ల	69,479	31	33
మెట్‌పల్లి	54,335	24	26
రాయికల్	15,407	09	12
ధర్మపురి	15,735	09	15
వేములవాడ	45,639	20	28
సిరిసిల్ల	91,659	33	39
పెద్దపల్లి	55,854	20	36
మంథని	15,981	09	13
సుల్తానాబాద్	19,772	09	15
సత్తుపల్లి	33,093	20	23
మధిర	31,909	20	22
వైరా	30,097	15	20
ఇల్లెందు	33,732	24	24
ఆదిలాబాద్	1,55,980	36	49
నిర్మల్	94,944	36	42
బైంసా	49,764	23	26
ఖానాపూర్	20,566	11	12
కాగజ్‌నగర్	57,583	28	30
మంచిర్యాల	86,911	32	36
బెల్లంపల్లి	55,841	34	34
నస్పూర్	76,641	25	25
చెన్నూర్	23,579	11	18
క్యాతాపల్లి	34,711	15	22
లక్సెట్టిపేట	21,629	11	15
పెద్ద అంబర్‌పేట్	27,813	20	24
బడంగ్‌పేట	64,549	20	32
ఇబ్రహీంపట్నం	30,993	20	24
జల్‌పల్లి	66,960	25	28
మీర్‌పేట	66,982	25	25
జిల్లెలగూడ	54,922	21	21
షాద్‌నగర్	54,431	23	28
శంషాబాద్	44,651	21	25
తుర్కయాంజాల్	41,858	21	24
మణికొండ	16,989	09	20
నార్సింగి	25,209	11	18
బండ్లగూడ జాగీర్	35,154	15	22
ఆదిబట్ల	15,453	09	15
శంకర్‌పల్లి	20,789	11	15
ఆమన్‌గల్	20,138	11	15
తుక్కుగూడ	19,182	09	15
తాండూరు	71,008	31	36
వికారాబాద్	62,318	28	34
పరిగి	18,241	09	15
కొడంగల్	14,294	07	12
మేడ్చల్	39,146	15	23
బోడుప్పల్	48,225	21	28
ఫీర్జాదిగూడ	51,543	21	26
జవహర్‌నగర్	48,216	21	28
దమ్మాయిగూడ	21,567	11	18
నాగారం	29,586	11	20
పోచారం	21,946	11	18
ఘట్‌కేసర్	22,819	11	18
గుండ్లపోచంపల్లి	13,691	07	15
తూంకుంట	24,097	11	16
నిజాంపేట	61,738	25	33
కొంపల్లి	22,377	11	18
దుండిగల్	37,988	15	28
బోధన్	82,668	35	38
ఆర్మూర్	67,252	23	36
కామారెడ్డి	1,04,213	33	49
ఎల్లారెడ్డి	19,750	09	12
భువనగిరి	59,751	30	35
చౌటుప్పల్	31,202	15	20
మోత్కూరు	15,924	09	12
ఆలేరు	17,120	09	12
పోచంపల్లి	17,074	09	13
యాదగిరిగుట్ట	15,677	09	12
సూర్యాపేట	1,32,416	34	48
కోదాడ	75,093	30	35
నేరేడుచర్ల	14,826	07	15
తిరుమలగిరి	18,474	09	15
దేవరకొండ	29,731	20	20
నల్లగొండ	1,65,328	40	48
మిర్యాలగూడ	1,08,781	36	48
నందికొండ	15,887	09	12
చిట్యాల	14,986	07	12
హాలియా	17,371	09	12
చండూరు	12,889	07	10
నకిరేకల్	29,126	11	20
సిద్దిపేట	1,16,583	34	43
గజ్వేల్	37,026	20	20
దుబ్బాక	27,500	11	20
హుస్నాబాద్	22,082	20	20
చేర్యాల	16,544	09	12
సంగారెడ్డి	84,242	31	38
సదాశివపేట	43,810	23	26
జహీరాబాద్	89,355	24	37
ఆందోల్-జోగిపేట్	23,951	20	20
నారాయణ్‌ఖేడ్	18,243	09	15
బొల్లారం	34,667	15	22
తెల్లాపూర్	24,174	11	17
అమీన్‌పూర్	36,452	15	24
మెదక్	49,386	27	32
తూప్రాన్	21,148	11	16
రామాయంపేట్	17,860	09	12
నర్సాపూర్	18,816	09	15
మహబూబ్‌నగర్	2,17,143	41	49
భూత్పూర్	13,938	07	10
బాదేపల్లి	52,128	20	27
నారాయణపేట	41,752	23	24
మక్తల్	22,165	11	16
కొస్గి	21,318	11	16
గద్వాల	70,766	33	37
ఐజ	27,921	20	20
వడ్డేపల్లి	13,270	07	10
అలంపూర్	13,232	07	10
వనపర్తి	70,416	26	33
కొత్తకోట	19,042	09	15
పెబ్బేరు	15,602	09	12
ఆత్మకూరు	15,039	09	10
అమరచింత	10,029	07	10
అచ్చంపేట	28,425	20	20
నాగర్‌కర్నూల్	36,912	20	24
కొల్లాపూర్	25,077	20	20
కల్వకుర్తి	30,041	20	22

అసెంబ్లీకి అంత భారీ భవనం ఎందుకు?

ఉమ్మడి ఏపీలోనే సరిపోయింది.. ఇప్పటి అవసరాలకు సరిపోదా?: హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర విభజన తరువాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల సంఖ్య తగ్గినప్పటికీ, భారీ విస్తీర్ణంలో అసెంబ్లీ భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఏముందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఉమ్మడి రాష్ట్రంలో 294 మంది ఎమ్మెల్యేలు, 90 మంది ఎమ్మెల్సీలకు సరిపోయిన భవనం ఇప్పుడు ఎందుకు సరిపోవడం లేదని అడిగింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 8కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో అసెంబ్లీ భవన నిర్మాణం నిమిత్తం ఎర్రమంజిల్ భవనాల కూల్చివేత పనులను ఆపేసేందుకు ధర్మాసనం నిరాకరించింది. స్టే ఇవ్వకపోతే భవనాలను కూల్చివేస్తారని పిటిషనర్లు చెప్పగా, ప్రభుత్వంపై నమ్మకం లేకపోయినా.. తమపై నమ్మకం ఉంచాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చారిత్రక ఎర్రమంజిల్ భవనాన్ని కూల్చేసి, దాని స్థానంలో కొత్త అసెంబ్లీని నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సామాజిక కార్యకర్త లుబ్నా సారస్వత్, ఉస్మానియా విద్యార్థి జె.శంకర్ తదితరులు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యాలపై శుక్రవారం హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది.

చారిత్రక కట్టడమా? కాదా?

ఈ సందర్భంగా పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి, న్యాయవాది బి.రచనారెడ్డిలు వాదనలు వినిపించారు. చారిత్రక భవనాన్ని సర్కారు కూల్చాలనుకోవడం దారుణమన్నారు. కొత్త అసెంబ్లీ నిర్మాణం వల్ల వచ్చే అదనపు ప్రయోజనాలు ఏవీ ఉండవన్నారు. ఉమ్మడి రాష్ట్ర అవసరాలకే ప్రస్తుత అసెంబ్లీ సరిపోయినప్పుడు, తెలంగాణ రాష్ట్ర అవసరాలకు సరిపోవడం లేదన్న ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఎర్రమంజిల్ భవనానికి 150 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ సమయంలో ధర్మాసనం స్పందిస్తూ, ఈ ఎర్రమంజిల్ భవనం చారిత్రక కట్టడాల జాబితాలో ఉందా? అని ప్రశ్నించింది. ఇరువురు న్యాయవాదులు లేదని చెప్పడంతో, మరి అలాంటప్పుడు దానిని చారిత్రక భవనంగా ఎలా చెబుతారని ప్రశ్నించింది. 70 ఏళ్లు దాటిన భవనాలన్నింటినీ చారిత్రక భవనాలని చెప్పడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

కాళేశ్వరంతో ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారు?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సీఎల్పీ నేత భట్టి

సాక్షి, హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుతో 18 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. ప్రారంభోత్సవం సందర్భంగా ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో చెప్పాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు 15 శాతమే పూర్తయ్యాయని, మొత్తం పూర్తి కాలేదన్నారు. పూర్తి కాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం వెనుక అంతుపట్టని మిస్టరీ ఉందన్నారు. అందువల్లే ఎవరిని ప్రాజెక్ట్ వద్దకు అనుమతించడం లేదని చెప్పారు.ఇందులో అవినీతిని బయట పెడతామన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డితో కలసి భట్టి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏమాత్రం బాధ్యత లేని రిటైర్డ్ ఇంజనీర్లతో చెప్పించడమేంటని, అనుమానాలపై స్మితా సబర్వాల్ కానీ చీఫ్ ఇంజనీర్ కానీ సీఎం కేసీఆర్ కానీ సమాధానం చెప్పాలన్నారు. ప్రజా సమస్యలను పక్కకు పెట్టి ప్యాలెస్‌లు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని భట్టి ప్రశ్నించారు. అప్పుల తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల అందరి అభిప్రాయం తీసుకుని అసెంబ్లీ, సెక్రటేరియట్ భవనాలు నిర్మించాలన్నారు. నిరుద్యోగం, నిధులు, ఆత్మగౌరవం, డబుల్ బెడ్రూం.. వంటి అంశాలన్నీ పక్కకు పెట్టి రాజభవనాలు కట్టాల్సిన అవసరం లేదన్నారు.

పీసీసీ రేసులో నేను లేను..

తాను పీసీసీ రేసులో ఉన్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని భట్టి స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్ష పదవి ఇప్పుడు ఖాళీగా లేదని, ఒకవేళ అధిష్టానం మార్చాలనుకుంటే సమర్థుడైన నేతను చూసి ఎంపిక చేస్తుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

హైదరాబాద్ చేరుకున్న అక్బరుద్దీన్

సాక్షి, హైదరాబాద్: అనారోగ్యం కారణంగా లండన్‌లో చికిత్స పొందిన మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు చేరుకున్నారు. రెండు నెలల క్రితం సౌదీ అరేబియాలోని మక్కాలో ఉమ్రా ప్రార్థనల కోసం ఆయన తన కుటుంబసభ్యులతో కలసి వెళ్లారు. అక్కడ అనారోగ్యానికి గురికావడంతో రెగ్యులర్ చెకప్‌ల నిమిత్తం వెళ్లే లండన్‌లోని ఓ ఆసుపత్రికి ప్రయాణమయ్యారు. వైద్య పరీక్షలు చేయించుకొని కుటుంబసభ్యులతో కలసి అక్కడే విశ్రాంతి తీసుకుంటూ రంజాన్ పండుగ కూడా జరుపుకున్నారు. ఇరవై రోజుల క్రితం అక్బరుద్దీన్ తీవ్రమైన కడుపునొప్పికి గురై వాంతులు చేసుకోవడంతో కుటుంబసభ్యులు అక్కడి ఆసుపత్రిలో చేర్పించారు. ఎనిమిదేళ్ల క్రితం చాంద్రాయణగుట్ట సమీపంలో జరిగిన దాడి నుంచి ఆయన త్రుటిలో ప్రాణాలతో బయటపడినా తీవ్ర గాయాల కారణంగా తరచూ కడుపునొప్పికి గురవుతున్న విషయం తెలిసిందే.

నేడు, రేపు రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో శని, ఆదివారాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర కోస్తా ఆంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు దగ్గర్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని పేర్కొంది. ఈ నెల 30న ఉత్తర బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడే అల్పపీడనం తీవ్రంగా మారి తదుపరి 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపింది.

వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం:

చెన్నూరు (మంచిర్యాల) 5 సెం.మీ., తిరుమలగిరి (సూర్యాపేట) 4 సెం.మీ., బోధన్ (నిజామాబాద్) 4 సెం.మీ., కొండర్గ్ (రంగారెడ్డి) 3 సెం.మీ., జైనూర్‌ల్లో (కొమురం భీం) 3 సెం.మీ.ల చొప్పున వర్షపాతం నమోదైంది.

అశ్రునయనాలతో అంతిమయాత్ర

- విజయనిర్మలకు సినీ, రాజకీయ ప్రముఖుల నివాళులు
- కృష్ణ, నరేశ్‌ను పరామర్శించిన ఏపీ సీఎం వైఎస్ జగన్
- చిలుకూరు వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు

హైదరాబాద్: అశ్రునయనాల మధ్య సినీ నటి, దర్శకురాలు విజయ నిర్మల అంతిమయాత్ర నానక్‌రాంగూడలోని ఆమె నివాసం నుంచి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైంది. భర్త కృష్ణ, కుమారుడు నరేశ్, హీరో మహేష్‌బాబు.. విజయనిర్మల పార్థివదేహాన్ని పూలతో అలంకరించిన ట్రక్‌పైకి తరలించారు. అనంతరం విజయనిర్మల అమర్‌రహే అన్న అభిమానుల నినాదాల నడుమ ఇంటి నుంచి ప్రత్యేక వాహనం ముందుకు సాగింది. అంతిమయాత్ర ప్రారంభానికి ముందు పెద్ద సంఖ్య లో అభిమానులు, జూనియర్ ఆర్టిస్టులు విజయనిర్మలను కడసారిగా చూసి నివాళులు అర్పించారు. నానక్‌రాంగూడలోని పోచమ్మ అమ్మవారంటే కృష్ణ, విజయనిర్మల దంపతులకు అత్యంత భక్తి. ఆ ఆలయం వద్దకు రాగానే అంతియ యాత్రను కొద్దిసేపు నిలిపారు. ప్రతియేటా బోనాల సమయంలో విజయనిర్మల తనవంతు సహకారం అందించేవారు. దీంతో గ్రామస్తుల తరపున స్థానికులు ఆమె పార్థివదేహంపై శాలువా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిలుకూరు వరకు అంతిమయాత్ర సాగింది.

నివాళులు అర్పించిన ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

నానక్‌రాంగూడలోని కృష్ణ, విజయనిర్మల నివాసానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉదయం 9.34 గంటలకు చేరుకున్నారు. ఆమె పార్థివదేహం వద్ద నివాళులర్పించి కృష్ణ, నరేశ్‌ను ఓదార్చారు. ఏపీ సీఎం వెంట వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, ఏపీ మండలిలో చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రముఖుల నివాళులు...

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, ఏపీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న.. ఈనాడు ఎండీ కిరణ్, వనజీవి రామయ్య దంపతులు.. నటుడు కృష్ణంరాజు దంపతులు, నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, నటులు జయసుధ, కవిత, బెనర్జీతోపాటు ఇతర సినీ నటులు, అభిమానులు, జూనియర్ ఆర్టిస్టులు, స్థానికులు పెద్ద సంఖ్యలో విజయ నిర్మలకు నివాళులు అర్పించారు.



శుక్రవారం సినీ నటుడు కృష్ణను ఓదారుస్తున్న ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

చిలుకూరులో అంత్యక్రియలు

మొయినాబాద్(చేవెళ్ల): విజయనిర్మల అంత్యక్రియలు శుక్రవారం రంగారెడ్డి జిల్లా చిలుకూరులోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఉదయం నానక్‌రాంగూడ నుంచి మొదలైన అంతిమ యాత్ర మధ్యాహ్నం 12.50 గంటలకు చిలుకూరు వ్యవసాయ క్షేత్రానికి చేరుకుంది. ఆమె కుమారుడు నరేశ్ ముందు నడిచి కర్మకాండలు నిర్వహించారు. సంప్రదాయ ప్రకారం నరేశ్ చితికి నిప్పంటించి అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. అంతిమయాత్రకు కొన్ని నిమిషాల ముందే కృష్ణ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. పార్థివదేహాన్ని చితిపై పెట్టే ముందు ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మధ్యాహ్నం 1.40 గంటలకు అంత్యక్రియలు పూర్తయ్యాయి. చిలుకూరు ఫాంహౌస్‌లో జరిగిన అంత్యక్రియలకు ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. సినీ ప్రముఖులు శ్రీకల్యాణ్, మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, ఎంపీ గల్లా జయదేవ్, ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు.

విజయనిర్మల పార్థివ దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్న నరేశ్

కొత్త శిఖరాలకు సంబంధాలు

- ఒసాకాలో అమెరికా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ
- వాణిజ్యం నుంచి ఇరాన్ వరకూ పలు అంశాలపై చర్చలు

పిడికిలి బిగించి మీడియాతో సరదాగా మాట్లాడుతున్న ట్రంప్, షింజో అబే, మోదీ

ఒసాకా: అమెరికాలో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలపర్చుకునేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. జపాన్‌లోని ఒసాకాలో జీ20 సదస్సు సందర్భంగా శుక్రవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మోదీ సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఇరాన్-అమెరికా వివాదం, భారత్‌లో 5జీ సాంకేతికతను ప్రవేశపెట్టడం సహా పలు అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ..' ట్రంప్‌తో పలు అంశాలపై చర్చించా. టెక్నాలజీ, రక్షణ, భద్రత రంగాల్లో ఇరుదేశాల మధ్య సంబంధాలను పటిష్టం చేసుకోవాలని ఈ భేటీలో నిర్ణయించాం' అని తెలిపారు.

కలసి ముందుకెళతాం: ట్రంప్

'ప్రధాని మోదీ, నేను చాలామంచి స్నేహితులయ్యాం. భారత్-అమెరికాల మధ్య ఇప్పుడున్నంత సత్సంబంధాలు చరిత్రలో ఎన్నడూ లేవు. మిలటరీ సహా పలు రంగాల్లో కలిసి ముందుకెళ్లాలని మేం నిర్ణయించాం. ఈరోజు మాత్రం వాణిజ్యంపై చర్చించాం' అని ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నుంచి చమురు దిగుమతుల్ని ఆపేశామని మోదీ ట్రంప్ దృష్టికి తీసుకొచ్చారు. హోర్ముజ్ జలసంధిలో భారత చమురు ట్యాంకర్లపై దాడులు జరగకుండా యుద్ధనౌకలను మోహరించామని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరల్లో స్థిరత్వాన్ని, గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత సంతతి ప్రజల రక్షణను తాము కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. దీంతో చమురు ధరలు స్థిరంగా ఉండేలా తామూ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ట్రంప్-అబేలతో త్రైపాక్షిక భేటీ

జీ20 సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, జపాన్ ప్రధాని షింజో అబేలతో త్రైపాక్షిక భేటీలో పాల్గొన్నారు. జపాన్-అమెరికా-ఇండియా(జయ్)గా వ్యవహరించే మూడు దేశాల భేటీలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత నౌకాయానం, శాంతిస్థాపన కోసం తీసుకోవాల్సిన చర్యలపై మోదీ, ట్రంప్ అబేలు చర్చించారు. మరోవైపు జపాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దక్షిణకొరియా అధ్యక్షుడు మూన్-జే-ఇన్‌తో సమావేశమయ్యారు.'స్నేహితుడైన మూన్-జే-ఇన్‌ను కలవడం ఎప్పుడూ ప్రత్యేకమే. దక్షిణకొరియా-భారత్‌ల మధ్య ద్వైపాక్షిక బంధాన్ని పటిష్టపరిచేందుకు మూన్ కృషి చేస్తూనే ఉంటారు' అని మోదీ ట్వీట్ చేశారు. ఈ పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కల్‌తో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సైబర్ భద్రత, కృత్రిమ మేధ(ఏఐ) రంగాల్లో పరస్పర సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించారు.

సమ్మిళితవృద్ధికి ఏకాభిప్రాయం..

సమ్మిళిత, సుస్థిర ప్రపంచాభివృద్ధి కోసం అన్ని దేశాల మధ్య ఏకాభిప్రాయం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్నీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరేలా తమ ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు తీసుకుందని ఆయన వెల్లడించారు. డిజిటల్ సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చడానికి ఐదు 'ఐ'లు అవసరమని పేర్కొన్నారు. జపాన్‌లోని ఒసాకా నగరంలో శుక్రవారం ప్రారంభమైన జీ20 దేశాల సదస్సులో మోదీ మాట్లాడుతూ..'భారత్‌లో టెక్నాలజీ ఫలాలు సామాన్యులకు అందేలా మా ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలు తీసుకుంది. 120 కోట్ల మంది ప్రజలకు ఆర్థిక సేవలను చేరువ చేయడంలో భాగంగా పీఎం జన్‌ధన్ యోజన(పీఎంజేడీవై), ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ)ని తీసుకొచ్చాం. బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ పెన్షన్లు, రుణాలు, రెమిటెన్సులు పొందడం వంటి ఆర్థిక సేవలను ప్రజలు పొందేందుకు జన్‌ధన్ యోజన ఎంతగానో ఉపకరించింది' అని చెప్పారు. టెక్నాలజీ సాయంతో సమాజానికి గరిష్ట లబ్ధిచేకూర్చడానికి ఐదు 'ఐ'లు అంటే.. అందర్ని కలుపుకుపోవడం(ఇన్‌క్లూజివ్‌నెస్), స్వదేశీకరణ(ఇండిజినైజేషన్), నవకల్పన(ఇన్నొవేషన్), పెట్టుబడులు-మౌలికవసతులు(ఇన్వెస్ట్‌మెంట్-ఇన్‌ఫ్రా), అంతర్జాతీయ సహకారం(ఇంటర్నేషనల్ కోఆపరేషన్) అవసరమని మోదీ తెలిపారు.

పుతిన్‌తో జోక్ వేసిన ట్రంప్

అమెరికా ఎన్నికల్లో రష్యా జోక్యంపై మీడియాప్రతినిధులు ప్రశ్నలతో ట్రంప్‌ను ఇబ్బంది పెట్టారు. దీంతో ట్రంప్ పుతిన్ వైపు వేలు చూపిస్తూ..'ఎన్నికల్లో జోక్యం చేసుకోవద్దు' అని జోక్ వేశారు. దీంతో పుతిన్, మీడియా ప్రతినిధులు నవ్వుల్లో మునిగిపోయారు. పుతిన్‌తో సత్సంబంధాలున్నాయనీ, భవిష్యత్‌లో మంచి ఫలితాలొస్తాయని ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 75 ఏళ్లయిన సందర్భంగా రష్యాలో వేడుకలకు రావాలని పుతిన్ ట్రంప్‌ను కోరారు.

'ఎస్-400'పై చర్చించని నేతలు..

ట్రంప్-మోదీల భేటీ సందర్భంగా రష్యా నుంచి కొనుగోలు చేస్తున్న ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థ ప్రస్తావన రాలేదని భారత విదేశాంగ కార్యదర్శి విజయ్ తెలిపారు. ఇరుదేశాల మధ్య రక్షణ రంగ సహకారం బలోపేతం చేసుకోవడంపై చర్చ జరిగిందన్నారు. 2014లో 5 బిలియన్ డాలర్లతో ఎస్-400 వ్యవస్థ కొనుగోలుకు భారత్ రష్యాతో ఒప్పందం చేసుకుంది. ప్రజల సమాచారాన్ని(డేటా) సరికొత్త సంపదగా ఆయన అభివర్ణించారు. డేటా ఫ్లో విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను కంపెనీలు దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరముందని వ్యాఖ్యానించారు. తమ పౌరుల సమాచారాన్ని స్థానికంగానే భద్రపరచాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్న సంగతి తెలిసిందే. అయితే దీన్ని గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జీ20 సదస్సు సందర్భంగా డేటాను స్థానికంగా భద్రపరచడాన్ని అమెరికా వ్యతిరేకిస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు.

జీ20 సదస్సు సందర్భంగా బ్రిక్స్ దేశాధినేతలతో ప్రధాని మోదీ

ఉగ్రవాదంపై కఠిన చర్యలు

ప్రపంచ దేశాలను కోరిన బ్రిక్స్ కూటమి

ఒసాకా: ఉగ్రవాద ముఠాలకు ఆర్థిక సాయం అందకుండా చూడటంతోపాటు, తమ భూభాగాల్లో జరిగే ఉగ్రవాద కార్యకలాపాలపై ప్రపంచ దేశాలన్నీ కఠిన చర్యలు తీసుకోవాలని బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా) దేశాలు శుక్రవారం కోరాయి. ఉగ్రవాదంపై తాము పోరాడతామనీ, అక్రమ నిధుల ప్రవాహాన్ని అడ్డుకుంటామని ఆ ఐదు దేశాలు ప్రతినబూనాయి. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న జీ-20 దేశాల సదస్సు కోసం అక్కడకు వచ్చిన బ్రిక్స్ దేశాధినేతలు ప్రత్యేకంగా ఓ అనధికారిక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా, రష్యా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాల అధ్యక్షులు వరుసగా షీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, సిరిల్ రమఫోసా, జాయిర్ బోల్సొనారోలు ఆ భేటీలో పాల్గొన్నారు. నల్లధనం, అవినీతి, అక్రమ ఆర్థిక నిధుల ప్రవాహంపై కూడా కలిసికట్టుగా, ఒకరికొకరు సహకరించుకుంటూ పోరాడాలని ఐదు దేశాల అధినేతలు నిర్ణయించారు.

ఆర్థిక వ్యవస్థలకూ నష్టమే: మోదీ

మానవాళికి ఉగ్రవాదమే అతిపెద్ద ముప్పు అని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఒసాకాలో జరిగిన బ్రిక్స్ దేశాధినేతల భేటీలో అన్నారు. ఉగ్రవాదం అనే భయంకర భావజాలం వల్ల అమాయకుల ప్రాణాలు పోవడమే కాకుండా దేశాల ఆర్థికాభివృద్ధి, సామాజిక స్థిరత్వంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యూటీవో)ను తక్షణం బలోపేతం చేయడం, రక్షణాత్మక వర్తక విధానాలను గట్టిగా వ్యతిరేకించడం, అందరికీ ఇంధన భద్రత కల్పించడం, ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా ఎదుర్కోవడం అనేవి ప్రపంచ దేశాల తక్షణ కర్తవ్యాలని మోదీ పేర్కొన్నారు.

పుతిన్, జిన్‌పింగ్‌లతో త్రైపాక్షిక భేటీ

ఒసాకాలోనే పుతిన్, జిన్‌పింగ్‌లతో కలిసి మోదీ ప్రత్యేకంగా ఆర్ఐసీ (రష్యా, ఇండియా, చైనా) సమావేశంలోనూ పాల్గొన్నారు. వాతావరణ మార్పులు, ఉగ్రవాద వ్యతిరేక చర్యలు సహా పలు కీలక అంశాలపై వారు చర్చించారు. 'ప్రపంచపు ఆర్థిక, రాజకీ, భద్రత పరిస్థితులపై మనం చర్చించడం ముఖ్యం' అని మోదీ పేర్కొన్నారు.

భారత్ నుంచి హజ్ కోటా పెంపు!

1.7 లక్షల నుంచి 2 లక్షలకు పెంచుతామని సౌదీ రాజు హామీ

ఒసాకా: భారత్ నుంచి ఏటా హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల సంఖ్యను 1.7 లక్షల నుంచి 2 లక్షలకు పెంచనున్నట్లు సౌదీ అరేబియా తెలిపింది. జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న జీ-20 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, సౌదీ అరేబియా రాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా హజ్ కోటా పెంపుపై ఇరువురు చర్చించుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన భద్రత, ఉగ్రవాద నిర్మూలన తదితర అంశాలపై చర్చించారు. విదేశాంగ శాఖ కార్యదర్శి విజయ్ సమావేశం వివరాలను మీడియాకు వెల్లడించారు. హజ్ కోటాను 1.7 లక్షల నుంచి 2 లక్షలకు పెంచుతామని మహ్మద్ బిన్ సల్మాన్.. మోదీకి హామీ ఇచ్చినట్లు విజయ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య పర్యాటకం పెంపొందించేందుకు విమాన సేవలు పెంచేందుకు ఇరువురు మరోసారి సమావేశం అయ్యేందుకు సుముఖం వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది సౌదీ అరేబియాలో జరగబోయే ఓ అంతర్జాతీయ సదస్సుకు మోదీని ఆహ్వానించారని, ఇందుకు మోదీ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. మక్కాకు ఒంటరిగా వెళ్లే మహిళలను లాటరీ లేకుండానే వెళ్లేందుకు వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. పురుషుల్లేకుండానే ఒంటరిగా వెళ్లే మహిళలను గతేడాది 1,300 మందిని అనుమతించారు.

కశ్మీర్‌లో ఉగ్రవాదానికి కారణం నెహ్రూనే

- ఆయన వల్లే మూడో వంతు భూభాగం కోల్పోయాం
- స్వేచ్ఛగా, ప్రజాస్వామికంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ
- లోక్‌సభలో హోం మంత్రి అమిత్ షా
- రాష్ట్రపతి పాలన పొడిగింపునకు సభ ఆమోదం

లోక్‌సభలో మాట్లాడుతున్న అమిత్ షా

న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో ఉగ్రవాదం, రాజకీయ సమస్యలకు భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూయే కారణమని శుక్రవారం లోక్‌సభలో హోం మంత్రి అమిత్ షా నిందించారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హక్కులు, సౌకర్యాలను కల్పిస్తున్న రాజ్యాంగంలోని 370వ అధికరణం తాత్కాలికమైనదే తప్ప అది శాశ్వతం కాదని ఆయన అన్నారు. హోం మంత్రి అయ్యాక తొలిసారిగా అమిత్ షా లోక్‌సభలో ప్రసంగించారు. జమ్మూ కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆ రాష్ట్రంలో ఇప్పటికే రాష్ట్రపతి పాలన నడుస్తోండగా జూలై 3కు ఆ గడువు ముగియనుంది. దీంతో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించారు. జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం (ఈసీ) ప్రణాళిక ప్రకటిస్తే, స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక, పారదర్శక విధానాల్లో పోలింగ్ జరుగుతుందని అమిత్ షా అన్నారు. జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) 2019 బిల్లును కూడా లోక్‌సభ ఆమోదించింది. రాష్ట్రపతి పాలన పొడిగింపుపై చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని, ఆ భావజాలాన్ని కూడా మోదీ ప్రభుత్వం ఏ మాత్రం సహించదనీ, ఉగ్రవాదమే లేని, సరిహద్దుల్లో భద్రమైన దేశంగా భారత్‌ను మార్చడమే తమ లక్ష్యమని అమిత్ షా అన్నారు. 'కశ్మీర్‌లో మూడింట ఒక వంతు భాగం ఈ రోజు మన దగ్గర లేదు. స్వాతంత్ర్యం తర్వాత కశ్మీర్‌లోకి పాకిస్తాన్ చొరబడి, మూడింట ఒక వంతు భూభాగాన్ని ఆక్రమించిన తర్వాత కాల్పుల విరమణను ప్రకటించింది ఎవరు? జవహర్‌లాల్ నెహ్రూయే ఆ ప్రకటన చేశారు. ఆక్రమించిన భాగం పాకిస్తాన్ వశమైంది. నాటి ఉప ప్రధాని, హోం మంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ మాటను కూడా అప్పుడు నెహ్రూ పట్టించుకోలేదు' అని ఆరోపించారు. అదే ఆనాడు పటేల్ చెప్పిన మాటను నెహ్రూ పరిశీలించి, ఆయన చెప్పినట్లు విని ఉంటే ఇప్పటి పాక్ ఆక్రమిత కశ్మీర్ మన చేతుల్లోనే ఉండేదనీ, ఆ ప్రాంతంలో అసలు ఉగ్రవాదమే ఉండేది కాదని అమిత్ షా అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో షా స్పందిస్తూ, తాను నెహ్రూ పేరును పలకననీ, అయితే కశ్మీర్ సమస్యకు కారణం తొలి ప్రధానేనని చెప్పడంలో మాత్రం తనకు ఏ మాత్రం సందేహం లేదని స్పష్టం చేశారు.

ఆర్పీఎఫ్‌లో 50 శాతం ఉద్యోగాలు మహిళలకే

రైల్వే ప్రైవేటీకరణ ఉద్దేశం లేదు: కేంద్రమంత్రి పీయూష్ గోయల్

న్యూఢిల్లీ: రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్)లో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం కేటాయించనున్నట్లు రైల్వే మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం రాజ్యసభలో ప్రకటించారు. ఖాళీగా ఉన్న 9,000 పోస్టుల్లో మహిళలకు సగం అంటే 4,500 పోస్టులు దక్కనున్నాయి. 'ప్రస్తుతం ఆర్‌పీఎఫ్‌లో మహిళా కానిస్టేబుళ్లు 2.25 శాతం మాత్రమే. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆ ఖాళీల్లో ఎక్కువగా మహిళలను నియమించాలని మోదీ నిర్ణయించారు' అని గోయల్ బదులిచ్చారు. బిహార్ ప్రభుత్వం మాదిరి ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని కేంద్రం పరిశీలిస్తుందా? అన్న ప్రశ్నకు 'ఇప్పటివరకైతే అలాంటి నిర్ణయమేదీ తీసుకోలేదు..' అని మంత్రి చెప్పారు. ఇక రాజధాని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైలు వంటి ప్రీమియం రైళ్లతో పాటు రైల్వే వ్యవస్థను ప్రైవేటీకరించాలన్న ఉద్దేశమేమీ కేంద్రానికి లేదని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. రైల్వే ప్రైవేటీకరణ అంశంపై సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు సురేంద్ర అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.


నాసా పంపనున్న అంతరిక్ష వాహకనౌక 'డ్రాగన్‌ఫ్లై'.. శనిగ్రహం ఉపగ్రహమైన టైటాన్‌పై ల్యాండ్ అయి, పరిశోధనలు కోసం చక్కర్లు కొడుతున్న ఊహాచిత్రమిది. వచ్చే ఏడాది దీన్ని ప్రయోగిస్తారు. 2034నాటికి అది టైటాన్‌పై ల్యాండ్ కానుంది.

భారత సంతతి ప్రియా.. మిస్ ఆస్ట్రేలియా

మెల్‌బోర్న్: భారత సంతతికి చెందిన ప్రియా సెరావో మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియా-2019 కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఈ పోటీల్లో భాగంగా 26 ఏళ్ల సెరావో మొత్తం 26 మంది యువతులను వెనక్కినెట్టి మిస్ యూనివర్స్ ఆస్ట్రేలియాను దక్కించుకుంది. దీంతో ఆమె ఈ ఏడాదిలో జరగనున్న మిస్ యూనివర్స్ పోటీల్లో ఆస్ట్రేలియా తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ప్రియా సెరావ్ భారత్‌లోనే పుట్టింది. అయితే అనంతరం ఆమె కుటుంబం తొలుత ఒమన్‌లో.. తర్వాత దుబాయ్‌లో కొన్నాళ్లు ఉన్నారు. చివరగా ఆమె కుటుంబం ఆస్ట్రేలియాలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. న్యాయవిద్యలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె.. ప్రస్తుతం మెల్‌బోర్న్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జాబ్స్, ప్రెసింక్ట్స్, అండ్ రీజియన్స్‌లో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంతకుముందెన్నడూ ఇలాంటి పోటీల్లో పాల్గొనలేదని, మోడలింగ్‌లో కూడా పాలుపంచుకోలేదని తెలిపారు. మిస్ యూనివర్స్ కిరీటం తనను ఆశ్చర్యపరిచిందని వెల్లడించారు. ఇక వెస్ట్రన్ ఆస్ట్రేలియాకు చెందిన బెల్లా కాసింబా, విక్టోరియా మారిజానా రద్మానోవిక్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

ఒకటి నుంచి అమర్‌నాథ్ యాత్ర

శ్రీనగర్: హిమాలయాల్లో కొలువై ఉన్న అమర్‌నాథుణ్ని దర్శించుకునే వార్షిక యాత్ర జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికారులు భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. బల్తాల్, పహల్గామ్ మీదుగా రెండు మార్గాల్లో సాగే 40 రోజుల అమర్‌నాథ్ యాత్రకు సీఆర్పీఎఫ్‌తోపాటు కశ్మీర్ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారు. తీర్థయాత్ర సందర్భంగా భద్రతా ప్రమాణాలను తుచ తప్పకుండా పాటించాలని హోం మంత్రి అమిత్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.

రేపు 'మన్ కీ బాత్' పునఃప్రారంభం

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ రేడియో ద్వారా ప్రజలతో ముచ్చటించే 'మన్ కీ బాత్' (మనసులో మాట) కార్యక్రమం ఆదివారం నుంచి పునఃప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం చివరిగా ఫిబ్రవరి 24న ప్రసారమైంది. ఎన్నికలు వస్తున్నందున, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని మార్చి, ఏప్రిల్ నెలల్లో మన్ కీ బాత్ కార్యక్రమం ఉండదనీ, తాను మరోసారి ప్రధాని అయ్యాక మళ్లీ మే నెలలో కలుసుకుందామని మోదీ ఫిబ్రవరి 24నే శ్రోతలకు చెప్పారు. మూడు నెలల విరామం తర్వాత మళ్లీ జూన్ నెలలో మోదీ తన మన్ కీ బాత్ ద్వారా ప్రజలను పలకరించనున్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆకాశవాణి రేడియో చానళ్లలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమం ఇప్పటి వరకు 53 ఎపిసోడ్‌లను పూర్తి చేసుకుంది.

మరణాలకు యంత్రాంగం వైఫల్యమే కారణం

న్యూఢిల్లీ: బిహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో పదుల సంఖ్యలో చిన్నారుల మరణానికి యంత్రాంగం వైఫల్యం, ప్రభుత్వ ఉదాసీనతే కారణమని వైద్యుల బృందం స్వతంత్ర విచారణలో తేలింది. నిరుపేదలైన మృతుల కుటుంబాల్లో అత్యధికులకు ప్రజా పంపిణీ వ్యవస్థ సాయపడటం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. చిన్నారుల్లో చాలా మంది పోషకాహార లోపంతో బాధపడుతుండగా వారికి చికిత్స అందలేదని వివరించింది. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)తోపాటు పలు సంస్థలకు చెందిన వైద్యుల బృందం ప్రోగ్రెసివ్ మెడికోసం అండ్ సైంటిస్ట్స్ ఫోరం(పీఎంఎస్ఎఫ్)నేతృత్వంలో ముజఫర్‌పూర్ జిల్లాలో ఇటీవలి చిన్నారుల మరణాలపై స్వతంత్ర విచారణ చేపట్టింది. గత పదేళ్లుగా జిల్లాలో ఇటువంటి మరణాలు సంభవిస్తున్నా వీటిని నివారించేందుకు గానీ, తరచూ వస్తున్న డయేరియా వంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గానీ యత్నాలు జరగలేదని పీఎంఎస్ఎఫ్ జాతీయ కన్వీనర్, ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ హర్జిత్ తెలిపారు. ప్రజల పట్ల ప్రభుత్వ ఉదాసీనత, పరిపాలనా యంత్రాంగం వైఫల్యం వల్లే చిన్నారులు మృతి చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

209 కోట్ల ఐఎంఏ ఆస్తుల అటాచ్

కర్ణాటకలో 4 వేల కోట్ల పోంజి కుంభకోణం

సాక్షి, బెంగళూరు: కర్ణాటకలో రూ.4వేల కోట్ల మేర పోంజి స్కాంకు పాల్పడిన ఐఎంఏ (ఐ మానిటరీ అడ్వైజరీ) ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఐఎంఏ వ్యవస్థాపక డైరెక్టర్ మహ్మద్ మన్సూర్ ఖాన్‌పై ఈడీ పలు కేసులు నమోదు చేసింది. దీంతోపాటు కర్ణాటక ఆహారం, పౌరసరఫరాలు, వక్ఫ్ శాఖల మంత్రి బి.జెడ్.జమీర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. అధిక వడ్డీ ఆశచూపి ప్రజలను మోసం చేసిన ఐఎంఏకు చెందిన రూ.197 కోట్ల విలువైన 20 స్థిరాస్తులు, వివిధ బ్యాంకుల్లోని రూ.12 కోట్ల నగదు కలిపి మొత్తం రూ.209 కోట్లను అటాచ్ చేస్తున్నట్లు ఈడీ శుక్రవారం తెలిపింది. నోట్ల రద్దు సమయంలో వివిధ బ్యాంకుల్లో రూ.44 కోట్లను మన్సూర్ జమ చేశాడని ఈడీ తెలిపింది. దీనిపై అప్పట్లో ఆదాయ పన్ను శాఖ చర్యలు తీసుకోవడంతో రూ.22 కోట్ల పన్ను చెల్లించాడని వెల్లడించింది. మిగిలిన రూ.11 కోట్లు లెక్కలోకి రాని నగదును ప్రస్తుతం గుర్తించి జప్తు చేసినట్లు తెలిపింది. సుమారు 40 వేల మంది పెట్టుబడిదారులను మోసం చేసినట్లు అందిన ఫిర్యాదులపై ఈనెల 9న మన్సూర్ ఖాన్‌పై కేసు నమోదైంది. కాగా, బెంగళూరులోని ఓ స్థిరాస్తిని మన్సూర్‌కు విక్రయించిన కేసులో మంత్రి జమీర్‌కు ఈడీ నోటీసు ఇచ్చింది.

కాంగ్రెస్‌లో మూకుమ్మడి రాజీనామాలు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తూ కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి రాహుల్ రాజీనామా చేస్తానన డంతో ఆయన దారికే ఇతర కాంగ్రెస్ నేతలు వచ్చారు. రాహుల్ రాజీనామా అంశం గత నెల రోజులుగా కాంగ్రెస్‌లో నానుతుండటం తెలిసిందే. ఇటీవల హరియాణా నేతలతో రాహుల్ మాట్లాడుతూ పార్టీ ఓటమికి తాను బాధ్యత తీసుకుని రాజీనామా చేశాననీ, ఇతర నేతలు కూడా రాజీనామా చేయాలని తాను చెప్పలేననీ, బాధ్యత తీసుకుని పార్టీ పదవుల నుంచి తప్పుకోవాలా వద్దా అన్నది వాళ్లే నిర్ణయించుకోవాలని అన్నట్లు సమాచారం. దీంట్లో కాంగ్రెస్‌లోని పలువురు పదాధికారులు శుక్రవారం తమ పదవులకు రాజీనామాలు చేశారు. ముందుగా కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ న్యాయ, మానవ హక్కుల విభాగం చైర్మన్ వివేక్ టంఖా తన పార్టీ పదవికి రాజీనామా చేసి, మిగిలిన నేతలందరూ ఇలాగే చేయాలని కోరారు. అనంతం పార్టీ ప్రధాన కార్యదర్శి, మధ్యప్రదేశ్ పరిశీలకుడు దీపక్ బబారియా, గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు గిరీశ్ చోడాంకర్, ఢిల్లీ కాంగ్రెస్, తెలంగాణ కాంగ్రెస్‌ల కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేశ్ లిలోఠియా, పొన్నం ప్రభాకర్‌లు సహా అనేక మంది పార్టీలో తమ పదవులకు రాజీనామా చేశారు.

బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు జవాన్లు, ఒక బాలిక మృతి

బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సల్స్‌తో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతిచెందారు. ఎన్‌కౌంటర్ జరుగుతుండగా వేరే వాహనంలో అటుగా వెళ్తున్న ఇద్దరు బాలికల్లో బుల్లెట్లు తగలడంతో ఒకరు మరణించగా, మరో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో భైరమ్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశ్‌కుతుల్ గ్రామంలోని ఓ కల్వర్టు వద్ద ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. 199వ బెటాలియన్‌కు చెందిన జవాన్లు, స్థానిక పోలీసులు పెట్రోలింగ్ కోసం బైక్‌లపై వెళ్తుండగా నక్సల్స్ తుపాకులతో కాల్పులు జరిపారని, దీంతో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయని బీజాపూర్ ఎస్పీ వెల్లడించారు. కాల్పుల్లో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడ్డ మరో జవాన్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. చనిపోయిన వారిలో అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ మహాదేవ (50), మదన్ పాల్ సింగ్ (52), హెడ్ కానిస్టేబుల్ సజా ఓపీ (47) ఉన్నట్లు అధికారులు తెలిపారు.

త్వరలో సర్కారీ వాట్స

సాక్షి
శనివారం, జూన్, 29

అమెరికా ఒత్తిళ్లు

తమ సరుకులపై భారత్ సుంకాలు టారిఫ్‌లు సమ్మతం కాదని, వాటిని ఉపసంహరించుకు తీరాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ట్వీటర్ ద్వారా హెచ్చరించిన 24 గంటల తర్వాత జపాన్‌లోని ఒసాకా నగరంలో జీ-20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ఎటూ మోదీతో ఒసాకాలో భేటీ ఉంది కదా అని ఆయన మౌనంగా ఉండలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇద్దరు అధినేతలూ సమావేశమయ్యారు. మోదీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడాన్ని, ఆయన పార్టీ సాధించిన విజయాన్ని ట్రంప్ కీర్తించారు. ఇలాంటివి దౌత్య మర్యాదల్లో భాగం. కీలకమైన, సమస్యాత్మక అంశాల్లో ఇచ్చిపుచ్చుకునే వైఖరిని ఇరుపక్షాలూ ఎంతవరకూ ప్రదర్శిస్తాయన్నది ముఖ్యం. సమస్యల విషయంలో ట్రంప్ తీరుతెన్నులెలా ఉంటాయో ఎవరికీ తెలియనిది కాదు. తన అభిప్రాయాలను సవరించుకోవడానికీ, అవతలి పక్షం మనోభావాలు తెలుసుకోవడానికీ ఆయన పెద్దగా ప్రయత్నించరు. మోదీ అఖండ విజయం సాధించి రెండో దఫా ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్నారు. కానీ ట్రంప్‌కు వచ్చే ఏడాది నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలున్నాయి. అందులో విజయం సాధించడం ఆయనకు ముఖ్యం. అంతకన్నా ముందు అందుకు పార్టీ అభ్యర్థిత్వాన్ని సాధించడం ప్రధానం. 2016నాటి అధ్యక్ష ఎన్నికల ప్రచారం సందర్భంగా అక్కడి ఓటర్లకు ఆయన చాలా వాగ్దానాలిచ్చారు. విదేశాలకు తరలిపోతున్న ఉపాధిని సరిహద్దులు దాటనీయనని ఊరించారు. వలసల వల్ల అట్టడుగు శ్వేతజాతీయుల ఉద్యోగాలు గల్లంతవుతున్నాయి గనుక... కఠిన నిబంధనలతో వలసలను అరికడతామని చెప్పారు. మన ఉత్పత్తులపై భారీగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాలు అమెరికా 'మెతకవైఖరి'ని ఆసరా చేసుకుని ఇక్కడ తక్కువ టారిఫ్‌లతో లాభాలు గడిస్తున్నాయని ఆరోపించారు. వాణిజ్యపరంగా ఉన్న ఈ అసమతుల్యతను సరిచేస్తానని వాగ్దానం చేశారు. 'అమెరికాను గొప్పగా చేద్దామ'న్న నినాదంతో క్రితంసారి విజయం సాధించిన ట్రంప్ ఇప్పుడు 'మరోసారి అమెరికాను గొప్పగా చేద్దామ'ంటూ నినదిస్తున్నారు.

వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో నెగ్గాలంటే ఇవన్నీ చేసినట్టు కనబడటమే కాదు...వాటి ఫలితం కళ్లముందుండేలా చూడాలి. అందుకే ప్రపంచ దేశాలను ఆయన వివిధ మార్గాల్లో బెదిరిస్తున్నారు. హార్లీ డేవిడ్‌సన్ బైక్‌లపై విధిస్తున్న వందశాతం సుంకాలు తగ్గించమని మన దేశంపై ఒత్తిళ్లు తెచ్చారు. వాటిని సగానికి తగ్గించినా ఆయనకు సంతృప్తి లేదు. మరింతగా తగ్గించాలంటున్నారు. మనకు అయిదు దశాబ్దాలుగా అమలు చేస్తున్న సాధారణ ప్రాధాన్యతల వ్యవస్థ(జీఎస్‌పీ) వెసులుబాటును ఈనెల మొదటివారం నుంచి రద్దుచేశారు. దానికి ప్రతిగా మన దేశం కూడా 28 రకాల అమెరికా సరుకులపై అదనపు సుంకాలు విధిస్తే వాటిని ఉపసంహరించుకోమని ఒత్తిడి చేస్తున్నారు. అలాగే 5జీ స్పెక్ట్రమ్ విషయంలో తమకు దీటైన పోటీనిస్తున్న చైనా టెలికాం సంస్థ హువీని కాక తమ సంస్థలనే ఆదరించాలంటున్నారు. హెచ్-1బీ వీసా జారీ నిబంధనలను కఠినం చేయడం మన దేశానికి తలనొప్పిగా మారింది. ఈ-కామర్స్ విషయంలో మన ప్రభుత్వ వైఖరిని ట్రంప్ తప్పుపడుతున్నారు. ఇరాన్‌తో అమెరికాకూ, మరో ఆరు దేశాలకూ 2015లో కుదిరిన అణు ఒప్పందంనుంచి బయటికొచ్చి ఏ దేశమూ దాంతో లావాదేవీలు సాగించకూడదని ఆంక్షలు విధించారు. కొన్ని ఇతర దేశాలతోపాటు మనకు కూడా గత నెల 2 వరకూ ఇరాన్ చమురు కొనుగోలుకు అనుమతినిచ్చారు. ట్రంప్ అభీష్టం మేరకు మన దేశం ఇరాన్ నుంచి చమురు కొనుగోలును నిలిపివేసింది. ఇలా ప్రపంచ దేశాలన్నిటిపైనా ఒత్తిళ్లు తెచ్చి ఏదోరకంగా దేశానికి లబ్ధి చేకూర్చి వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి గెలవాలని ఆయన తాపత్రయపడుతున్నారు. అయితే అందుకోసం ఆయన అనుసరించే విధానాల వల్ల వేరే దేశాలతోపాటు మనకూ సమస్యలు ఎదురవుతున్నాయి. రష్యా రూపొందించిన గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థ ఎస్-400 కొనుగోలుకు ఆ దేశంతో మనం కుదుర్చుకున్న ఒప్పందంపై అమెరికా గుర్రుగా ఉంది. దాన్ని రద్దు చేసుకోవాలని కోరుతోంది. తమ మాట వినకపోతే మన దేశంపై ఆంక్షలు విధిస్తామని బెదిరిస్తోంది.

ఇలా ఇరు దేశాలమధ్యా ఉన్న ఈ విభేదాలు ఒకటి రెండు సమావేశాలతో ముగిసిపోవు. అందుకు సమయం పడుతుంది. వాణిజ్య రంగంలో తలెత్తిన విభేదాలపై ఇంతవరకూ ఇరు దేశాల వాణిజ్యమంత్రుల మధ్యా చర్చలు జరగలేదు. రక్షణ కొనుగోళ్లు, భద్రత వగైరా అంశాలపై పాంపియో మన విదేశాంగ మంత్రితో చర్చించిన అంశాలు మోదీ, ట్రంప్ సమావేశంలో కూడా చర్చకొచ్చే ఉంటాయి. రష్యాతో ఎస్-440 ఒప్పందం కుదుర్చుకున్న కారణంతో మన దేశాన్ని దూరం చేసుకోవాలనుకుంటే అధికంగా నష్టపోయేది అమెరికాయే. వందలకోట్ల విలువ చేసే అపాచే సైనిక హెలికాప్టర్లు, శత్రువును వేటాడటానికి ఉపయోగపడే గార్డియన్ డ్రోన్‌ల కొనుగోలుకు ఇప్పటికే మన దేశం అమెరికాతో ఒప్పందం కుదుర్చుకుంది. పైగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మన సహకారాన్ని తీసుకుంటేనే చైనాకు చెక్ పెట్టడం సాధ్యమవుతుందన్న సంగతి దానికి తెలుసు. వీటిద్వారా నెరవేరే ప్రయోజనాలను వదులుకోవడానికి అమెరికా సిద్ధంగా లేదు. కనుక ఒక స్థాయికి మించి అది ఒత్తిళ్లు తీసుకురావడం అసాధ్యం. జీ-20 సంస్థలో సభ్యత్వమున్న బ్రిక్స్(బ్రెజిల్, రష్యా, భారత్, దక్షిణాఫ్రికా) దేశాలు శుక్రవారం విడిగా సమావేశమయ్యాక విడుదల చేసిన సంయుక్త ప్రకటనను ఈ సందర్భంగా ప్రస్తావించుకోవాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు విరుద్ధంగా ఆత్మరక్షణ విధానాలు అవలంబించే ధోరణులను ఆ సమావేశం నిరసించింది. వాణిజ్యమనేది పారదర్శకంగా, వివక్షారహితంగాఉండాలని కోరింది. ఇదంతా అమెరికాను ఉద్దేశించిందే. ఏతావాతా వర్తమాన పరిస్థితుల్లో ఏ దేశమూ మరో దేశాన్ని శాసించలేదు. ఆచితూచి అడుగులేస్తే మన ప్రయోజనాలను పరిరక్షించుకోవడం అసాధ్యం కాదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం, తిథి బ.ద్వాదశి రా.3.49 వరకు తదుపరి త్రయోదశి, నక్షత్రం భరణి ఉ.8.03 వరకు తదుపరి కృత్తిక, వర్జ్యం రా.8.21 నుంచి 10.01 వరకు దుర్ముహూర్తం ఉ.5.31 నుంచి 7.15 వరకు అమృతఘడియలు... లేవు.

సూర్యోదయం : 5.32
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ఉ. 9.00 నుంచి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుంచి 3.00 వరకు

ప్రధాని అంత అజేయుడా?

శేఖర్ గుప్తా

ప్రధాని మోదీ అజేయుడు అనే భావన ఇప్పుడు రాజ్యమేలుతున్నట్లుంది. పేదప్రజలతో మోదీ కుదుర్చుకున్న సామాజిక బంధం, చేష్టలుడిగిన ప్రతిపక్షమే దీనికి కారణం. సంక్షేమతత్వం, జాతీయ భద్రతపై స్థిరమైన వాదం, మోదీపై అవధులు మీరిన వ్యక్తిగత ఆరాధన కేంద్రంగా సాగిన తాజా రాజకీయ క్రీడలో కాంగ్రెస్‌ని మట్టికరిపించామని మోదీ ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే ఓటమైనా, గెలుపైనా రాజకీయాలలో పాఠాలు నేర్చుకోవడానికి తక్షణ సాక్ష్యాలే మంచి మార్గాలు. మోదీ ఇప్పుడు తిరుగులేని విజేత కావచ్చు. కానీ, తాను అవతార పురుషుడేమీ కాదు. 2014లో మోదీ అఖండ విజయం సాధించిన తరువాత ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ 67 స్థానాలు సాధించారు. అందుకు కారణం అప్పుడు ఆప్‌కు ఉన్న గొప్ప ఆలోచనే. అటువంటి రాజకీయ మార్పిడి జరగాలంటే కీలకమైన శస్త్ర చికిత్స అవసరం, హోమియోపతితో కుదరదు.

మన క్రికెట్ జట్టు కిట్ రంగుపై కూడా పరస్పరం పోట్లాడుకునేంతగా మన సమాజం నిలువుగా చీలిపోయి ఉన్న కాలంలో కూడా నరేంద్ర మోదీ అభిమానులు, విమర్శకులు ఒక విషయంలో మాత్రం ఏకాభిప్రాయంతో ఉంటున్నారు. అదేమిటంటే, ప్రధాని నరేంద్రమోదీ అజేయుడు. ఇప్పుడే కాదు, సమీప భవిష్యత్తులో కూడా. వచ్చే పాతికేళ్ల వరకు తమ అధికారం చెక్కు చెదరదని మోదీ అభిమానుల భావన. 1952-1989 మధ్యకాలంలో కాంగ్రెస్ పాలనకు సమానంగా బీజేపీ పాలన ఉండబోతోందన్నది వీరి అభిప్రాయం. కాంగ్రెస్ సుదీర్ఘ పాలనకు 1977-79లో మాత్రమే తాత్కాలికంగా విరామం ఏర్పడింది. స్వాతంత్ర్యానంతరం భారత్ లౌకిక వామపక్షంగా కొనసాగినట్లే దేశగతిని మార్చే అలాంటి అవకాశమే ఇప్పుడు తమకు వచ్చిందని జాతీయ మితవాదులు చెబుతున్నారు.

పాత సామాజిక-రాజకీయ సమీకరణాలు ప్రత్యేకించి కఠినతరమైన లౌకికవాదం ఎంత బలహీనమై చేవకోల్పోతూ వచ్చాయో కేవలం ఐదేళ్ల తమ పాలనలోనే జాతీయ మితవాద పక్షం నిరూపించేసింది. పైగా లౌకికవాదాన్ని, సంక్షేమవాదాన్ని పాత వామపక్షం నుంచి లాక్కుని, పేద ప్రజలు తమకు ఓట్లు వేసే విధంగా మరింత సమర్థంగా వాటిని మలుచుకోవడం ఎంత సులభమో మితవాద పక్షం చేసి చూపించింది. పదేపదే మెజారిటీ సాధించటంతో తమ సైద్ధాంతిక లక్ష్య సాధనను 2015 నాటికే అంటే మోదీ మూడో దఫా పాలన ప్రారంభం నాటికే పరిపూర్తి చేయగలగమని మితవాద పక్షం భావిస్తోంది. తాము విశ్వసిస్తున్న హిందూ రాష్ట్ర బావనకు అనుగుణంగా భారత్‌ను పూర్తిగా మార్చాలనే తమ లక్ష్యాన్ని వచ్చే ఆరేళ్లలో సాధించేస్తామని వీరి నమ్మిక. ఆనాటికి ఆరెస్సెస్‌ను స్థాపించి సరిగ్గా వందేళ్లవుతుంది కూడా.

గతంలో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ సాధించిన విధంగా భారతీయ పేద ప్రజానీకంతో తాము ఒక సామాజిక బంధాన్ని ఏర్పర్చుకున్నామని మోదీ అభిమానులు ఇప్పుడు నమ్ముతున్నారు. హిందూ జాతీయవాదం దన్నుతో కాకుండా సంక్షేమవాదం, జాతీయ భద్రతపట్ల ఉద్వేగం, మితిమీరిన వ్యక్తిగత ఆరాధన ద్వారా తాము కాంగ్రెస్ పనిపట్టామని వీరి భావన. వాస్తవానికి ఇవి కాంగ్రెస్ సొంత లక్షణాలు. వీటిని తామే ఇప్పుడు ఉత్తమంగా సాధిస్తున్నట్లు వీరు భావిస్తున్నారు. తమకు ఓటు వేయనందుకు ఓటర్ల పట్ల ప్రతిపక్షం ప్రదర్శిస్తున్న ఆవేశం, ఆగ్రహంలోంచి ప్రస్తుతం దాని మానసిక స్థితిని అర్థం చేసుకోవచ్చు. మోదీ గెలిచారు కానీ భారత్ ఓడిపోయిందని కాంగ్రెస్ బలంగా నమ్ముతోంది. ఇక కాంగ్రెస్ మిత్రపక్షాలు, ఇతరుల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ఉదాహరణకు, కర్ణాటకు సీఎం కుమారస్వామి రాష్ట్రంలో ఉద్యోగాలు కోరుకుంటున్న వారిపై విరుచుకుపడ్డారు. 'మీరు మోదీకి ఓటు వేశారు కదా.. మీకు కావలసిన ఉద్యోగాలకోసం మోదీనే అడగండి'. ఇది దివాళాతనానికి సరైన సంకేతం.

మరోవైపున మాయావతి తన ఓటమికి తనతో పొత్తు పెట్టుకున్న అఖిలేష్ యాదవే కారణమని ఆరోపించారు. బీఎస్పీ అధినేత ఇప్పుడు చాలా భయాందోళనల్లో మునిగి ఉంటున్నారు. మమతా బెనర్జీ పరిస్థితి కూడా సరిగ్గా ఇదే మరి. అన్నీ ముగిసిన తర్వాత బీజేపీకి వ్యతిరేకంగా ఉమ్మడి ఫ్రంట్‌లో భాగమై తనతో చేతులు కలపడానికి రావలసిందిగా మమత కాంగ్రెస్, వామపక్షాలకు పిలుపునివ్వడం నైతికంగా దివాళాకోరుతనానికి సరైన నిదర్శనం. దీంతో మమతా ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో తనకు ఓటమి తప్పదనే అభిప్రాయానికి వచ్చేసినట్లు అందరికీ తెలిసిపోయింది. ఇక వామపక్షం, నవీన్ పట్నాయక్, ఎంకే స్టాలిన్ వంటివారిని లెక్కపెట్టవలసిన అవసరం లేదు. మోదీని జయించడం అసాధ్యం అనే మానసిక స్థితిలో ప్రతిపక్షం కూరుకుపోయినట్లు కనిపిస్తోంది. ప్రత్యేకించి వనరుల వినియోగంలో 95:5 ఆధిక్యతను సాధించడంలో, సంస్థలపై, మీడియాపై పూర్తి పట్టును సాధించడంలో మోదీ అసాధారణ స్థాయికి చేరుకున్నారు. చారిత్రకంగా రాజీవ్ గాంధీ అనంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇలాగే ఉంటూ వస్తోంది. తనను తిరస్కరించిన ప్రజల పట్ల ఆ పార్టీ ఎంత ఉద్రేకంతో, ఘర్షణాత్మకంగా వ్యవహరిస్తోందంటే, అదే ప్రజల వద్దకు వెళ్లి తనను ఎందుకు తిరస్కరించారు అని అడగటానికి కూడా అది ధైర్యం చేయడం లేదు.

ఓటర్లు తమ పట్ల ప్రదర్శించిన ఈ 'మూర్ఖత్వం' పట్ల కాంగ్రెస్ చాలా ఆగ్రహంతో ఉంది. 'ఓకే మిత్రులారా, మీరు మమ్మల్ని కోరుకోవడం లేదు కాబట్టి కృతజ్ఞత లేని మీలాంటి వారి అవసరం మాకూ లేదు'. తన కంచుకోట అమేఠీలో అనూహ్యంగా పరాజయం పాలైన రాహుల్ గాంధీ ఐదువారాల తర్వాత కూడా ఆ నియోజకవర్గానికి తన ముఖం చూపించడానికి ఇష్టపడడం లేదంటేనే ఇంతకు మించిన భుస్వామి తరహా ఆగ్రహం మరొకటి ఉండబోదు. రాజకీయంగా తాము మళ్లీ పుంజుకుంటామం అని సవాలు విసిరే శక్తి ప్రతిపక్షంలో పూర్తిగా నశించిపోయింది. దాని స్థానంలో ప్రతిఘటన అనే అమూర్త భావన ప్రస్తుతం ముందుపీఠిలో ఉన్నట్లుంది. మోదీని ఇప్పట్లో ఓడించడం అసాధ్యమని ఆయన మద్దతుదారులు, వ్యతిరేకులు భావిస్తుండటం సరైనదే అయినట్లయితే, దీనికి తొలి బాధితులుగా మిగిలేది మనలాంటి రాజకీయ వ్యాఖ్యాతలే. వాస్తవం ఏదంటే రాజకీయాలు సుదీర్ఘకాలం స్తంభించిపోవు లేక నిస్తబ్దతలో కూరుకుపోయి ఉండవు. అది చాలావరకు చక్రీయంగానే ఉంటుంది. అయితే ఆ చక్రం కింది నుంచి పైకి పైనుంచి కిందికి స్థానం మార్చుకోవడానికి సుదీర్ఘకాలం పట్టవచ్చు. నెహ్రూ-గాంధీ వంశపరిపాలన కాలంలోనూ జరిగింది ఇదే కదా.

విజయాన్ని లేక పరాజయాన్ని చాలా త్వరగా ప్రకటించుకునే స్వీయ విధ్వంసకత్వానికి సంబంధించిన అనేక ఉదాహరణలకు ప్రజాస్వామిక వ్యవస్థలు సాక్షీభూతాలుగా నిలిచి ఉన్నాయి. కానీ వీటిలోనూ ఓటమిని అంత సులువుగా అంగీకరించని వారు చాలా మంది ఉన్నారు. వారు పరాజయానికి సంబంధించిన షాక్‌ను తట్టుకుని ఓటములనుంచి గుణపాఠాలు నేర్చుకుని తమ సహనంతో తమనుతాము పునర్నిర్మించుకున్నారు. ఎమర్జెన్సీ తర్వాత ఇందిరాగాంధీ ఒకవైపు, అడ్వాణీ-వాజ్‌పేయిల నేతృత్వంలో బీజేపీ సాధించిన విజయాలు ఒకవైపు దీనికి చక్కటి ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

ఇందిరాగాంధీ ఘోరపరాజయం అనంతరం కేవలం రెండున్నరేళ్ల కాలంలో తననుతాను పునర్నిర్మించుకోగలిగింది. ఆమె చాలా స్వల్ప కాలంలోనే, ఓటమి కలిగించిన షాక్ నుంచి కోలుకున్నారు. జాతీయ భద్రత విషయంలో జనతా ప్రభుత్వం బలహీనతను పసిగట్టిన వెంటనే దానిపై ఆమె దాడి ప్రారంభించి విజయం సాధించారు. కాబట్టే 1980 ఎన్నికల్లో భారతీయ జనసంఘ్‌తో కలిసిన జనతా పార్టీ అవమానకరమైన రీతిలో ఓటమికి గురికాగా, ఇందిరాగాంధీ అద్భుత విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చారు. అలాగే 1980లో పరాజయం పాలైన తమ శ్రేణులను వాజ్‌పేయి, అడ్వాణీలు సంఘటితం చేసి భారతీయ జనతా పార్టీగా నూతనపార్టీని పునర్నిర్మించారు. కానీ నాలుగేళ్ల వ్యవధిలో అంటే 1984 ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ప్రభంజనం ముందు కొట్టుకుపోయి రెండే రెండు పార్లమెంటు స్థానాలతో మిగిలిపోయారు.

కానీ, అడ్వాణీ, వాజ్‌పేయి తలలు వేలాడేయలేదు. తమ బలహీనతలను తెలుసుకునే వినయంతో తలలు దించుకోవాలని నిర్ణయించుకున్నారు. అప్పుడు రాజీవ్ 414 స్థానాలు గెలుచుకున్న సంగతి గుర్తు చేసుకోండి. మోదీ ఇప్పటికీ 303 స్థానాలు మాత్రమే గెలుచుకున్నారు. మూడేళ్లు తిరిగేసరికల్లా అదే ప్రతిపక్షం రాజీవ్ చేష్టలుడిగే స్థితికి చేర్చింది. అందుకు రాజీవ్ తప్పులు కూడా సహాయపడ్డాయి. కానీ, ప్రతిపక్షం.. ముఖ్యంగా బీజేపీ పార్లమెంట్ లోపల, వెలుపల చక్కగా పనిచేసింది. కాంగ్రెస్ లోని అసమ్మతివాదులతో, ఇతర ప్రతిపక్ష నేతలను కూడగట్టడంతోపాటు కార్యకర్తలతో కలిసి పనిచేసింది. అప్పుడే బోఫోర్స్, ఇతర కుంభకోణాలపై మీడియా హోరెత్తించింది. కాంగ్రెస్, సోషలిస్టులకు అవకాశం లేకుండా రామమందిరం, హిందూత్వ నినాదంలను చేపట్టడమే 1998లో బీజేపీ అధికారంలోకి రావడానికి అసలు కారణం. మీరు దీనిని వ్యతిరేకించొచ్చు. కానీ, ప్రత్యామ్నాయంగా ఒక గొప్ప ఆలోచన కావాలి. 35 ఏళ్లు పట్టినప్పటికీ గతంలో కాంగ్రెస్ మాదిరిగానే ఇప్పుడు బీజేపీ బలంగా నిలబడింది. ఓటమి అయినా గెలుపైనా రాజకీయాలలో పాఠాలు నేర్చుకోవడానికి తక్షణ సాక్ష్యాలే మంచి మార్గాలు. మోదీ ఇప్పుడు తిరుగులేని విజేత కావచ్చు. కానీ, తానూ మనిషే-అవతారపురుషుడేమీ కాదు. 2014లో మోదీ భారీ విజయం సాధించిన తరువాత ఢిల్లీలో కేజ్రీవాల్ 67 స్థానాలు సాధించారు. అప్పుడు ఆప్‌కు ఉన్న గొప్ప ఆలోచనే కారణం. అటువంటి రాజకీయ మార్పిడి జరగాలంటే కీలకమైన శస్త్ర చికిత్స అవసరం, హోమియోపతితో కుదరదు.

ప్రస్తుతం క్రికెట్ సీజన్ నడుస్తోంది కాబట్టి మోదీ గురించి అసదుద్దీన్ ఓవైసీ చేసిన ఒక విశ్లేషణను మీకు గుర్తు చేస్తా. వివియన్ రిచర్డ్స్ బౌలర్లపై చిన్నచూపుతో బ్యాటింగ్ చేయడానికి ఎలా వస్తాడో, మోదీ కూడా శాంతంగా పార్లమెంట్లోకి అడుగుపెడతారు. రిచర్డ్స్‌ను ఎదుర్కోవడానికి ఇంగ్లండ్ క్రికెట్ బృందం ఒక పరిష్కారాన్ని కనుగొంది. దగ్గరగా, రక్షణ వలయాన్ని ఏర్పరిచింది. అతడు ఎలాగైనా కొట్టనీ, ఆ బంతిని అడ్డుకోవడమే. అతడికి విసుగొచ్చి తప్పుచేసే వరకూ అదే ఎత్తుగడ అనుసరించింది. అంతులేని సహనం, ఆత్మరక్షణ, ఎదుటివారు తప్పు చేసే వరకూ ఎదురు చూడటం ఒక ఎత్తుగడ. అందుకు మొదట కావలసినది తెలివితేటలకంటే ధైర్యమూ, దృఢచిత్తమే.

వ్యాసకర్త ద ప్రింట్ చైర్మన్, ఎడిటర్-ఇన్-చీఫ్
Twitter@ShekarGupta

జాతిహితం

సర్దార్ నర్సయ్య ప్లాన్

శ్రీరమణ

గడచిన పది పన్నెండేళ్లుగా మా ఊరి అరుగులమీద, పంటకాలవ వంతెనమీద, పోతరాజు గుడిమీద సర్దార్ నర్సయ్య తరచూ కనిపిస్తున్నాడు. మా ఊరివాడే నర్సయ్య. అంతకుముందు పూంఛ్ సెక్టార్‌లో సుబేదార్‌గా పనిచేశాడు. ఒక బాంబుపేలుడు త్రుటిలో తప్పి నర్సయ్య బుర్ర పాడైంది. సర్వీస్‌లో మంచి పేరు తెచ్చుకున్నాడు. సేవా పతకాలు, గౌరవాలు పొందాడు. చేయించాల్సిన వైద్యాలన్నీ చేయించి మిలట్రీవాళ్లు సొంత ఊరు చేర్చారు నర్సయ్యని. నెలనెలా పింఛను వస్తుంది.

ఏవో సందర్భాలలో సర్టిఫికెట్లు, కొత్త మిలట్రీ టోపీ, ఇంకేవో పోస్టులో సర్దార్‌కి వస్తుండేవి. నర్సయ్యకి కొన్ని గుర్తు తగిలేవి. కొన్నింటిని పట్టించుకునే వాడే కాదు. సర్దార్ బాగా చదువుకున్నవాడు. దేశభక్తితోనే మిలట్రీలో అవకాశం వస్తే చేరిపోయాడు. ఎప్పుడూ చిరునవ్వుతో ఉండేవాడు. కవాతులాగే రోడ్డున నడుచుకుంటూ వెళ్లేవాడు. పెద్ద వాళ్లు కనిపిస్తే అటెన్షన్‌లోకొచ్చి శాల్యూట్ కొట్టేవాడు. పిల్లలకి షేక్‌హ్యాండ్ ఇచ్చేవాడు. సర్దార్ అంటే అందరికీ ఎంతో గౌరవం, ఇష్టం, జాలి. గుడిమీదకొచ్చే పేపర్లన్నీ శ్రద్ధగా చదివేవాడు. ఇష్టమైనప్పుడు సరిహద్దు సంగతులు తెగిన జ్ఞాపకాలుగా చెబుతుండేవాడు. ఒక్కోసారి బుర్ర సహకరించేది కాదు. అప్పుడు చప్పరిస్తూ రెండు చేతులూ తిప్పేసి దణ్ణంపెట్టేవాడు. అప్పుడు సర్దార్ వెన్నుతట్టి ఓదార్చేవారు. కానీ చెప్పిన కాసేపు అద్భుతంగా చెప్పేవాడు.

ఒకరోజు మావూరి కచేరి సావిడిమీద కూచుని ఉత్సాహంగా కబుర్లు చెబుతున్నాడు. సర్దార్ చుట్టూ పదిమందిజేరి ఉత్సాహంగా వింటున్నారు. అక్కడి గచ్చునేలమీద బొగ్గముక్కతో విడబడ్డ ఆంధ్ర ప్రదేశ్ బొమ్మ గీశాడు. ''దేవుడు భూమ్మీద ప్రతి ప్రాంతానికి ఒక మంచి అవకాశం కల్పిస్తాడు. చూడండి, మన రాష్ట్రం సన్నగా పొడుగ్గా వీరుడి ఆయుధంలా ఉంటుంది. సరిహద్దు పొడుగునా సముద్రం కాపలాకాస్తూ కనిపిస్తుంది. చేపల వేటకి బంగాళాఖాతమంత పెద్ద అరణ్యం మనకి దొరికింది. రాష్ట్రం విడిపోగానే పెద్ద క్యాపిటల్ మహా నగరం కడతామని పునాదులు వేశారు మన నాయుడుగారు. మేం గుడారాల్లో ఉండి చలి వాన ఎండ లేకుండా శత్రువుల్ని ఎదుర్కొన్నాం. సరిహద్దులు కాపాడుతున్నాం. మనకెందుకు సార్ ఇన్నిన్ని భవనాలు? కంప్యూటర్ వసతి వచ్చాక సగంమంది ఉద్యోగులు వర్క్ ఎట్ హోమ్ చేసుకోవచ్చు. పోనీ, అదేమన్నా పైకి లేచిందా అంటే భూమిలోనే ఆగిపోయింది. పాపం. రైతుల దగ్గర్నించి దున్నే భూమి లాగేసుకున్నారు. కొందరు ఆ దిగులుతో పోయారు.''

అక్షర తూణీరం

అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు. సర్దార్ గొంతుపెంచి- మనకున్న కోస్తా తీరాన్ని ఒక అమూల్యమైన శక్తిగా వాడుకోవచ్చు. సర్దార్ మాటకి 'అదెట్లా' అన్నారు. చెబుతా.. చెబుతా.. నెల్లూరు నించి విశాఖ దాకా ముందు కనీసంగా అయిదు సముద్ర రేవులకి పూడిక తియ్యచ్చు. వాటిమీద తొలిదశలో అయిదు పదుల యాభైవేల కోట్లు వెచ్చించి, లక్షలాదిమంది ప్రజల శ్రమదానాన్ని అర్థించి అయిదు ఓడరేవుల్ని పాక్షికంగా వాడుకలోకి తెచ్చుకోవచ్చు.

దేశం నలుమూలల నుంచి వచ్చే అనేకానేక ఖనిజాలు అతి చౌకగా మనకి చేరతాయి. ఇక్కడ నుంచి ఆయా ప్రాంతాలకి వెళ్తాయి. ఈ అయిదు జలరవాణా కేంద్రాలమీద వచ్చే ఆదాయాన్ని వాటి మీదే వెచ్చించాలి. ఇందులో ఒక గ్రాము అవినీతి కూడా ఉండకూడదు. ఆ ఆదాయంతో నవీకరించి, విస్తరించి రేవుల్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి.

'బ్రహ్మాండం.. మన సర్దార్‌ది గట్టి బుర్రే' అన్నారు శ్రోతలు. పాపం! ఏవనుకున్నాడో ఏమో బొగ్గముక్క విసిరేసి సర్దార్ లేచి వెళ్లిపోయాడు. 'మెడమీద తలకాయున్న ప్రతివాడూ చెప్పేవాడే! చూడండి, మెదడు లేనోడు ఎట్లా అరచేతిలో వైకుంఠం చూపించాడో...' అన్నాడొక పెద్దాయన వ్యంగ్యంగా. ఇద్దరు స్కూలు పిల్లలు మాత్రం 'సర్దార్ చెప్పిందాంట్లో పాయింటుంది' అని తీవ్ర స్వరంతో అంటూ అక్కడ నుంచీ లేచారు.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)

తెలుగు కథపై చెదరని 'ఛాయ'

ఓల్గా

అబ్బూరి ఛాయాదేవిగారు వెళ్లిపోయారు. ఆమె నవ్వుతూ నవ్విస్తూ మాట్లాడే మాటలిక ఎన్నటికీ వినపడవు అనుకుంటే చాలా విచారంగా ఉంది. కానీ, జీవించటంలోనూ, మరణించటంలోనూ తన మార్గాన్ని తాను ఎంచుకున్న మనిషి. మనం విచారించటాన్ని ఆమె ఇష్టపడరు. ఏదో ఒక జోక్ వేసి నవ్విస్తారు.

తెలుగు సాహిత్యంలో, అందునా స్త్రీవాద సాహిత్యంలో ఆమె చెరగని సంతకం. ఆమె వ్యక్తిత్వం, మేధస్సు, హాస్య చతురత, సునిశిత దృష్టి, సాహిత్య కళారంగాల పట్ల ఆమెకున్న గాఢానురక్తి-ఇవన్నీ ఆమెను ఒక ప్రత్యేక స్థానంలో నిలబెడతాయి. 1933 అక్టోబర్ 3న రాజమండ్రిలో జన్మించిన ఛాయాదేవి గారు తన పందొమ్మిదవ ఏట మొదటి కథ 'అనుబంధం' రాశారు. ఆ తర్వాత మరెన్నో కథల పంట పండించారు. చిన్నతనంలో కట్టుబాట్లతో కూడిన సంప్రదాయ జీవిత నేపథ్యం ఆమెది. ఆ నేపథ్యపు నీడ నుంచి తప్పించుకుని ఒక స్వతంత్ర ఆలోచనాపరురాలిగా తనను తాను మలచుకునేందుకు ఆమె తనదైన ఒక మార్గాన్ని, ఒక జీవన శైలిని అలవరచుకున్నారు. నిజాం కాలేజీలో చదివారు. అబ్బూరి రామ కృష్టారావుగారి అబ్బాయి అబ్బూరి వరద రాజేశ్వరరావుగారితో వివాహం జరిగాక లైబ్రరీ సైన్స్‌మీద ఆసక్తి కలిగిందేమో-ఆ చదువూ చదివి న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో డిప్యూటీ లైబ్రేరియన్‌గా పనిచేశారు. పని చేయటమంటే ఛాయాదేవిగారి పద్ధతిలోనే. పర్‌ఫెక్ట్‌గా. తను చేసే ఏ పనైనా శ్రద్ధగా, దాని గురించిన పూర్తి అవగాహనతో, కళాత్మకంగా చేయడం ఆమె పద్ధతి. ఆ లైబ్రరీలో తన అనుభవాల గురించి ఎన్నో విషయాలు చెప్పేవారు. ఆమె నవ్వుతూ సింపుల్‌గా చెబుతుంటే ఇంత సాదాసీదాగా కనిపించే ఈమె ఎంత మేధావో కదా అనిపిస్తుంది. 1982లో ఢిల్లీలో ఆ ఉద్యోగం వదలి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు దంపతులిద్దరూ.

అప్పటికే ఛాయాదేవిగారు చరిత్రలో నిలిచిపోయే సాహిత్య కృషి చేశారు. 1954లోనే 'కవ

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
29-6-2019

వెబ్ ఫ్లిక్స్

పుణె ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ టెక్నిషియన్స్, యాక్టర్స్‌తో ఆదిత్య కృపాలాని దర్శకత్వం వహించిన ఈ సినిమా ('టోట్టా పటాకా ఐటమ్ మాల్') గార్డెన్‌స్టేట్ 'న్యూజెర్సీ' ఫిల్మ్ ఫెస్టివల్ మొదలు చాలా అంతర్జాతీయ సినిమా ఉత్సవాల్లో స్క్రీన్ అయింది. 2018లో తీసిన ఈ మూవీ బయట విడుదల కాలేదు. నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతోంది. ఆ చిత్రంలోని ఓ సన్నివేశం ఇది.

ఈ నలుగురూ...

మగవాడి అహంకారానికి, ఆధిపత్యధోరణికి, లైంగికప్రకోపానికి, విశృంఖలత్వానికి.. పాడె కట్టాలి కదా.. నలుగురు మోయాలి కదా! మృగాహంకారానికి అంత్యక్రియలు చేయాల్సింది ఈ నలుగురే కదా! మహిళకు జరిగిన అన్యాయాన్నే తిరిగి మగాడికి చేయడం కరెక్టా? అని అనిపించొచ్చు! నిర్భయకు జరిగింది కడుపు తిప్పేసే అన్యాయం.. ఆ కడుపులోంచే పుట్టారు ఈ నలుగురూ!

ఢిల్లీ.. సాయంకాలం.

'మియావ్' లేడీస్ ఓన్లీ షేరింగ్ క్యాబ్స్.

నలుగురు మహిళలు (క్యాబ్ డ్రైవర్ కమ్ ఓనర్ సహా) ప్రయాణిస్తున్నారు.

''అవునూ.. ఈ క్యాబ్స్‌కి అందరూ లేడీ డ్రైవర్సే కదా... మరి వాళ్ల సేఫ్టీ గురించి వాళ్ల ఫ్యామిలీస్ భయపడట్లే?'' అడిగింది షగుఫ్తా నర్వాల్.

''కొత్తలో భయపడేవారు.. ఇప్పుడు అలవాటైపోయింది'' చెప్పింది మియావ్ ఓనర్ అండ్ డ్రైవర్ శైలా.

''భయపడ్డం అలవాటవడం .. భలే ఉంది'' వ్యంగ్యంగా నవ్వుతూ షగున్.

''మగవాళ్లకు ఇలాంటివేం ఉండవ్'' విభా.

''అసలు వాళ్లకు భయమంటే ఏంటో తెలిస్తే కదా..'' చిత్ర కామెంట్.

''నిజమే.. రాత్రి ఎనిమిది తర్వాత బయటకు వెళితే ఏదో జరగుతుందనే భయం వాళ్లకు ఎందుకు ఉంటుంది?'' విభా మాట.

'' ఏ టైమ్‌లో బయటకు వెళ్లినా.. జరగకూడదనిది జరుగుతుందనే ఒక అనుభవాన్ని.. భయాన్ని వాళ్లకూ కల్పించాలి '' అంది మళ్లీ షగుఫ్తా.

'' ఒక్క మగాడికి అలాంటి లెసన్ నేర్పిస్తే చాలు '' విభా.

''హు.. ఏం జరుగుతుంది? ఆడవాళ్లు అంత తెగించరని మగవాళ్లకు బాగా తెలుసు'' నిరాసక్తంగా.. నిర్లక్ష్యంగా చిత్ర.

''తెగించలేక కాదు.. క్రూరంగా ఉండడం చేతకాకా కాదు.. కాన్షస్‌గానే మనం ఆ దారి వద్దనుకుంటున్నాం అంతే'' చెప్తోంది ఆ నలుగురిలోకి వయసులో కాస్త పెద్దదైన విభా.

వీళ్లు మాట్లాడుకుంటూండగానే.. ఈ కారును ఫాలో చేస్తూ.. ఒక మోటార్ సైకిల్ రైడర్.. కారుకూ తలు కూస్తూ. ఫ్రంట్ విండో సీట్ దగ్గర కూర్చున్న చిత్ర చూస్తుంది అతణ్ణి. అంతకుముందే ట్రాఫిక్‌లో ఒక రెస్టారెంట్ దగ్గర తారసపడ్డ వ్యక్తే. అప్పుడూ ఇలాగే ఏదో టీజ్ చేశాడు.

చిత్ర తనను చూడ్డంతో మరింత రెచ్చిపోతాడు. అంతే కోపం, ఆవేశంతో చిత్ర.. శైల చేతిలోని స్టీరింగ్‌ను ఒక్కసారిగా ఆ బైక్ వ్యక్తి వైపు తిప్పుతుంది. అతను పడిపోతాడు. లోపల ఉన్న మిగిలిన ముగ్గురూ షాక్. తేరుకొని గబగబా కార్ దిగి పడిపోయిన వ్యక్తి దగ్గరకు వస్తారు. చిత్ర పెప్పర్ స్ప్రే తీసి అతని కళ్లల్లో స్ప్రే చేస్తుంది. అక్కడే కనిపించిన కర్ర ఒకటి తీసుకొని అతని మెడ మీద, తల మీద కొడుతుంది విభా.

స్పృహ తప్పి పడిపోతాడు. దాంతో అతను చనిపోయాడనుకుంటారు ఈ నలుగురూ. ఈ హడావిడి చూసి.. విభా అతణ్ణి కొట్టకముందే లేడీస్ క్యాబ్‌లో ఉన్న సేఫ్టీ అలారమ్‌ను ప్రెస్ చేస్తుంది శైలా. అందుకే మిగిలిన ముగ్గురితో వాదన పెట్టుకుంటుంది ఆమె.. ''మీరెందుకు కొట్టారతణ్ణి.. నేను సేఫ్టీ అలారమ్ ప్రెస్ చేశాను. పోలీసులు బయలుదేరి ఉంటారు '' అని.

''ఎంత పనిచేశావ్? ఇప్పుడు ఇతనికి జరగరానిదేదైనా జరిగితే.. మనకు జైలే గతి. పైగా ఇతనిది ఎలాంటి ఫ్యామిలినో? ఒకవేళ పలుకుబడి ఉన్నవాళ్లయితే?'' కంగారు పడ్తుంది షగున్.

''సర్లే.. ఏదైతే అది అయింది.. ముందు ఇతణ్ణి కారెక్కించి.. ఇక్కడి నుంచి వెళ్లిపోదాం'' అని మళ్లీ తానే అందరికీ ధైర్యం చెప్పి సమాయత్తం చేస్తుంది.

••••

బొట్టు నుంచి కట్టు దాకా ఆంక్షలు.. సంస్కార ముద్రలు, పరువు భారం, డొమెస్టిక్ వయొలెన్స్, అస్సాల్ట్, టీజింగ్, రేప్... వీటన్నిటి వల్ల కలిగే భయాన్ని మగవాడికి కూడా రుచి చూపించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే జెండర్ ఈక్వాలిటీ మీద తీసిన సినిమా ''టోట్టా పటాకా ఐటమ్ మాల్'' . అందులోనిదే పై సన్నివేశం.

రిమైనింగ్ పార్ట్ ఆఫ్ ది మూవీ

అలా కార్లో తీసుకెళ్లిపోయిన ఆ వ్యక్తిని.. మూతబడ్డ ఓ ప్రింటింగ్ ప్రెస్‌లో దాస్తారు. ఆ ప్రింటింగ్ ప్రెస్ చిత్ర వాళ్ల బంధువులది. దొంగ నోట్లు ముద్రిస్తున్నారన్న నెపంతో ఆ ఓనర్‌ను జైల్లోపెడ్తారు. చిత్ర కరాటే ఫైటర్.. ఆడపిల్లలకు కరాటే నేర్పిస్తూంటుంది. షగున్ నర్వాల్ పోలీస్ కానిస్టేబుల్. విభా సోషల్ మీడియా స్పెషలిస్ట్. పెద్ద పెద్ద బ్రాండ్స్‌కి సోషల్ మీడియా స్ట్రాటజీస్ తయారుచేస్తూంటుంది. 'మియావ్' లేడీస్ ఓన్లీ షేరింగ్ క్యాబ్స్ ఓనర్ శైల.. పోస్ట్ గ్రాడ్యుయేషన్ అయిపోయిన వెంటనే ఈ క్యాబ్స్ పెడ్తుంది. స్త్రీ తనకు తాను స్వతంత్రంగా బతకడమే అసలైన ఫెమినిజం అని నమ్ముతుంది. ఆమెకు తప్ప మిగిలిన ముగ్గురికీ జీవితంలో చేదు అనుభవాలు ఉంటాయి. షగుఫ్తా ఒక విషాదానికి సాక్షిగా ఉంటుంది. అంతకుముందు తను పనిచేసే ఒక పోలీస్‌స్టేషన్‌లో తన కళ్లముందే ఒక ఆడపిల్లను ఆమె తండ్రి, సోదరుడు కలిసి నరికేస్తారు. కులంకాని వ్యక్తిని ప్రేమించిందని. అలాగే విభాకూ ఓ బాధ ఉంటుంది. తన చెల్లెలిని గ్యాంగ్ రేప్ చేస్తారు. ఆ అవమానం భరించలేక ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటుంది. చిత్ర లైగింక దాడికి గురవుతుంది. ఆడవాళ్లకు జరుగుతున్న దారుణాలు విని, చూసి... తను అమ్మాయిలా కాకుండా అబ్బాయిలా ఉంటే అలాంటివాటి నుంచి తప్పించుకోవచ్చనే ఆలోచనతో కరాటే నేర్చుకొని శారీరకంగా దృఢంగా అవుతుంది.

బరిలో ప్రత్యర్థికి, బయట మగవాళ్లకు తనను పట్టుకునే ఎలాంటి ఆధారమూ ఇవ్వకుండా జుట్టు కత్తిరించుకుంటుంది. స్త్రీత్వాన్ని దాచుకొని గుండు, ప్యాంట్, షర్ట్‌తో అబ్బాయిలా కనిపిస్తూంటుంది.

భయం అంటే ఏంటో చూపించాలని.

ప్రింటింగ్ ప్రెస్‌లో దాచిన ఆ వ్యక్తి పేరు మహేంద్ర ప్రతాప్ చౌహాన్. ఆడవాళ్లంటే సెక్సువల్ ఆబ్జెక్ట్స్.. సెక్స్‌తో, రుచికరమైన వంటతో మగవాడిని సంతృప్తి పరుస్తూ.. పిల్లల్ని కనిపెంచే యంత్రాలు అనే అభిప్రాయంతో ఉంటాడు. తమ చేతికి చిక్కిన అతణ్ణి .. అయిదు రోజులు అలాగే ఆ ప్రెస్‌లోని ఓ బీరువాలో బంధిస్తారు ఆ నలుగురూ. ఆ బీరువాకు ఓ చిన్న రంధ్రం చేసి దాని గుండా సూప్‌లు పంపిస్తూంటారు ఆహారంగా. అతని మొబైల్‌లో అసభ్యకరమైన వీడియోలు, అతని గర్ల్‌ఫ్రెండ్‌కి అతను పంపిన బ్లాక్‌మెయిల్ మెసేజ్‌లూ చూస్తారు. అలాంటి ఎక్స్‌పీరియెన్స్‌నే ఇతనికీ ఇవ్వాలనుకొని ఆ విషయాన్ని వాళ్లు అతనికి చెప్తారు కూడా. దానికి రంగం సిద్ధం చేసుకుంటారు. ఓ వీడియో కెమెరా తీసుకొచ్చి ఆ ప్రెస్‌లో ఓ మూలన అమరుస్తుంది విభా.

ఒక్క మగాడికి ఇలాంటి లెసన్ ఇస్తే, అది మిగిలిన వాళ్లకు చూపిస్తే నిజంగా ఆడపిల్లలు అనుభవిస్తున్న వ్యథ, మోస్తున్న అవమానాలు, పడ్తున్న బాధలు అర్థమవుతాయి

రోజుకో రకంగా..!

రోజూ సాయంకాలం పనులు ముగించుకొని ఆ ప్రెస్‌కి వస్తూంటారు నలుగురూ. మహేంద్ర ప్రతాప్ చౌహాన్ చేత స్కర్ట్, షర్ట్ వేయిస్తారు. జుట్టుకి రబ్బర్‌బ్యాండ్ పెట్టుకోమంటారు. పెదవులకు లిప్‌స్టిక్ రాసి.. అచ్చు అమ్మాయిలా రెడీ అవమంటారు. పారిపోకుండా కాళ్లు, చేతులను గొలుసులతో కట్టేస్తారు. తమకిష్టమైన మెనూ ఇచ్చి వంట చేయమంటారు. సరిగా చేయకపోతే ఇదేం వంట అంటూ తిడ్తారు. ఇల్లు తుడిపిస్తారు. గిన్నెలు కడిగిస్తారు. చిన్న పొరపాటు జరిగినా.. తిడ్తారు.. కొడ్తారు. మొత్తానికి డొమెస్టిక్ వయొలెన్స్ ఎలా ఉంటుందో చూపిస్తారు. ఇంకో రోజు.. నచ్చిన పాటలు పెట్టి.. డ్యాన్స్ చేయమంటారు. చేయకపోతే ఈవ్ టీజింగ్.. అబ్యూజ్ ఎలా ఉంటుందో చూపిస్తారు. మరో రోజు.. హెరాస్ చేస్తారు. మూడురోజులు అయ్యేసరికి.. మానసికంగా కుంగిపోతాడు అతను. బూతులు తిట్టిన నోటితోనే అమ్మా...అక్కా.. చెల్లీ అంటూ కాళ్లబేరానికి వస్తాడు. తనను వదిలేయమని. వాళ్ల జోలికి వచ్చినందుకు క్షమించమనీ వేడుకుంటాడు. అయినా వదిలిపెట్టరు. మా జోలికే కాదు. జీవితంలో ఏ స్త్రీ జోలికీ వెళ్లకూడదు అంటూ. నాలుగో రోజు లైంగిక దాడి, లైంగిక హింస అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని ఇనుప రాడ్ తీసుకొస్తారు. బెదిరిపోతాడు అతను. మాటలతో ఇబ్బంది పెడ్తారు. ప్రతిఘటించలేనంత బలహీనుడవుతాడు. వణికిపోతాడు. ఆ భయంతోనే స్పృహ తప్పి పడిపోతాడు. అయితే ప్రతిరోజూ ఈ వీడియో క్లిప్పింగ్స్‌ను తమ మొహాలు కనిపించకుండా ఎడిట్ చేసి ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేస్తూ ఉంటుంది సోషల్ మీడియా స్పెషలిస్ట్ విభా. అనూహ్య స్పందన వస్తూంటుంది ఆ వీడియో సిరీస్‌కి. అలా స్పృహతప్పి పడిపోయిన మహేంద్ర ప్రతాప్‌ను ఆ రాత్రే తీసుకెళ్లి ఢిల్లీలో ఓ రోడ్డు మీద పడేస్తారు.

మంచి పాఠం

స్పృహ వచ్చాక ఇంటికివెళ్లిన మహేంద్ర ప్రతాప్ చౌహాన్ అవమానభారంతో ఆత్మహత్య చేసుకుంటాడు. ఇది ఆ రోజు వార్తా చానళ్లలో, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆ వీడియో క్లిప్పింగ్స్ మీద అభిప్రాయ సేకరణ మొదలుపెడ్తుంది మీడియా. యూత్ ఆడ, మగ అందరూ.. ఆ నలుగురు చేసింది కరెక్ట్ అంటారు. అనే ఒపీనియన్‌ను వెలిబుచ్చుతారు. పెద్దవాళ్లూ సపోర్ట్ చేస్తారు.

గడ్డం, మీసం.. పురుషుల ఆధిక్యతకు చిహ్నం కాదు. హార్మోన్ల ఐడెంటిటీ అంతే. అమ్మాయి.. అబ్బాయి.. వేర్వేరే... కాని ఈక్వల్ జెండర్స్. మనుషులుగా సమానమే! భావోద్వేగాలు ఇద్దరికీ ఒకటే. ఒకరి అవమానం ఇంకొకరికి సంతోషం కాకూడదు. హింసిస్తూ ఆనందాన్ని పొందడం నేరం.. అమానవీయం. ఇది ఆడ, మగ, చిన్న, పెద్ద తేడా లేకుండా మనుషులందరికీ వర్తించే సత్యం! టోట్టా పటాకా ఐటమ్ మాల్ సినిమా సారం! టోట్టా.. అంటే పంజాబీలో అందమైన అమ్మాయికి ఆకతాయి అబ్బాయిలు వాడే విశేషణం.

– సరస్వతి రమ

చెట్టు నీడ

బానిసకు బానిస

గ్రీకు వీరుడు అలెగ్జాండర్ మనదేశంపై దండెత్తి కొంత భాగాన్ని ఆక్రమించుకున్న తరుణంలో ఓ రోజు సాయంత్రం నగర పర్యటన చేశాడు.

అప్పుడు ఆయన ఎదురుగా ఓ వయోవృద్ధుడు రావడం చూశాడు. ఆయన ఓ యోగి. ఆయనను చూడటంతోనే అలెగ్జాండర్ గుర్రం మీద నుంచి దిగి ఆ యోగికి శిరస్సు వచ్చి నమస్కరించాడు.

ఆ యోగి కళ్ళల్లో శాంతమూ, ప్రకాశమూ కనిపించాయి అలెగ్జాండరుకి.

''మీకు ఏదైనా ఇస్తాను. నాతో రండి. మీ రాక మా దేశ ప్రజలకు ఆనందం కలుగుతుంది. మా దేశం సస్యశ్యామలమవుతుంది'' అని యోగిని తమ దేశానికి ఆహ్వానించాడు అలెగ్జాండర్.

అయితే యోగి తనకేదీ అక్కర్లేదంటూ అలెగ్జాండర్ పిలుపును సున్నితంగా తిరస్కరించారు.

తన ఆహ్వానాన్ని యోగి తిరస్కరించినందుకు అలెగ్జాండరుకి కోపం వచ్చింది.

వెంటనే తన ఒరలోంచి కత్తి బయటకు తీసి ''మూర్ఖుడా... నేనెవరో తెలుసా... మహావీరుడు అలెగ్జాండర్‌ని. నా ఆదేశాన్ని తిరస్కరించిన నిన్ను ఇప్పటికిప్పుడు చంపగలను. నేను చెప్పింది మర్యాదగా విను. అందుకుతగినట్లు నడచుకో'' అన్నాడు అలెగ్జాడర్.

కానీ యోగి ఏ మాత్రం భయపడలేదు. '' మీరు నా ఊపిరిని కప్పి ఉన్న శరీరాన్ని మాత్రమే చంపగలరు... ప్రాణాన్ని కాదు. ఈ దేహం నా ప్రాణాన్ని కప్పి ఉన్న ఓ వస్త్రం మాత్రమే. అయినా రాజా, మీకు మీరెవరో నిజంగా తెలుసా. మీరు నా బానిసకు బానిస'' అని ఏమాత్రం వెరవకుండా ఓ నవ్వు నవ్వి చెప్పారు యోగి.

''మీరీ మాటలా చెప్తున్నారు?'' అని అడిగాడు కోపంగా అలెగ్జాండర్.

''నేను నా కోపాన్ని నియంత్రించుకోగలను. కోపం నా బానిస. కానీ మీరు చాలా సులభంగా కోపానికి బానిసైపోగలరు. మీరు కోపానికి బానిస. అందుకే మిమ్మల్ని నా బానిసకు బానిస అని చెప్తున్నాను'' అన్నారు యోగి.

యోగి మాటలతో తన తప్పు తెలుసుకున్నాడు అలెగ్జాండర్. మరొక్క మాట మాటాడక ఆయన యోగికి నమస్కరించి అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

– యామిజాల జగదీశ్

రేపటి 'ఫన్‌డే'లో..!

ఆ మహర్షులెవరు?

ఎవరో మహర్షులను శంకరుడు వినయంగా ఇంటిలోనికి ఆహ్వానిస్తున్నాడు. వారిలో ఒక్కరిని మాత్రమే ఆర్యాంబ గుర్తు పట్టగలిగింది. శంకరుని ఉపనయన వేళ పిలవకుండానే భార్యాసమేతంగా వచ్చి, బ్రహ్మోపదేశం చేసిన వ్యక్తి ఆయనే. అందరిలోనూ పొట్టిగా ఉన్న వ్యక్తి నేడు ఎందుకోసమో మరి.. తనతో పాటు నలుగురిని వెంటబెట్టుకుని వచ్చాడు.

అర్ఘ్యపాద్యాలిచ్చి శంకరుడు వారందరినీ ఉచితాసనాలపై కూర్చోబెట్టాడు. వారి ముందు తాను నేలపై చేతులు కట్టుకుని కూర్చున్నాడు. ఆర్యాంబ వారి కోసం పళ్లు తీసుకుని వచ్చి, నమస్కరించి సమర్పించి దూరంగా నిలబడింది.

ఇంతకీ శంకరుని ఇంటికి వచ్చిన ఆ ఐదుగురు మహర్షులూ ఎవరు? శంకరునితో వారి సంభాషణ ఏమిటి?

రేపటి 'ఫన్‌డే'లో చదవండి... 'శంకర విజయం' సీరియల్‌లో...

చూడాలనుకున్న వ్యక్తి కనిపించాక..?

'ఏం రాఘవయ్యా నిద్ర పట్టట్లే?' అడిగాడాయన. ఎంతో మృదువుగా ఉంది ఆయన గొంతు.

'లేదు స్వామీ.. ఎందుకో తెలియదు. ఇంతకీ మీరెవరో తెలుసుకోవచ్చా?'

'అదేంటీ, నన్ను చూడాలని ఎప్పటి నుండో అనుకుంటున్నావు కదయ్యా! అందుకే వచ్చాను' చిద్విలాసంగా అన్నాడు ఆ మహనీయుడు.

'తండ్రీ నువ్వా? ధన్యుడినైను.. నన్ను కనికరించావా స్వామీ' రాఘవరావు ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు.

'అవునయ్యా, నేనే! నన్నేదో అడగాలనుకున్నావుగా అడుగు!'

రాఘవరావు చూడాలనుకున్న వ్యక్తి కనిపించిన తర్వాత ఏమైంది?

రేపటి 'ఫన్‌డే'లో చదవండి... 'దేవుడు కనిపించిన రోజు...'

మెకానిక్ రసూల్

ఒకసారి సైకిల్ రిపేర్‌కిచ్చాను. పదిహేను రోజుల నుంచి రోజూ వస్తూనే ఉన్నాను. కాని రసూల్ మియా దుకాణంలో దొరకడు. రహీమ్‌ను అడిగితే వాళ్ల నాన్నే రిపేర్ చేసిస్తాడు అని అంటాడు.

ఎప్పుడైనా అదృష్టంకొద్ది రసూల్‌మియా కంటబడితే ఆయన అంటాడు.

''సైకిల్ రిపేర్ కంటే కూడా ముఖ్యమైన పని ఉంది బాబు. అనాథ మహిళలకు వస్త్రాలు ఇప్పించాలి...'

మరొక దఫా విచారిస్తే–

పల్లెలో మలేరియా వ్యాపించిందని, క్వినైన్ మాత్రలు దొరకడం లేదని, అందుచేత రసూల్ మెకానిక్ వనమూలికల కషాయం చేసి రోజంతా ఊరిలో పంచుతున్నాడని తెలిసింది.

వస్తువులకే కాదు, మనుషులకూ మరమ్మతులు చేసే రసూల్‌మియా గురించి చదవండి... రేపటి 'ఫన్‌డే'లో 'మెకానిక్ రసూల్'

అబ్బూరి ఛాయాదేవి

విలువనామా

ఎంతకాలం బతికామన్నది కాదు. ఎలా బతికామన్నది ఒక జీవితానికి 'విలువ' కడుతుంది. ఎంత ఇచ్చామన్నదికాదు. వసుధైక కుటుంబానికి ఏమిచ్చామన్నది విలువ చెబుతుంది.

అబ్బూరి ఛాయాదేవి

కొండవీటి సత్యవతి

ప్రముఖ రచయిత్రి, సాహిత్య అకాడెమీ పురస్కార గ్రహీత అబ్బూరి ఛాయాదేవి నిన్న శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. 2012లో ఆవిడ రాసిన విల్లునామా యథాతథంగా.

ప్రియమైన కొండవీటి సత్యవతి గారికి, నమస్కారం.

ఇక్కడ చేరగానే సి.ఆర్.ఫౌండేషన్ వాళ్లు ఒక ప్రింటెడ్ అప్లికేషన్ ఇచ్చారు. అందులో ఒక కాలమ్ –''అత్యవసర పరిస్థితుల్లో సమాచారాన్ని అందించవలసిన వారి పేరు, చిరునామా... అని ఉంటే, మా మరిది డా.గోపాలకృష్ణ పేరు ఇచ్చాను. అతను పూర్తిగా అశక్తుడని తెలుసు. అయినా, నా బాధ్యతగా అతని పేరు ఇచ్చాను. అయితే, నా శరీరాన్ని మాత్రం 'మోహన్ ఫౌండేషన్' వారికి అప్పగించమని రాశాను.

కానీ మళ్లీ, ఇప్పుడు ఈ సంస్థ వాళ్లు వరుసగా అందరి లిస్టూ రూమ్ నంబర్‌తో సహా తయారు చేస్తున్నారు. అందులో మళ్లీ ఒక కాలమ్ – ''అత్యవసర పరిస్థితిలో సంప్రదించవలసిన వారి పేరు, చిరునామా, ఫోన్ నంబర్'' అని ఉంది. అందులో ఈసారి మీపేరు ఇవ్వాలనుకుంటున్నాను. లోకల్‌గా ఉంటారు కాబట్టి. మా సుజాత ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియదు. ఇంకెవరూ లాభం లేదు.

నా దగ్గరున్న డాక్యుమెంట్స్ అన్నీ ఒక పెద్ద నల్లటి కేన్‌వాస్ బ్యాగ్ (అరలతో, జిప్పులతో ఉన్నది – సాహిత్య అకాడమీ వాళ్లు ఏదో సదస్సులో ఇచ్చినది)లో పెట్టాను. అది నా అలమారాలో బట్టలున్న భాగం వైపు రెండవ అరలో పెట్టాను. పైన ఒక చిన్న కర్టెన్ బట్ట ముక్క కప్పి ఉంటాను. అవసరమైనప్పుడు ఆ బ్యాగ్‌లో ఉన్న డాక్యుమెంట్స్‌ని చూసి కావల్సిన విధంగా వాడే స్వేచ్ఛ మీకు ఉంటుంది. ముఖ్యంగా, బ్యాంక్‌లకు (ఆంధ్రాబ్యాంక్ అండ్ ఏపీ స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంక్) సంబంధించినదీ, పోస్టాఫీస్‌లో ఉన్న అకౌంటుకి సంబంధించినవీ, కొంత క్యాష్‌తో పాటు నన్ను ఏదైనా హాస్పిటల్లో చేర్పించవలసి వస్తే వాళ్లకి కావల్సిన డబ్బు ఇవ్వడానికి వీలుగా కొన్ని చెక్కుల మీద మీ పేరు రాసి ఉంచుతాను. తక్కినవి మీరు ఫిల్‌అప్ చేసుకోవచ్చు.

మీ మంచితనాన్నీ, స్నేహాన్నీ వాడుకోవాలనుకుంటున్నందుకు క్షమించండి. ఆధారపడేందుకు ఇంకెవరూ లేరు. చెన్నైలో ఉన్న బావగారి కొడుకులిద్దరినీ రెండు మూడు ముఖ్యమైన ఫిక్స్‌డ్ డిపాజిట్లకి నామినీలుగా చేశాను. పోస్టాఫీసులోని అకౌంటు (6 ఏళ్లకి వేసినది)కి మా ఆడబడుచు సుజాతను నామినీగా రాశాను. చిన్న చిన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లని (రెండు బ్యాంకుల్లోనూ) మెచ్యూర్ అయినప్పుడల్లా కొండాపూర్‌లోని ఆంధ్రాబ్యాంకుకి మార్చి రెన్యూ చెయ్యడానికి పూనుకున్నాను.

ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ల డాక్యుమెంట్లు అన్నీ ఒక నల్ల పర్సులోనూ, కరెంట్ అకౌంట్ల తాలూకు పాస్‌బుక్కులూ, చెక్కుబుక్‌లూ మొదలైనవీ, పోస్టాఫీసుకి చెందిన పాస్‌బుక్కులు, మెరూన్ కలర్ పర్స్‌లోనూ ఉన్నాయి. క్యాష్ లేత ఆకుపచ్చ పర్సులో ఉంటుంది. ఇవన్నీ నల్లటి పెద్ద కేన్‌వాస్ బ్యాగ్‌లోని ఒక పెద్ద అరలో పెట్టాను.

ఇదికాక, మరో అరలో ఇల్లు అమ్మిన తాలూకు డాక్యుమెంట్స్ పెట్టాను. మరో పెద్ద అరలో, నా చదువు, ఉద్యోగం తాలూకు డాక్యుమెంట్లు, మావారి తాలూకు డాక్యుమెంట్లూ ఉన్నాయి. ఇంకొక అరలో నాకు నచ్చిన, ముఖ్యమైన విలువైన ఉత్తరాలు (కొద్దిపాటి), నా అవార్డుల తాలూకు డాక్యుమెంట్లూ రికార్డ్ కోసం దాచి ఉంచాను.

వీటన్నిటి బాధ్యతా మీకు అప్పజెబుతున్నాను. నాకు లేని నా కూతురు కన్న మిన్నగా నాపై ఆపేక్ష చూపిస్తున్నందుకు మీపై ఈ బాధ్యత మోపుతున్నాను. అవసరమైనప్పుడు ముందుకొచ్చి, నా విషయమై సహాయపడాలని కోరుకుంటున్నాను. మీకేమైనా సందేహాలుంటే అడగండి. ఈసారి మీరు ఇక్కడికి వచ్చినప్పుడు వాటిని స్వయంగా చూపిస్తాను.

నేను నిత్యం వాడే పెద్ద బ్యాగ్ (చాక్‌లెట్ కలర్‌ది)లో నిత్యం అవసరమయ్యే డబ్బూ, కాగితాలూ పెట్టుకుంటున్నాను. ఇవి నా బట్టలున్న భాగంలో రెండవ అరలో ఉన్నాయి. వాటిపై ఒక చిన్న బట్ట కప్పి ఉంచాను. ఈ ఉత్తరాన్ని డి.టి.పి. చేయించి ఉంటే బావుండేది. నేను మీకు అఫీషియల్‌గా ఇచ్చిన ఆథరైజేషన్ లెటర్‌లా ఉంటుంది. చేయించాలంటే చూడండి. నేను మళ్లీ సంతకం పెట్టి ఇస్తాను.



ఛాయాదేవి వీలునామా

నాకు సంబంధించిన కళాత్మక వస్తువులన్నటినీ అద్దాల అలమారాలతో పాటు ఇక్కడ ఆవరణలో ఉన్న మహిళా శిక్షణాకేంద్రానికి ఇచ్చేస్తున్నట్లూ, నా తదనంతరం అక్కడ భద్రపరచవలసిందనీ, అలాగే నా పుస్తకాలూ మొదలైన వాటిని రీసెర్చి సెంటర్‌లో భద్రపరచమనీ కోరుతూ 'విల్లు' రాసి ఈ సంస్థ అధినేతలకి అందజేశాను.

మానసికంగా ''ఎవర్ రెడీ''గా, నిత్య 'ఎవర్ గ్రీన్'' గా ఉండాలని నా ప్రయత్నం.

మీ సహకారాన్ని కోరుతూ...
అబ్బూరి ఛాయాదేవి

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శనివారం
29-6-2019

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

పల్లవి : కీరవాణి రాగంలో పిలిచిందొక హృదయం
కొత్తకొత్త ఊహలతో వణికిందొక అధరం
గాలిలోన తేలిపోవు రాజహంసవు నీవంటా
నిన్నుతాకి పొంగిపోవు నీలిమబ్బుని నేనంటా
వానలా వచ్చి వరదలా పొంగు ప్రేమవే నీవా
మెరుపులా మైమరపులా జతచేరగా రావా
॥కీరవాణి॥

చరణం : 1
మంచు వెన్నెల స్నానమాడిన మల్లెపందిరిలో
వలపు వాకిట వేచి నిలిచిన వయసు పల్లకిలో
ఏకాంతసేవకు ఉద్రూతలూగిన శృంగార శిల్పానివా
కల్యాణ రాముని కౌగిట్లో ఒదిగిన బంగారు పుష్పానివా
పంచుకో ప్రియతమా ప్రేమనీ
ప్రేమగా తీయగా తియతీయగా తమకానివై ప్రేమ
॥కీరవాణి॥

చరణం : 2
కదనసీమకు కాలుదువ్విన గడుసు మన్మథుడా
కౌగిలింతల కాటువెయ్యకు చిలిపి చందురుడా
వేవేల సొగసులు వెచ్చంగ పొదిగిన
వయ్యారి ముందుండగా
మందార పెదవుల గంధాలు తియ్యక
అయ్యారే ఉండేదెలా
అందుకో అధరమే హాయిగా ఏకమై ఘాటుగా
అలవాటుగా తెరచాటుగా భామా

చిత్రం : స్వయంవరం (1999)
రచన : భువనచంద్ర
సంగీతం : వందేమాతరం శ్రీనివాస్
గానం : ఉదిత్‌నారాయణ్, స్వర్ణలత

కాసుకో సుడోకు

	9							4
	2	7	4					3
	8	4	2	5			9	
7	5	2		3				
9	6						1	2
				6		7	5	8
	7			1	8	4	2	
8					4	9	3	
2							6	

నిబంధనలు:
ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా).
ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి.
ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

7	5	9	4	6	2	3	8	1
6	4	3	1	7	8	9	2	5
2	1	8	5	9	3	4	6	7
8	7	1	6	2	4	5	9	3
9	2	4	7	3	5	8	1	6
5	3	6	8	1	9	7	4	2
3	9	7	2	4	6	1	5	8
1	8	2	9	5	7	6	3	4
4	6	5	3	8	1	2	7	9

బుడాజ్జీ సౌజన్యం

రాశి ఫలాలు
(సౌరమానం)

జన్మనక్షత్రం తెలియదా? నో ప్రాబ్లమ్! మీ పుట్టినరోజు తెలుసా? మీ పుట్టిన తేదీని బట్టి ఈవారం (జూన్ 29 నుంచి జులై 5 వరకు) మీ రాశి ఫలితాలు

డా॥ మైలవరపు శ్రీనివాసరావు
జ్యోతిష్య పండితులు

నీళ్లు నములుతారు

**సమాధానం లేని ప్రశ్నలకు నీళ్లు నములుతాం.
ఈ సీ ఫుడ్ ఐటెమ్స్‌ని తిన్నా అంతే!
ఎంత టేస్టీగా ఉంటాయంటే...
రుచి ఎలా వుంది అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేనంత!
ఎలా చెబుతాం? నములుతూ ఉంటాం కదా!!**

ప్రాన్ కాక్ టెయిల్

కావలసినవి : రొయ్యలు – 4 (పెద్దవి); టొమాటో ముక్కలు – అర కప్పు; నిమ్మరసం – 1 టీ స్పూన్లు; నిమ్మ చెక్కలు – 2; కొత్తిమీర – 1 కట్ట; లెట్యూస్ – 20 గ్రాములు; చిల్లీ సాస్ – అర టీ స్పూన్లు

తయారీ: ● రొయ్యల్ని ఆవిరి మీద ఉడికించి పక్కన పెట్టుకోవాలి ● టొమాటో ముక్కలు, నిమ్మరసం, కొత్తిమీర, చిల్లీ సాస్‌లను గ్రైండ్ చేసుకోవాలి ● ఒక గిన్నె తీసుకుని దానిలో గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని పోసి, ఉడికించి ఉంచిని రొయ్యలను అమర్చాలి ● నిమ్మచెక్క, లెట్యూస్‌తో గార్నిష్ వడ్డించండి.

బెంగాలీ ఫిష్ కర్రీ

కావలసినవి: చేప ముక్కలు (పాంఫ్రెట్) – 600 గ్రా.లు; కొబ్బరి తురుము – ముప్పావు కప్పు; కొబ్బరి పాలు – ముప్పావు కప్పు; ధనియాలు – టేబుల్ స్పూన్; జీలకర్ర – టీ స్పూన్; అల్లం పేస్ట్ – 4 టీ స్పూన్లు; వెల్లుల్లి పేస్ట్ – టీ స్పూన్; పచ్చిమిర్చి – 4 ; పల్లీ నూనె – 5 టేబుల్ స్పూన్లు ; నిమ్మరసం – 3 టేబుల్‌స్పూన్లు; ఉల్లిపాయల తరుగు – 3 టేబుల్ స్పూన్లు ; ఎండు మిర్చి – 15; ఉప్పు – రుచికి తగినంత ; చింతపండు గుజ్జు – 3 టేబుల్ స్పూన్లు; టొమాటో తరుగు – పావు కప్పు ; పసుపు – అర టీ స్పూన్

తయారీ: ● తగినంత ఉప్పు, నిమ్మరసంలో కలపాలి ● ఈ మిశ్రమాన్ని శుభ్రం చేసుకున్న చేప ముక్కలపై పోసి, గంట సేపు ఉంచాలి ● నిమ్మరసంలో నానిన చేప ముక్కలు రుచిగా ఉంటాయి ● మిక్సర్‌జార్‌లో కొబ్బరి తరుగు, ఎండుమిర్చి, జీలకర్ర, ధనియాలు, పసుపు వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి ● దీంట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి, కొబ్బరి పాలు పోసి బ్లెండ్ చేయాలి ● కడాయి వేడి చేసి, నూనె వేయాలి. నూనె కాగాక ఉల్లిపాయ ముక్కలు వేయించాలి ● దీంట్లో టొమాటో ముక్కలు వేసి 3–4 నిమిషాలు వేయించి, కప్పు నీళ్లు కలిపి ఉడికించాలి ● పచ్చి మిర్చి తరుగు, చేప ముక్కలను 7 నిమిషాలు సన్నని మంటమీద ఉడికించాలి ● పైన మూత పెట్టకుండానే ఈ కూరను వండాలి. మంట తీసి కొత్తిమీర చల్లి దించాలి.

కొరమీను మునక్కాయ కూర

కావలసినవి: కొరమీను చేప ముక్కలు – అరకేజీ; కారం – నాలుగు టీ స్పూన్లు; ధనియాల పొడి – రెండు టీ స్పూన్లు; చింతపండు గుజ్జు – అర కప్పు; కొబ్బరి పేస్ట్ – కప్పు; పచ్చిమిర్చి – 10 (కచ్చాపచ్చాగ దంచాలి); ములక్కాయలు – 2 (చిన్న ముక్కలుగా కట్ చేయాలి); నూనె – అర కప్పు; జీలకర్ర పొడి – టీ స్పూన్; ఎండుమిర్చి – 5, కరివేపాకు – రెమ్మ; పసుపు – అర టీ స్పూన్; ఉప్పు – తగినంత.

తయారీ: ● చేపముక్కలను శుభ్రంగా కడిగి పక్కనపెట్టుకోవాలి ● స్టౌ మీద పాన్ పెట్టి రెండు టీ స్పూన్ల నూనె వేసి వేడెక్కాక అందులో కొబ్బరిపేస్ట్, పచ్చిమిర్చి, ధనియాల పొడి, కారం, పసుపు తగినంత ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి ● తర్వాత రెండు కప్పుల నీళ్లు పోసి మూత పెట్టాలి. ఈ మిశ్రమం కాస్త చిక్కపడ్డాక అందులో కట్ చేసిన మునక్కాయ ముక్కలు, చింతపండు గుజ్జు పోసి సన్నటిసెగ మీద ఉంచాలి ● ఇది ఉడుకుతుండగా మధ్యలో చేపముక్కలను కూడా జతచేసి మూతపెట్టాలి ● ఈ మిశ్రమమంతా చిక్కబడుతుండగా దించి వేరొక పాన్‌లో మిగిలిన నూనె వేయాలి ● అది వేడెక్కాక అందులో జీలకర్ర పొడి, కరివేపాకు, ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి ● వేయించిన తాలింపును ఉడికించిన కూరలో కలిపి గిన్నెలోకి తీసుకోవాలి.

చింత చిగురు రొయ్యలు

కావలసినవి: రొయ్యలు – పావు కేజీ; చింతచిగురు – అరకప్పు; ఉల్లిపాయ ముక్కలు – 200 గ్రా; టొమాటో ముక్కలు – 150 గ్రా; అల్లంవెల్లుల్లి పేస్టు – 2 టీ స్పూన్లు; ఉప్పు – తగినంత, పసుపు – అర టీ స్పూన్; ధనియాల పొడి – 2 టీ స్పూన్లు; మిరియాల పొడి – అర టీ స్పూన్; ఆవాలు – పది గ్రాములు; నూనె – నాలుగు టేబుల్ స్పూన్లు

తయారీ: ● పాన్‌లో నూనె వేడి చేసి ఆవాలు వేసి వేగిన తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి సన్నటి మంట మీద మగ్గనివ్వాలి. అల్లంవెల్లుల్లి పేస్టు వేసివేగిన తర్వాత పసుపు, ధనియాలపొడి వేయాలి. అవి వేగిన తర్వాత టొమాటో ముక్కలు, ఉప్పు మిరియాలపొడి వేసి తగినన్ని నీళ్లు పోసి సన్నని మంట మీద ఉడికించాలి. రొయ్యలు, చింతచిగురు వేసి కలిపి పది నిమిషాల సేపు ఉడికించాలి.

గోవా చేపల కూర

కావలసినవి: చేప ముక్కలకు టీ స్పూను నూనె, అర టీ స్పూను చింతపండు గుజ్జు, కారం, ఉప్పు పట్టించి అర గంట పక్కన పెట్టాలి ● ఈ ముక్కలని నూనెలో వేయించి పక్కనుంచుకోవాలి ● ధనియాలు, ఆవాలు కలిపి పేస్ట్ చేసుకోవాలి ● జీలకర్ర వేయించి పొడి చేసుకోవాలి ● బాణలిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి ● అల్లం వెల్లుల్లి పేస్ట్‌వేసి వేయించాలి ● చింత పండుగుజ్జు, ధనియాలపేస్ట్ వేసి కలపాలి ● టొమాటో ముక్కలు వేసి ఉడికించి, జీలకర్ర పొడి, అవసరమనుకుంటే అరస్పూను ఉప్పు కలుపుకోవాలి ● చివరిగా చేప ముక్కలను వేసి, కొత్తిమీర చల్లి మూతపెట్టాలి. ● నిమిషంసేపు ఉంచి దించాలి.

– నిర్మలా రెడ్డి

మేషం
(మార్చి 21 - ఏప్రిల్ 19)

ఏదో అవసరమై మిత్రుడో ఆప్తుడో బంధువో అనే ఉద్దేశ్యంతో మీ దగ్గర చేబదులుగా గాని, ప్రమాణపత్రం (ప్రామిసరీ నోట్) మీద గాని, రుణాన్ని తీసుకున్నవాళ్లు, మీరు ఏమాత్రపు ఒత్తిడినీ చేయకుండానే కేవలం మాట మాత్రంగా అడిగినంత మాత్రానే తప్పక తీరుస్తామంటూ పలికి సొమ్ముని భద్రంగా అప్పగించేస్తారు. అయితే దానిని వచ్చేసిందనుకుని ముందుకి ముందే ఉన్న సొమ్ముని వ్యయపరచుకోండి.

మీరు ఉద్యోగస్థులే గాని అయ్యుంటే మీరు అడక్కుండానే కొత్త సౌకర్యాలు మీ అధికారులు మీకు కలిగిస్తూ ఉద్యోగంలో ఉన్నతిని ఈయకపోవచ్చునేమోగాని అధికార హోదాలని కలిగించవచ్చు. మానసికంగా సంతోషంగా ఉంటారు. తప్పక పదవీ ఉన్నతి కలగబోతోందనే ఉత్సాహంతో ఉండగలుగుతారు.

ఉద్యోగంలో కూడా కొత్త ఉరవడితో పనిని చేస్తూ కనిపిస్తారు. మీ ఉద్యోగ శాఖలలోనే మరో మంచి స్థానంలో పని చేయడానికి ఇష్టం ఉందా? అని ఓ ఉత్తర్వు ఈ వారంలో అందవచ్చు. పిల్లలూ చదువులూ కుటుంబ భాగస్వామి ఆరోగ్య పరిరక్షణ వైద్యసహాయం సొంత ఊరికి దగ్గరా దూరం వంటి అన్నిటినీ ఆలోచించుకోవడం కాకుండా ఓ కాగితం మీద అనుకూలతలనీ ప్రతికూలతలనీ ఒకే చోట రాసుకుని నిర్ణయాన్ని తీసుకోండి తప్ప అకస్మాత్తుగా ఓ ఆలోచనకి వచ్చేసి మాటనిచ్చెయ్యకండి. తప్పక ఇబ్బందికి గురవుతారు.

ఒకవేళ పై అధికారులే గనక స్థానచలనం తథ్యమనే మాటనే చెప్తే శని 9వ ఇంట ఉన్న కారణంగా వెళ్లకపోవడానికి కారణాలని వివరించండి. అంగీకరిస్తారు.

లౌకిక పరిహారం: నచ్చని అంశాన్ని నిదానమైన భాషలో పై వాళ్లకి చెప్పుకోండి.
అలౌకిక పరిహారం: శివాభిషేకం ఉత్తమం.

వృషభం
(ఏప్రిల్ 20 - మే 20)

ఎప్పటినుండో బదిలీకి ప్రయత్నించక పోయినా వెళ్లిపోవాలి వెళ్లిపోవాలనే ఊహ మీకు మనసులో కొచ్చేసి ఉండచ్చు. మనసు గాని వ్యతిరేకాలోచనతో ఉన్నట్లయితే తప్పక అనుకూలతనేది అక్కడ కరవు అవుతుంది. ఆ కారణంగా మీ మనోభిప్రాయాన్ని గమనించో లేక దైవవశాత్తూనో మీకు పెద్ద అనుకూల ప్రదేశం కాకపోయినా ఇక్కడినుండి మాత్రం బదిలీ జరిగే అవకాశం బలంగా వుంది.

శని 8వ ఇంట ఉన్న కారణంగా ఏదో ఓ అననుకూలతని కలిగించి తీరుతాడు. ఇంట్లో తిండి తిన్న తరువాత కొంతసేపు ప్రయాణం చెయ్యాల్సిన దూరంలో ఉద్యోగ స్థలం ఉండే కారణంగా పూర్వ స్థలం కంటే కొంత శ్రమ అనిపించినా కూడా, ఆ ప్రదేశాన్ని విడిచేయడమనేది మీకిష్టం కాబట్టి, ఆ ఇష్టం ఆనందం కంటే ఈ శారీరక కష్టం గొప్ప అనిపించనే అనిపించదు. మంచిదే కదా! కానియ్యండి!!

ఎప్పుడో మీరు కదిపి విడిచేసిన వివాహ సంబంధం వాళ్లు పునఃపరిశీలన కోసం తప్పక కలిసొచ్చే అవకాశం ఉంది. అప్పుడు ఈ సంబంధాన్నే ఎందుకు వద్దనుకున్నారో లేదా సంశయాస్పద స్థితిలో అలాగే ఉంచేశారో ఆ కారణాన్ని వివరించడానికి సిద్ధంగా ఉండండి. సరైన కారణాన్ని చెప్ప(లే)క పోయిన పక్షంలో పెళ్లి సంబంధం కాస్తా ఓ మెరుపు మెరిసినట్లు సంబంధం వచ్చిందీ– వెళ్లనూ వెళ్లిపోయిందన్నట్లుగా అయిపోతుంది. ఫలితం నిరుత్సాహం కావచ్చు. జాగ్రత్త!

వ్యాపారంలో వచ్చిన చిన్న పొరపచ్చెం కారణంగా ప్రభుత్వం వారు మీ మీద బనాయించిన బుల్లి అభియోగం కాస్తా వీగిపోయి ఫలితం మీకు అనుకూలంగా ఉంటుంది. న్యాయస్థానంలో గెలవ గలిగాననే ధైర్యం– అహంకారం విజయగర్వంతో ఉండకండి. వీలయినంతవరకూ సామరస్యంగానే సాగిపొండి.

లౌకిక పరిహారం: పట్టుదలకి పోవడం న్యాయస్థానాన్ని ఆశ్రయించడం వద్దే వద్దు.
అలౌకిక పరిహారం: దుర్గాదేవీ స్తోత్ర పఠనం మంచిది.

మిథునం
(మే 21 - జూన్ 20)

వ్యాపార రంగంలో ఉన్న వారికి– సూక్ష్మంలో మోక్షం చూపించే కొందరితో పరిచయమయ్యే అవకాశముంది. దాంతో పొరపాటు చేయవలసిన పరిస్థితి వస్తుంది. పొరపాటు అంటే ప్రభుత్వానికీ చట్టానికీ వ్యతిరేకంగా వెళ్లాల్సిన పరిస్థితి అని అర్థం. దీనికి కారణం కేవలం అత్యాశ మాత్రమే. ఎప్పటికైనా ప్రమాదాన్ని మాత్రమే తెచ్చిపెట్టే ఈ అత్యాశామార్గం– అధర్మ ప్రవర్తన వంటివి మంచిది కాదు. ఆ మీద మీ ఇష్టం.

ఆరోగ్యం గురించిన అన్ని తీరుల శ్రద్ధనీ మీరు ముమ్మూర్తులా పాటిస్తూ ఉన్నప్పటికీ, మౌన పరీక్షకురాలిగా మీ భార్య మిమ్మల్ని పరిశీలిస్తూ ఉన్నా.. కాలవశం వల్ల ఆరోగ్య భంగం కాక తప్పదు.

అయితే ఈ ఆరోగ్య నష్టమనేది ప్రాణాపాయకరం కాదు. శారీరకారోగ్య నష్టం కారణంగా పైకి గట్టిగానే మీరు కనిపిస్తున్నా– లోపల మాత్రం పిరికితనం మరింత గట్టిగా ఉండనే ఉంటుంది. సకాల నిద్రా సకాల భోజనం అందునా ఇంటి భోజనమే చేస్తామనే గట్టి పట్టుదలతో జీవితాన్ని నడపదలిస్తే మీకు మించిన ఆరోగ్యవంతులు మరొకరుండరు.

చెప్పలేనంతటి ఉత్సాహం కారణంగానూ, అందరికీ మీ వంతు సహాయాన్ని చేయాలనే ధ్యాసతోనూ కొంతగా ముందడుగు వేస్తారు. పనిలో నిజాయితీతో మీరు దూసుకుపోతూంటే ఏదో ఓ చిన్న నిందని మీ మీద వేసే అవకాశముంది. దానిక్కారణం మీ దూసుకుపోవడం అనేది మీకు పేరుని తెచ్చేదీ, వాళ్లకున్న ఆ మాత్రపు గుర్తింపునీ కూడా దూరం చేసేదీ అవుతూండడమే. అయినా మీరు ఆగిపోరు. వివాదాల వైపుకి అడుగులేయరు. అది చాలా మంచిపని. సహాయపడేందుకు ప్రయత్నించండి తప్ప ఇరుకున పడకండి.

లౌకిక పరిహారం: తాత్కాలిక ఆరోగ్య పరీక్షలవసరం.
అలౌకిక పరిహారం: సుందరకాండ పారాయణం మంచిది.

కర్కాటకం
(జూన్ 21 - జూలై 22)

అనుకున్న పనులన్నీ అనుకున్నట్టుగా సాగుతూ అనుకున్న సమయానికే గనక పూర్తవుతూంటే ఉండే ఆనందమే వేరు. అన్ని పనుల్లో ఒకటో అరో ఆలస్యమైనా పెద్దగా మనసు ఆందోళనకి గురికాదు. మరి అదే అన్ని పనులూ దాదాపుగా ఆగుతూ ఆగుతూ వెళ్తూంటే ఆందోళన పెరుగుతుందనేది నిశ్చయం. ఈ వారంలో అలాంటి ఆందోళన కలగవచ్చు. నివారణ మార్గం ఒక్కటే. ఏ పనులన్నీ ఒక పనితో ఒక పనికి ముడివేసుకుని కనిపిస్తున్నాయో– ఆ ముడులని విప్పి దేనికి దానికిగా చేసుకోండి. పనుల్లో జాప్యం రాదు. కుజుడూ బుధుడూ అనుకూలురుగా లేకపోతున్న కారణంగా కనిపించే ఫలితం ఇది. దేనికి దానికిగా ముగించుకోండి.

మనని సక్రమంగా గమ్యానికి తీసుకెళ్తూన్న వాహనాన్ని ఎంతో భద్రంగా చూసుకునే మాట నిజమే, అయితే దానికి సంబంధించిన బాహ్య భద్రత– రంగు అందం నునుపు దనం గీతలు లేకుండా పడకుండా రక్షించుకోవడం.. వంటివి కాకుండా లోపలున్న యంత్రాలని ఒకసారి పరిశీలింప చేసుకోవడం అవసరం. మనస్తాపాన్ని నిష్కారణంగా కలిగించే స్వభావమున్న కుజుడు మనని ఇబ్బందుల పాలు చేయకుండా ఉండాలంటే ఓసారి ఆంతరంగిక పరిశీలన చేయించుకుంటే సరికదా! అలాగే నడిపేటప్పుడు కూడా భద్రతా ప్రమాణాలని మీరు పాటించండి. ఎవరైనా నడుపుతుంటే వారికీ ఈ విషయం చెప్పండి.

ఎవరో ఒకరికి చిన్నగా మాట పట్టింపూ పట్టుదలా కావాలని వాళ్లని ఇబ్బందికి గురి చేసే తీరు దుర్బుద్ధీ మీకు ఈ వారంలో కలగవచ్చు. ఆ దురాలోచన కారణంగా మీరు మరింతగా ఆలోచించవలసి వస్తారు. మీ పనుల మీద ఉంచవలసిన ఏకాగ్రతని ఈ దురాలోచన అమలుకోసం వినియోగిస్తారు. నష్టపోతున్నది మీరా? అవతలి వ్యక్తా? ఆలోచించి మానుకోండి.

లౌకిక పరిహారం: వాహన భద్రత పాటించుకోండి.
అలౌకిక పరిహారం: శివాభిషేకం ఉత్తమం.

సింహం
(జూలై 23 - ఆగస్ట్ 22)

ఓపిక ఉండడమనేది అందరి సొత్తూ కాదు. ఓపిక అనే మాటకి శారీరక శక్తి అనేది అర్థం కాదు. వ్యతిరేకమైన విధంగా ఫలితం వచ్చినా తట్టుకోగల సహన శక్తి అని ఓపిక అనే మాటకి సరైన అర్థం. ఈ వారంలో కొన్ని పనులు నత్తనడకగా సాగుతూ– మీరెవరికైతే ఫలాని రోజుకి ఫలాని పనిని ముగించి అందిస్తానన్నారో ఆ మాట చెల్లని పరిస్థితికి మిమ్మల్ని గురిచేయవచ్చు. అయినా మీరు ఓపికతో (ధైర్యంతో కూడిన సహనం) ఉంటారు. అలాగే ఉండండి. ఈ ప్రతిష్ఠంభన తాత్కాలికం మాత్రమే.

కర్మాగారాలూ ఆయుధాల పనులూ యంత్రపరికరాలూ విద్యుత్తూ మొదలైన కొన్ని పనులు ప్రాణానికి తెగించి చేయవలసినవనేది నిశ్చయం కదా! రోజూ చేస్తున్న పనులే కదా అనుకుంటూ తగిన భద్రతా ప్రమాణాలని పాటించకుండా– జాగ్రత్తగానే చేయగల అనుభవం ఉంది కదా!– అని ప్రారంభించకండి పనిని. కొత్తగా పనిని నేర్చుకునే రోజుల్లో ఎలా అతిభద్రతని పాటించి నేర్చుకున్నారో అలాగే ఉండండి.

'మా యజమానే కదా!' అనే గౌరవం జాలీ యంత్రాలకీ విద్యుత్తు మొదలైన వాటికి ఉండదు. వాటి పనిని అవి చేసేస్తాయి కదా!

శరీరంలో తగినంత శక్తి ఉండకపోవచ్చు ఒక రోజులో. అయినా దూరభార ప్రయాణం (దూరంగా వెళ్లాల్సిన ప్రయాణం) నెత్తిమీద పడి– మళ్లీ కొన్నిరోజుల్లోనే అవసరం లేదనే వార్త వినిపించి ఆనందాన్ని కలిగించి ఉండచ్చు. అయితే అదే ప్రయాణం మరొకరితో కలిసి అదే తీరుతో చేయవలసి రావచ్చు చిట్టచివరి క్షణంలో. సిద్ధంగా ఉండండి. అయితే ఈ ప్రయాణం అనేది తప్పక చేయవలసి వస్తే ప్రయోజనం మీకు ఉంటుంది.

లౌకిక పరిహారం: ధైర్యంగా ఉండండి. సహనశక్తిని అలవరచుకోండి.
అలౌకిక పరిహారం: గణపతి ధ్యానం మంచిది.

కన్య
(ఆగస్ట్ 23 - సెప్టెంబర్ 22)

చికాకులనేవి రెండు తీరులుగా వస్తాయి. చేయాల్సిన పనిని సక్రమంగా చేయకపోవడమో సరికాని వ్యక్తికి అప్పగించి ఉండడమో... ఇలాంటి కారణాల వల్ల వచ్చే చికాకు ఒక తీరు. కారణం సరిగా తెలియక వచ్చిపడే చికాకు మరొక తీరు. ఈ రెండవ తీరు చికాకు వచ్చి పడవచ్చు ఈ వారంలో. అంతమాత్రాన ఆందోళన పడిపోవద్దు. ఒకపూట పనిని ఆపేసి దాని గురించి ఆలోచించుకోకుండా బుద్ధిని ఖాళీగా ఉంచి– ఏ వినోద చిత్రాన్నో చూస్తూ కొన్ని గంటలు కాలక్షేపం చేస్తే– తప్పక ఆ చికాకుకి మూలకారణం దొరుకుతుంది. ఒక్క గ్రహం మాత్రమే అనుకూలంగా లేని కారణంగా తాత్కాలికమైన ప్రతిష్ఠంభన అని గ్రహించుకోండి.

సంతాన– భార్యాకారకుడైన శుక్రుడు అర్ధశుభునిగా ఉన్న కారణంగా భార్యతో మాటా మాట పట్టింపు రావచ్చు. తాత్కాలికంగా సంతానం మీ మాటతో విరోధించవచ్చు. మొత్తానికి కుటుంబం రెండుగా అయిపోయిందా? అనే మనస్తాపం మీకు కలగొచ్చు. దిగులు పడకండి. అద్దం పై భాగాన పడ్డ నీళ్లు కిందికి జారి పడే సమయంలో ప్రతిబింబానికి స్పష్టత ఉండదు కదా! ఇదీ అంతే! ఒకటిరెండు రోజుల్లో అంతా సవ్యంగా మారిపోతుంది. అధికంగా సంపాదించాలనే పట్టుదలా– ఇతరులతో పోల్చుకున్న కారణంగా కలిగిన అసంతృప్తీ... వంటి కారణాల వల్ల తీవ్రంగా శరీరాన్ని వంచి పని చేయిస్తారు. దాంతో శరీరారోగ్యం అంతంతమాత్రంగా అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా పూర్వ– పర శరీరాలని (బొడ్డునుండి పై భాగం, బొడ్డు నుండి కింది భాగం) గట్టిగా పట్టి ఉంచే నడిమి భాగానికి ఏ బాధా లేకుండా చూసుకోండి. నడుం నొప్పీ, నడుం పట్టేయడం.... వంటివి రాకుండా జాగ్రత్త పడండి. జాగ్రత్త పడడమంటే మరేదో ఔషధం వాడడమని అర్థం కాదు. విశ్రాంతినీయడమే సరైన ఔషధమని గుర్తుంచుకోండి.

లౌకిక పరిహారం: ప్రశాంతంగా ఉంటే పనులన్నీ సక్రమంగా సాగుతాయి.
అలౌకిక పరిహారం: ఆంజనేయస్తోత్ర పఠనం మంచిది.

ఫిష్ విత్ టొమాటో కులిస్

కావలసినవి: బోన్ లెస్ చేప – 225 గ్రా; వెన్న – కప్పు; నిమ్మరసం – టీ స్పూన్లు; వాము – రెండు టీ స్పూన్లు; మిరియాల పొడి – టీ స్పూన్; పాప్‌రికా – టీ స్పూన్ (డ్రై క్యాప్సికంతో చేసిన పొడి. మార్కెట్లో దొరుకుతుంది); టొమాటో కులిస్ – రెండు కప్పులు; బంగాళదుంపలు – రెండు (పొట్టు తీసి ఉడకపెట్టి మెత్తగా చిదమాలి); టొమాటో కులిస్‌కి కావలసినవి:; ఉల్లిపాయ తరుగు – కప్పు; వెల్లుల్లిపాయ – ఒకటి; పంచదార – అర కప్పు; పుదీనా ఆకులు – తగినన్ని; టొమాటో ముక్కలు (తొక్కతీసినవి) – రెండు కప్పులు; ఉప్పు – చిటికెడు నూనె – రెండు టీ స్పూన్లు; మిరియాల పొడి – చిటికెడు

తయారీ: ● పాన్‌లో నూనె వేడి చేసి అందులో ఉల్లిపాయ తరుగు, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించాలి ● తర్వాత తొక్కతీసిన టొమాటో ముక్కలు వేసి సన్నటి మంట మీద రెండు నిమిషాలు ఉడికించి పెట్టుకోవాలి ● ఈ మిశ్రమం చల్లారాక పంచదార, పుదీనా ఆకులు, ఉప్పు, మిరియాల పొడి వేసి అన్నిటినీ మెత్తగా గ్రైండ్ చేసి పక్కన ఉంచాలి.

స్నాక్ తయారీ: ● ముందుగా బోన్‌లెస్ చేపను పలచని స్లైస్‌లుగా కట్ చేసుకుని శుభ్రపరచాలి ● స్టా మీద పాన్ పెట్టి సగం కప్పు వెన్న వేసి తక్కువ సెగమీద ఉంచాలి ● అందులో వాము, పాప్‌రికా, నిమ్మరసం, మిరియాల పొడి వేసి అయిదు నిమిషాలపాటు తిప్పి పక్కన ఒక గిన్నెలోకి తీసుకోవాలి ● పైన కట్‌చేసి పెట్టుకున్న చేప ముక్కలను గిన్నెలోకి తీసి పెట్టుకున్న మిశ్రమంలో ముంచి పాన్ మీదవేయాలి ● చేప ముక్కలను బంగారు రంగు వచ్చే వరకు వేయించి టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన ఉంచాలి ● పక్కన వేరొక పాన్‌లో మిగిలిన వెన్న వేసి చిదిమిన ఆలు మిశ్రమాన్ని అయిదారు నిమిషాలు వేయించి ప్లేట్‌లోకి తీసుకోవాలి ● ఇప్పుడు సర్వింగ్ ప్లేట్‌లో టొమాటో మిశ్రమం వేసి పైన వేయించిన చేప ముక్క, తగినంత ఆలు మిశ్రమం, తిరిగి కాస్త టొమాటో మిశ్రమం, ఇంకో చేప ముక్కని పైన పెట్టి ఆ పైన కొబ్బరి తురుము, వేయించిన బంగాళదుంప తురుముతో గార్నిష్ చేయాలి ● ఈ కులిస్ భోజనానికి ముందు స్టార్టర్స్‌లా వడ్డించాలి.

ప్రాన్స్ బల్‌చావో

కావలసినవి: రొయ్యలు – పావుకేజీ ; నూనె – 3 టేబుల్ స్పూన్లు ; వెల్లుల్లి – అర టీ స్పూన్; అల్లం – టీ స్పూన్; ఉల్లిపాయ – 1 (తరగాలి); పసుపు – పావు టీ స్పూన్; కరివేపాకు – రెమ్మ; ఉప్పు – తగినంత

పేస్ట్ కోసం.. జీలకర్ర – టీ స్పూన్; కొబ్బరి తరుగు పాలు – అర కప్పు ; మిరియాలు – 15; కారం – టీ స్పూన్; వెనిగర్ – అర టీ స్పూన్; అల్లం – అర టీ స్పూన్; వెల్లుల్లి – అర టీ స్పూన్.

తయారీ: ● ఉల్లిపాయలను, వెల్లుల్లిని గ్రైండ్ చేసి పేస్ట్ కోసం తీసుకున్న దినుసులన్నీ కలిపి మెత్తగా నూరుకోవాలి. దీంట్లో వెనిగర్ కలపాలి ● రొయ్యలను శుభ్రపరచి, కడాయిలో నూనె వేసి వేడి చేయాలి ● దీంట్లో వెల్లుల్లి వేయించి, తరిగిన ఉల్లిపాయలు వేయాలి. కరివేపాకు, నూరిన మిశ్రమం కూడా కలపాలి ● దీంట్లో రొయ్యలు వేసి 15 నిమిషాలు ఉడికించాలి.

ఫిష్ బిర్యానీ

కావలసినవి:
బోన్ లెస్ చేప ముక్కలు – 200 గ్రా; పెరుగు – 50 గ్రా; నిమ్మకాయ – ఒకటి; నిమ్మరసం – రెండు టీ స్పూన్లు; ఉల్లిపాయ తరుగు – కప్పు (వేయించాలి); నూనె – పావు కప్పు; కొత్తిమీర తరుగు – అర కప్పు; పుదీనా తరుగు – అరకప్పు; పచ్చిమిర్చి – 10 (నిలువుగా చీరాలి); గరం మసాలా – టీ స్పూన్; కారం – టీ స్పూన్; పసుపు – అర టీ స్పూన్; బాస్మతీ రైస్ – 200 గ్రా; నెయ్యి – రెండు టీ స్పూన్లు; డాల్డా – రెండు టీ స్పూన్లు; బిర్యానీ ఆకులు – రెండు; జాజికాయ పొడి – అర టీ స్పూన్; యాలకుల పొడి – అర టీ స్పూన్; దాల్చిన చెక్క – చిన్న ముక్క; లవంగాలు – నాలుగు; రోజ్ వాటర్ – టీ స్పూన్; అల్లం తరుము – రెండు టీ స్పూన్; కుంకుమ పువ్వు – చిటికెడు.

తయారీ: ● చేప ముక్కలను శుభ్రంగా కడగాలి ● ఒక గిన్నెలో చేప ముక్కలు, పెరుగు, నిమ్మరసం, పసుపు, కారం, గరం మసాలా వేసి అన్నిటినీ కలిపి పక్కన పెట్టుకోవాలి ● ఈలోగా బియ్యం కడిగి 30 నిమిషాలపాటు నాననివ్వాలి ● బియ్యంలో తగినంత ఉప్పు వేసి పొడిపొడిగా ఉడికించి పక్కన ఉంచాలి ● పాన్‌లో నూనె వేడయ్యాక అందులో లవంగాలు, దాల్చిన చెక్క, జాజికాయ పొడి, బిర్యాని ఆకులు, కరివేపాకు, పుదీనా, పచ్చిమిర్చి, యాలకుల పొడి వేసి అన్నిటినీ దోరగా వేయించాలి ● అందులో కప్పు నీళ్లు పోసి నానబెట్టిన చేపముక్కలు, కాస్త ఉప్పు వేసి తక్కువ సెగ మీద మూత పెట్టి ఉడికించాలి ● ఈ మిశ్రమం చిక్కబడ్డాక ఉడికిన అన్నం కొద్దిగా, చేప మిశ్రమం కొద్దిగా, డాల్డా, నెయ్యి, కుంకుమపువ్వు, రోజ్ వాటర్.. కొంచెం కొంచెం చొప్పున అన్నిటినీ లేయర్స్‌గా వేసి మూతపెట్టి తిరిగి అయిదారు నిమిషాలు ఉడికించి, దించాలి ● వేయించిన ఉల్లిపాయ తరుగుతో వడ్డించాలి.

పరి పరిశోధన

కాఫీతో... ఊబకాయానికి చెక్?

మీరు ఊబకాయంతో బాధపడుతున్నారా? వ్యాయామం మొదలుకొని ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడం ద్వారా బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నారా? అయితే వీటికి కాఫీ కూడా చేర్చేసుకోండి. ఎందుకు అంటారా? నాటింగ్‌హామ్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల పరిశోధన ప్రకారం కాఫీలోని కెఫీన్ బరువు తగ్గేందుకు బాగా ఉపయోగపడుతుంది అని! కాఫీ ఎక్కువగా తాగితే ఆరోగ్య సమస్యలు వస్తాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ తాజా పరిశోధన వెలుగులోకి రావడం గమనార్హం. శరీరంలో కొవ్వు రెండు రకాలు. తెల్లటి కొవ్వు, బ్రౌన్‌ఫ్యాట్. శరీరానికి అవసరమైనదానికంటే ఎక్కువైన కొవ్వు తెల్లఫ్యాట్‌లో ఉంటుంది. కేలరీలను మండించడం ద్వారా బ్రౌన్ ఫ్యాట్ శరీరానికి ఉష్ణం అందుతుంది. తెల్లకొవ్వు ఎక్కువైతే ఊబకాయం వస్తుంది. బ్రౌన్‌ఫ్యాట్ ఎంత ఎక్కువున్నా సన్నగానే ఉంటాం. ఈ నేపథ్యంలో శాస్త్రవేత్తలు ఎలుకలపై కొన్ని ప్రయోగాలు నిర్వహించారు. కాఫీలోని కెఫీన్ బ్రౌన్ ఫ్యాట్‌ను ప్రేరేపించేందుకు వాడవచ్చునని గుర్తించారు. తొమ్మిది మందిపై జరిపిన ప్రయోగంలో కెఫీన్ వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చవుతున్నట్లు స్పష్టమైంది. ఈ ఫలితాలను నిర్ధారించుకునేందుకు మరిన్ని ప్రయోగాలు చేస్తున్నామని కెఫీన్ ద్వారానే శరీరానికి ప్రయోజనం చేకూరిందా? లేక ఇతర పదార్థాలేవైనా పనిచేశాయా అన్నది కూడా తెలుసుకుంటున్నామని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త మైకేల్ సైమండ్స్ తెలిపారు.

* * *

మంచి ఆరోగ్యానికి
ప్రకృతికి చేరువలో ఉండండి!

వారానికి కనీసం రెండు గంటలపాటైనా పచ్చటి వాతావరణంలో ఉండటం ద్వారా ఆరోగ్యం మెరుగవుతుందని అంటున్నారు ఎక్స్‌టెర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. ఇంగ్లాండ్‌లోని దాదాపు ఇరవైవేల మందితో జరిపిన అధ్యయనం తరువాత తామీ అంచనాకు వచ్చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. వీరందరూ పట్టణాలు, నగరాల్లోని పార్కులు, సమీపంలో ఉండే సముద్ర తీర ప్రాంతాల్లో తరచూ సమయం గడిపేవారే. ఎవరెవరు ఎంత సమయం ఇలా పచ్చటి వాతావరణంలో గడుపుతున్నారో తెలుసుకుని, వారి ఆరోగ్య పరిస్థితులను బేరీజు వేసుకున్న తరువాత ఇతరులతో పోలిస్తే వీరి ఆరోగ్యం బాగుందన్న అంచనాకు వచ్చారు. పచ్చటి పరిసరాల్లో సమయం గడపడం వల్ల వాయు కాలుష్యం సమస్య కొంతవరకైనా తగ్గుతుందని, ఇది మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త డాక్టర్ మాట్ వైట్ తెలిపారు. ప్రకృతికి దగ్గరగా ఉండటం మానసికంగానూ మేలు చేసేదేనని అన్నారు.

మంచి విషయం

ఒక అమ్మ

● షాహిద్ తల్లి నీలిమా అజీమ్

'అర్జున్‌రెడ్డి' హిందీ రీమేక్ 'కబీర్ సింగ్'పై చాలా విమర్శలు వస్తున్నాయి. 'తెలుగు వెర్షనే ఘాటు అనుకుంటే, అంతకుమించిన మొరటుతనంతో హిందీ వెర్షన్ ఉంది. హీరోహీరోయిన్‌ల సీన్‌లు, హీరో బిహేవియర్ విపరీతంగా ఉన్నాయి'' అని అందరి నోటా ఒకటే రివ్యూ! కరెన్సీ నోట్‌ల రివ్యూలు మాత్రం వేరేగా ఉన్నాయి. రిలీజ్ అవగానే ఇరవై కోట్లు.. ముప్పై కోట్లు.. ఇలా వేగంగా వంద కోట్లకు వసూళ్లు దాటాయి. డబ్బొస్తే హిట్ కొట్టినట్లే కానీ, విలువల్ని కాలరాసే సినిమా నైతికంగా బోల్తా పడినట్లే కదా అనే వాదనకు ఎక్కడా పట్టు దొరకడం లేదు. 'చూపును బట్టి విలువ ఉంటుంది. విలువల్ని క్యాచ్ చెయ్యగలిగితే ఎంత చెత్త సినిమాలోనైనా, ఎంత బండ సన్నివేశంలోనైనా ఒక చక్కటి విలువ కనిపిస్తుంది'.. అని తెలుగు, హిందీ వెర్షన్‌లకు దర్శకుడు ఒకరే అయిన సందీప్‌రెడ్డిని అభిమానించేవారు మాటకు మాట అంటున్నారు. 'కబీర్ సింగ్'పై ప్రధానంగా ఉన్న విమర్శ 'మిసాజినిస్ట్'గా ఉందని. అంటే స్త్రీని తక్కువ చేసి తీసిపడేసినట్లుగా! ఈ సినిమాను చూస్తే.. స్త్రీకి సొంత ఆలోచన ఉండదని, మగవాడు ఎంత చెబితే అంత అని; స్త్రీకి వ్యక్తిత్వం ఉండదనీ, మగవాడు ఏం చేసినా తలూపుతుందని; స్త్రీకి స్వాభిమానం ఉండదని, మగవాడు ఛీకొట్టినా అతడి కాళ్ల దగ్గరే పడి ఉంటుందనీ.. స్త్రీలోని ఈ 'లేక పోవడాన్ని' దర్శకుడు.. స్త్రీలో ప్రేమ 'ఉండడం'గా చూపించడం కూడా ఒక మిసాజినిస్టిక్ పోకడేనని స్త్రీలు, కొందరు పురుషులు విమర్శిస్తున్నారు. షాహిద్ కపూర్‌ని కూడా.. 'అతడు ఇలాంటి క్యారెక్టర్ చేయడం ఏంటి?' అని అభిశంసిస్తున్నారు. ''ఆ పాత్రను ఒప్పుకునే ముందు తన తల్లితో కూడా అతడు ఒక మాట చెప్పి ఉండవలసింది. ఆమెకు కనుక చెప్పి ఉంటే ఆ పాత్రన వెయ్యొద్దనే ఆమె తన కొడుక్కి చెప్పి ఉండేవారు'' అని కొందరు అంటున్నారు. అయితే కబీర్ సింగ్ తల్లి నీలిమా అజీమ్ తన కొడుకేనే సమర్థిస్తున్నారు. 'వాడు నాకు చెప్పినా చెప్పక పోయినా.. ఒక పాత్రను పోషించడానికి.. అది ఎలాంటిదైనా.. నేను అభ్యంతరం ఎలా చెప్పగలను? కళాకారుడు పాత్రకు న్యాయం చేయాలని చూస్తాడే గానీ, ఆ పాత్రను సమాజం ఎలా చూస్తుందని ఆలోచించడు కదా' అని అన్నారు. అంతేకాదు, ''హాలీవుడ్‌లో ఇలాంటి పాత్రలు వేసిన వాళ్లు ఆస్కార్ గెలుచుకున్న సందర్భాలు ఎన్ని లేవు?! ఇక సమాజంపై పాత్ర ప్రభావం అంటారా.. రేపొక సైకోపతిక్ సీరియల్ కిల్లర్ సినిమా వస్తుంది. ఆ సినిమా చూసినవారంతా కిల్లర్‌లు అయిపోతారా?'' అని నీలిమా అజీమ్ కూడా ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.

● షాహిద్ కపూర్

ఒక నాన్న

● మీజాన్ తండ్రి జావెద్ జెఫ్రీ

మీజాన్ అనే కొత్త కుర్రాడు బాలీవుడ్ స్క్రీన్‌లపై కనిపించేందుకు సిద్ధంగా ఉన్నాడు. అతడు నటించిన 'మలాల్' (పశ్చాత్తాపం) జూలై 5న విడుదల అవుతోంది. కుర్రాడు కొత్తవాడే కానీ, కుర్రవాడి తండ్రి బాలీవుడ్‌కి పాత మనిషే. సయ్యద్ అహ్మద్ జావెద్ జెఫ్రీ! యాక్టర్, వాయిస్ యాక్టర్, డాన్సర్, కమెడియన్, టీవీ స్టార్.. ఇన్ని ఉన్నాయి అతడి ప్రత్యేకతలు. ఇంతా చేసి జావెద్ వయసు 55 ఏళ్లే. ఇప్పుడు ఆయన తనయుడు మినాజ్ (22) కూడా చిన్న వయసులోనే ఫీల్డ్‌లోకి వచ్చేశాడు. ఇతడు నటిస్తున్న ప్రారంభ చిత్రం 'మలాల్'కు దర్శకత్వం మంగేశ్. నిర్మాతలు సంజయ్‌లీలా భన్సాలి, మరో ఇద్దరు! ఒక విధంగా మినాజ్ జాక్‌పాట్ కొట్టినట్లే. ఇప్పటి వరకు మంగేష్ తీసిన నాలుగు ఆర్ట్ సినిమాల కంటే, అతడికి వచ్చిన అవార్డులు, అవార్డులకు నామినేషన్‌ల సంఖ్యే ఎక్కువ. ఇక సంజయ్ లీలా భన్సాలీ 'భారీ' పనితనం గురించి తెలియందెవరికి! ఈ ఇద్దరి కాంబినేషన్‌లో జెఫ్రీ తనయుడు మినాజ్.. నటుడిగా తండ్రిని మించి ఆదరణ పొందినా ఆశ్చర్యం లేదని జెఫ్రీ అభిమానులు భావిస్తున్నారు. అయితే మినాజ్ మాత్రం తను ఎంత ఎత్తుకు ఎదిగినా నాన్నను మించి పోలేనని ఎమోషనల్‌గా చెబుతున్నాడు. ఈ కుర్రాడు అంటున్న 'ఎదగడం' సినిమాల్లో రాణించడం కాదు.. నిజ జీవితంలో పరిస్థితులను తట్టుకుని నిలబడడం గురించి. ''నాన్న నాకు మంచి జీవితాన్ని ఇచ్చారు. కానీ నాన్న ఎలాంటి జీవితాన్ని అనుభవించారో నాకు తెలుసు. కేవలం ఇంటి ఖర్చులు వెళ్లదీయడం కోసం, నా చదువుకు ఫీజు కట్టడం కోసం నాన్న సినిమా పరిశ్రమ చుట్టూ తిరిగిన రోజులను నేను మర్చిపోలేను'' అన్నాడు. ''నాన్నని నటుడిగా మాత్రమే కాదు, ఒక నైపుణ్యం కలిగిన డాన్సర్ గా కూడా అందరూ రెస్పెక్ట్ చేస్తారు. ఆ రెస్పెక్ట్ నాకూ రావాలంటే నాన్నలా నేనూ కష్టపడాలి'' అని కూడా అన్నాడు. 'శివ' అనే మరాఠీ కుర్రాడు ఒక ఉత్తరాది అమ్మాయితో ప్రేమలో పడే థీమ్.. 'మలాల్'. అందులో శివగా మీజాన్ నటిస్తున్నాడు. మీజాన్ ముంబైలో పుట్టి పెరిగిన యువకుడు కావడంతో మరాఠీ కుర్రాడిగా నటించడం కాస్త కష్టమే. అయితే దర్శకుడు మంగేష్, నిర్మాత భన్సీలాల్.. ఇద్దరూ కలిసి తమకు కావసినట్లుగా అతడిని తీర్చిదిద్దారు.

● మీజాన్

తుల
(సెప్టెంబర్ 23 - అక్టోబర్ 22)

వర్షం రాబోతోందంటే ఎలా గొడుగుతో సిద్ధమై వెళ్తామో, పెద్దగా గాలి రాబోతోందంటే తలుపులూ కిటికీలూ మూసేస్తామో– అంటే రాబోయేదానికి ముందుగానే సిద్ధపడి ఉంటామో– అలా ఈ వారం మీ వృత్తి ఉద్యోగ వ్యాపార కార్యక్రమాల్లో శ్రమ మరికొంత ఎక్కువ ఉండవచ్చుననీ, అవసరమైతే చేసిన పనినే మళ్లీ కూడ చేయవలసి రావచ్చుననీ, ఆ తీరు ఆలోచనతో ఉండండి. కుజ శుక్రుల అననుకూలత కారణంగా ఈ పరిస్థితి రావచ్చు బహుశః. రాకుంటే సంతోషమే కదా!

వ్యాపారాల్లో కందులు మినుములు పెసలు మొదలైన అపరాల వ్యాపారం వీటితోపాటు ధాన్యానికి సంబంధించిన వ్యాపారం లాభసాటిగా ఉండచ్చు. కూరగాయల్లో ఆకుకూరలకి మంచి వ్యాపారం ఉండచ్చు. తక్కువ మోతాదులో కొని ప్రతిరోజూ వ్యాపారం సాగేలా చూసుకోవడం ఉత్తమం తప్ప ఎక్కువ కొని వారంలో ఒకటిరెండు రోజులు మాత్రమే వ్యాపారం చేసుకోవడం తగినంత ఆదాయం వచ్చేసిందిగా– అనుకోవడం సరికాదు ప్రస్తుత దశ ప్రభావం.

బాగా పలుకుబడి ఉన్న వైద్యులతో రాజకీయ నాయకులతో దాదాపుగా మంత్రుల స్థాయిలో ఉన్న వ్యక్తులతో పరిచయాల కోసం కొద్దిగా తాపత్రయపడే అవకాశం కనిపిస్తోంది– పరిచయాలు మంచిదే కాని వాటిని కొనసాగించడం కోసం ఎంతో సమయాన్ని వెచ్చించవలసి వస్తుందేమో గమనించుకుని ఆ ప్రయత్నంలోనికి దిగండి. వాళ్లతో పరిచయం ఆధిక్యం కోసం వెచ్చించే సమయాన్ని వృత్తి వ్యాపారాల్లోనే పెట్టుబడిగా పెడితే అంతకంటే ఎక్కువ ప్రయోజనం ఉండబోతుందనేది యథార్థం.

లౌకిక పరిహారం: మీ పట్టుదల స్వభావానికీ, వెంటవెంటనే పనుల్ని చేసేసుకునే ధోరణికీ ఈ సలహా నచ్చకపోవచ్చుగాని ప్రస్తుత దశ ప్రకారం పరిచయాలు వద్దనేదే మంచి సూచన!

అలౌకిక పరిహారం: వినాయకుని 16 నామాలనీ పఠించుకుంటూ ఉండండి.

ధనుస్సు
(నవంబర్ 22 - డిసెంబర్ 21)

ఒక చిన్న సమస్య చినుకు చినుకు గాలి వానిగా వారి న్యాయస్థానం దాకా గాని వెళ్లి ఉంటే మీకే అనుకూలంగా తీర్పు లభించే అవకాశముంది.

ఎలాగైనా మొత్తానికి గెలవగలిగామనే పట్టుదలా విజయగర్వంతో దానికైన ఖర్చులూ వగైరా... అంటూ మళ్లీ న్యాయస్థానం తలుపుని తట్టి ఆ శత్రువులని మరింతగా ఎండగడదామని భావించకండి. ఈసారి అనుకూలత ఉండకపోవచ్చు సరికదా మనసు మొత్తం దానిమీదే కేంద్రీకరించబడి ఆందోళన మళ్లీ చిగిర్చి పెరిగి పెద్దది కావచ్చు. మనః ప్రశాంతతకి మించిన సంపద మరోటి లేదని గ్రహించుకోండి.

ఎప్పుడో దూరమైపోయి రాకా పోకాలేని బంధువులు మీకు దగ్గరగా శాశ్వత స్థిర నివాసం కోసం వచ్చే అవకాశముంది. మీకు చెప్పలేనంత ధైర్యం వచ్చి అండదండలు ఉన్నట్టుగా అనిపిస్తుంది. వారితో ఉన్న ఆ బాంధవ్యాన్ని జాగ్రత్త చేసుకోండి.

అవలివాళ్లూ మంచివాళ్లే అయిన కారణంగానూ మీకంటే వయసులో పెద్దలే అయ్యుండే కారణంగానూ మీకు మనసుకీ బుద్ధికీ కూడా మంచి సూచనలిచ్చేవారు తప్పక కాగలుగుతారు. బుధుడు సంపూర్ణంగా అనుకూలుడై ఉన్న కారణంగా చిక్కుండదు.

అనారోగ్యమనేది రెండు తీరులు. శారీరకం మానసికం అని. ఈ రెంటిలో మీది మానసిక అనారోగ్యం. దూరభార ప్రదేశంలో ఉండడం కేవలం తలిదండ్రులతోనే ఎక్కువ మాటామంతీ (ఆత్మీయంగా) ఉండడం కారణంగా ఒంటరితనం అనిపించవచ్చు.

ఆ ఆలోచనని విరమించుకున్న పక్షంలో, కనీసం ఆ వైపుగా ప్రయత్నించినట్లయితే తప్పక ఒంటరితనం పోయి తీరుతుంది.

లౌకిక పరిహారం: బాంధవ్యాన్ని కలుపుకోండి.

అలౌకిక పరిహారం: కనకదుర్గాదేవికి అర్చన చేసుకోండి.

కుంభం
(జనవరి 20 - ఫిబ్రవరి 18)

అప్పు తీసుకోవడమనేది ఒకప్పటి రోజుల్లో విచ్చలవిడిగా ఖర్చు చేసి ఇక్కడా అక్కడా అనకుండా వస్తువుల్ని ఖాతాల మీద తెచ్చుకుని వాటిని తీర్చడం కోసం జరుగుతుండేది. ఈరోజుల్లో కుటుంబాభి వృద్ధికోసమే బుణాన్ని చేస్తున్నారనేది నిస్సంశయమైన విషయం. మీరూ అదే పని చేశారు. అయితే తప్పు చేసేప్పుడే ఎదుటివారి మాటల మీదో లేక మీకు మీరుగానో ఫలానా రోజున తప్పక తీరుస్తానని చెప్పి ఉంటారు. దానిని అమలు చేయని కారణంగా మీ మీద బుణదాతల ఒత్తిడి పెరిగే అవకాశముంది. మాట బోలుకాని తీరులో స్పష్టంగా ఫలానా రోజున ఇచ్చేస్తానని చెప్పడానికి ముందే ఓ పది రోజులు వ్యవధిని మీ మీద ఉంచుకుని ఆపై రోజున బుణం తీర్చే రోజుగా చెప్పి అంతకు లోగానే తీర్చేయండి. నమ్మకమే నిజమైన పెట్టుబడి. ధన నిధీ కూడా! నమ్మకాన్ని కోల్పోయినట్లయితే చిల్లిగవ్వ పుట్టదు సరికదా మరొకరి నుండి కూడా తెచ్చుకోగల అవకాశాన్ని కూడా లేకుండా చేస్తారు ఇతరులు.

ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్నిటినీ తప్పక చెల్లించి వేయడం అతిముఖ్యం. వ్యాపారపు పని మధ్యలో ఆగిపోయేలాగానూ అధికారులు మీతో మాట్లాడే ధోరణిలోకి పరిస్థితి వెళ్లిపోవచ్చు. వెంటనే చెల్లించేయండి. వాళ్ల దృష్టిలో మరో తీరు మనిషిగా గుర్తింపు తెచ్చుకోకండి.

ధనాన్ని పోగొట్టుకుంటే తిరిగి సంపాదించుకునే ప్రయత్నం చేయొచ్చు. అలాగే ఆరోగ్యాన్ని ఔషధాలతో ఎంతో కొంత రక్షించుకోగలగవచ్చు. కానీ అతిముఖ్యమైన తిరిగి తెచ్చుకోలేని సమయాన్ని (కాలాన్ని) వ్యర్థం చేసుకుంటే అన్ని విధాల నష్టపోతారు. కాబట్టి చుట్టాలొచ్చిన రెండు నిమిషాలు పలకరించి మీ పని మీద వెళ్లిపోండి తప్ప పనిని చెడగొట్టుకోకండి.

లౌకిక పరిహారం: సమయపాలన పాటించండి. మీ పని ముఖ్యమని గమనించండి.

అలౌకిక పరిహారం: ఆదిత్య హృదయస్తోత్రాన్ని పఠించండి.

వృశ్చికం
(అక్టోబర్ 23 - నవంబర్ 21)

బాధ్యతలని సక్రమంగా నిర్వహించుకోవాలి ఈ వారంలో. ఒక వృత్తిని చేసేవారైతే ముడి పదార్థాలూ కార్మికులూ వంటి అన్నిటినీ ముందుకి ముందే సిద్ధం చేసుకోగలగాలి. అలాగే ఉద్యోగస్థులయితే కచ్చితంగా సమయానికి వెళ్లాలి. అవసరమని పై అధికారి గనక అంటే మరికొంత సమయం కూడా అక్కడే ఉండడానికి సిద్ధపడక తప్పదు. కాబట్టి ముందుకి ముందే ఉద్యోగ సమయం దాటాక అతిముఖ్యమైన పనిని పెట్టుకోవద్దు. అలాంటి పరిస్థితే గనక రాకపోతే ఆనందమే గాని వస్తే ఇబ్బంది కాబట్టి ముందు జాగ్రత్తగా ఉండవలసిందని సూచన అన్నమాట. ఇక వ్యాపారస్థులయితే ఎక్కువసేపు వ్యాపార స్థితిగతులని పరిశీలించుకోక తప్పదు. లెక్కలూ పత్రాలూ వంటివి కూడా సక్రమంగా ఉన్నదీ లేనిదీ చూసుకుని తీరాలి. రవి గురువుల అనుకూలత తక్కువ కావడం వల్ల జాగ్రత్త తప్పనిసరి. అలాగని ఆందోళన, భయం దిగులూ పడాల్సిన అవసరమైతే లేదు.

ఈ పనివల్ల ఇంతలాభం ఇంత ప్రయోజనం ఇంతటి కీర్తిప్రతిష్ఠా అని అనుకోవడం ఎవరికైనా సహజం.ఈ వారంలో అంచనాలూ ప్రణాళికలూ తారుమారయ్యే సందర్భాలు కనిపిస్తున్నాయి కాబట్టి కొద్ది ఆలోచనతో ఉండడం అవసరం. ఆ పరిస్థితికి సిద్ధపడి ఎదుర్కోవడానికి తగినంత మనోధైర్యంతో ఉండడం మంచిది. మీకు ఆప్తులూ బంధువులూ ఇంకా మిత్రులూ కూడా ఉండి ఉండవచ్చుగాని సకాలంలో సహాయ పడడమనేది వాళ్లకి ఈ దశలో సాధ్యపడక పోవచ్చుననే తలంపుతోనే ఉంటూ మీ జాగ్రత్తలతో మీరు ఉండండి. ఇదేదో నిరుత్సాహ పరిచే మాట కానే కాదు. అంతటి ధైర్యంతో భరోసాతో ఉండద్దనీ మీరు కూడా మీ ప్రయత్నాల్లో ఉండవలసిందనీ చెప్పేమాట మాత్రమే. 'ఫలాని వాడు ఇస్తాడు కదా!' అనే ధీమాతో ఉండడంతోపాటు కీడెంచి మేలెంచడం కూడా అవసరమని భావం.

లౌకిక పరిహారం: సక్రమంగా బాధ్యతని నిర్వర్తించుకోవాలి.

అలౌకిక పరిహారం: లలితా సహస్రనామ స్తోత్ర పఠనం మంచిది.

మకరం
(డిసెంబర్ 22 - జనవరి 19)

పూర్ణిమనాటికి వెన్నెలని మిగిలిన రోజుల్లోకి సమానంగా పంచుకుందామనుకుంటే అది ఎలా అసాధ్యమో, అలాగే ప్రస్తుతం ఉన్న ధనాన్ని అలాగే నిల్వ చేసేసుకుందామనుకుంటే అది కూడా అసాధ్యమే ఎవరికైనా. కాబట్టి కొంత పట్టి పట్టి ఖర్చు చేసుకోవలసిందే. ఆదాయం అంతంత మాత్రంగానే ఉండవచ్చు. ఖర్చు మాత్రం ఒక రూపాయి పెరుగుతూనే ఉండచ్చు. కాబట్టి జాగ్రత్త తప్పనిసరి.

ఆరోగ్యమంటే ఏ విధమైన రోగమూ లేకపోవడం, శరీరంలోని అవయవాలన్నింటితోనూ వాటి వాటి పనుల్ని బద్ధకించకుండా చేయించుకోవడమున్నూ. ఏ రోజుకారోజు ఆ ఔషధాన్ని వాడుతూ ఈ రోజుకి ఆరోగ్యం బాగుందని భావించడం ఆరోగ్యం కిందికి రాదు.

ఔషధం వాడకుండా ఉండే తీరులో మీ నడవడికనీ తిండినీ విహారాన్నీ ప్రవర్తననీ కనక మార్చుకున్నట్లయితే మీ ఆరోగ్యం కరతలామలకమే ఔతుంది మీకు. ఒక్కసారి మీరు తలచుకుంటే చాలు సాధించుకోగలరు. తలచుకోవడమే తరువాయి. మీ శరీరం మీ ఆలోగ్యమే కదా! తలచుకోండి. అంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి సిద్ధపడండి!

సంతానం మెలమెల్లగా పెరుగుతున్నారంటే– వయసులో పెంపుదల కాదు– విద్యలో బుద్ధిలో ప్రవర్తనలో లోకజ్ఞానంలో– ఇలా పెరుగుతున్నారంటే ఎంత ఆనందం ఉంటుందో దాన్ని ప్రత్యక్షంగా చూడగలుగుతారు, చూసుకోగలుగుతారు కూడా. మరోచోట చదువుతుండే సంతానానికి కావలసిన ఆహార పదార్థాలని ఇంటినుండే చేసి పంపడం పచ్చళ్లూ పొడులూ చిరుతిండ్లూ...) మంచిది తప్ప కొనుక్కోవలసిందంటూ సొమ్ములనీయడం సరికాదు. చదువూ ఫలితాల గురించి దిగులుపడనవసరం లేదు.

లౌకిక పరిహారం: ఆరోగ్య విషయంలో తగుమాత్రపు జాగ్రత్త తప్పనిసరి.

అలౌకిక పరిహారం: సరస్వతీదేవికి అర్చన చేసుకోండి.

మీనం
(ఫిబ్రవరి 19 - మార్చి 20)

ఆర్థికంగా బలంగా ఉంటారు. సంతానమంతా చక్కని విద్యాభ్యాస, అలాగే ఉద్యోగం, వ్యాపారంలో మంచి స్థితిలో ఉంటారు. నిజానికి ఇది చాలు జీవితానికి. అయితే మరింత ఆశ కలిగి మరో సంస్థని స్థాపించాలనే ఆలోచన రావచ్చు. సంస్థని స్థాపించడమంటే ఏదో ఓ భవనాన్ని కట్టించడమో, కొనడమో కాదు.

ముఖ్యంగా దానివెనుక కుటుంబసభ్యులతో గడిపే సమయాన్ని పూర్తిగానూ లేదా కొంతగానో తగ్గించుకోవడం, ఒకవేళ కుటుంబంతో ఉన్నప్పటికీ కూడా ఆ సంస్థ స్థాపనకు సంబంధించిన ఆలోచనలతోనూ లగువు, బిగువులతోనూ నిండిన బుద్ధితో హృదయాన్ని విప్పి మాట్లాడుకునే దగ్గరితనాన్ని కోల్పోవడం వంటివి రావచ్చు. అన్నింటికీ మించి దేనికోసం ఖర్చు చేయాలన్నా అంతెందుకు? ఇంత అవసరమా? వంటి మాటలు రావడం జరగవచ్చు. ఫలితంగా క

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ శనివారం
29-6-2019

1368 అడుగుల ఎత్తులో ఆటాపాటా

శ్రద్ధాకపూర్, ప్రభాస్

ఆస్ట్రియాలోని 1368 అడుగుల ఎత్తైన ప్రదేశంలో ప్రభాస్, బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ చిందేశారు. వీరి ఆటాపాటా 'సాహో' సినిమా కోసమే. ప్రభాస్, శ్రద్ధ జంటగా 'రన్ రాజా రన్' ఫేమ్ సుజీత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్రమ్ నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలోని ఓ పాటను ఆస్ట్రియాలోని అద్భుతమైన, అందమైన లొకేషన్స్‌లో ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ వైభవి మర్చంట్ నేతృత్వంలో చిత్రీకరించారు. 1368 అడుగుల ఎత్తులో కేబుల్ కార్స్ తీసుకుని సాంగ్ మేకింగ్ చేశారు చిత్రబృందం. అంత ఎత్తులో షూటింగ్ జరుగుతున్నప్పుడు యూనిట్ కంగారుపడకుండా ప్రభాస్ అందర్నీ ప్రోత్సహించారట. ''మాకు ఇంతలా సపోర్ట్ చేసిన చిత్రబృందానికి థ్యాంక్స్. ఈ చిత్రానికి జిబ్రాన్ నేపథ్య సంగీతం ప్రత్యేకంగా నిలవనుంది. ప్రతీ సీన్‌ని ఎలివేట్ చేసే విధంగా వరల్డ్ క్లాస్ క్వాలిటీ రీ రికార్డింగ్ అందిస్తున్నారు జిబ్రాన్. స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న 'సాహో'ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నాం'' అని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: మది.

కమాండో బందోబస్త్

సూర్య

మలయాళ నటుడు మోహన్‌లాల్‌కు బందోబస్త్ ఏర్పాటు చేశారట హీరో సూర్య. కన్‌ఫ్యూజ్ కావొద్దు. ఇదంతా తమిళ సినిమా 'కాప్పాన్' గురించే. 'వీడొక్కడే, బ్రదర్స్' వంటి చిత్రాల తర్వాత సూర్య హీరోగా కేవీ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన తమిళం చిత్రం 'కాప్పాన్'. ఈ చిత్రంలో సాయేషా కథానాయికగా నటించారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించారు. ఈ సినిమాకు తెలుగులో 'బందోబస్త్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రముఖ దర్శకుడు రాజమౌళి శుక్రవారం ఈ టైటిల్‌ని అనౌన్స్ చేశారు. సూర్య, సముద్రఖని ఈ సినిమాలో ఎన్ఎస్‌జీ కమాండోలుగా నటించారు. మోహన్‌లాల్ ప్రధాన మంత్రి పాత్రలో నటించారని తెలిసింది. బొమన్ ఇరానీ, ఆర్య, నాగినీడు, పూర్ణ తదితరులు నటించిన ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టులో విడుదల కానుంది.

రంగంలోకి దిగుతున్నా!

నాగార్జున

ఓ పాతిక కిలోల వంకాయలు. గుడ్లు, బియ్యం.. ఇలా కిరాణా సామాన్లను బిజీబిజీగా కొనుగోలు చేస్తున్నారు నాగార్జున. ఇవన్నీ వాళ్ల ఇంటికోసం కాదు.. త్వరలో ప్రారంభం కానున్న బిగ్‌బాస్ హౌస్‌లోకి. 'బిగ్‌బాస్' సీజన్3కి నాగార్జున హోస్ట్‌గా వ్యవహరించనున్నారని శుక్రవారం అధికారికంగా ప్రకటించింది 'బిగ్‌బాస్' బృందం. 'ఈ సీజన్‌లోకి నేను రంగంలోకి దిగబోతున్నాను' అంటూ నాగార్జున పలికే డైలాగ్ వీడియో ప్రోమోను రిలీజ్ చేశారు. త్వరలోనే ప్రారంభం కానున్న మూడో సీజన్ గురించి స్టార్ మా ప్రతినిధి మాట్లాడుతూ – ''ప్రేక్షకులకు బెస్ట్ ఇవ్వాలన్నదే మా లక్ష్యం. నాగార్జునగారు తోడవ్వడం ఈ సీజన్‌కు కొత్త ఫ్లేవర్ వస్తుందనుకుంటున్నాం'' అన్నారు. ''కొత్త కొత్త విషయాలతో ప్రయోగాలు చేయడం నాకు ఇష్టం. అలాగే టెలివిజన్ కూడా నాకు కొత్తేం కాదు. ఆల్రెడీ 'మీలో ఎవరు కోటీశ్వరుడు' చేసి ఉన్నాను. 'బిగ్‌బాస్' అనేది కొత్త ఎక్స్‌పీరియన్స్. చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది'' అన్నారు నాగార్జున.

అప్పడాలమ్మా అప్పడాలు

హృతిక్‌రోషన్

.... అని రోడ్డుపై అమ్ముతున్నారు బాలీవుడ్ హ్యాండ్‌సమ్ హీరో హృతిక్‌రోషన్. హీరో అప్పడాలు అమ్మాడంటే అది కచ్చితంగా ఏదో సినిమాకే అయ్యుంటుంది. అవును... 'సూపర్ 30' కోసం హృతిక్ అప్పడాలు అమ్మారు. బీహార్‌కు చెందిన గణిత శాస్త్రవేత్త ఆనంద్ కుమార్ జీవితం ఆధారంగా హిందీలో తెరకెక్కిన చిత్రం 'సూపర్ 30'. ఆనంద్ పాత్రలో హృతిక్ నటించారు. వికాస్ బాల్ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమాలోని హృతిక్ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ''ఆనంద్‌కుమార్ జీవితంలో ఇలా అప్పడాలు అమ్మే నాటి పరిస్థితులు ఎంతో ఉద్వేగంతో కూడుకున్నవి. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ఆయన కష్టపడి జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారు'' అని హృతిక్ పేర్కొన్నారు. ఈ సినిమా ఈ ఏడాది జూలై 12న విడుదల కానుంది.

తప్పకోలేదు... తప్పించారు

అమలా పాల్

''నిర్మాణ సంస్థలకు నా నుంచి సరైన మద్దతు లభించదనే నెపంతో నన్ను ఓ సినిమా నుంచి హీరోయిన్‌గా తొలగించారు'' అని వాపోయారు అమలా పాల్. విజయ్ సేతుపతి హీరోగా విజయ్ కృష్ణన్ దర్శకత్వంలో చంద్ర ఆర్ట్స్ పతాకంపై తమిళంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా అమలా పాల్‌ను ఎంపిక చేసుకున్నారు. ఆ తర్వాత ఆమె స్థానంలో హీరోయిన్‌గా మేఘా ఆకాష్‌ను తీసుకున్నారు. అమలా పాల్ భారీ పారితోషికం డిమాండ్ చేయడంవల్లే ఆమెను ఈ సినిమా నుంచి తొలగించారనే వార్తలు ప్రచారంలోకొచ్చాయి. ఈ వివాదం గురించి అమలా పాల్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ''ప్రొడక్షన్ హౌస్‌లకు నా వంతుగా సపోర్ట్ చేస్తున్నానా? లేదా? అనే విషయంలో ఆత్మశోధన చేసుకునే ప్రక్రియలో భాగంగా ఈ పోస్ట్ పెడుతున్నాను. దశాబ్దకాలంగా నేను ఇండస్ట్రీలో కొనసాగుతున్నాను. నా పరిచయస్తులు, నా సహనటీనటులు ఇప్పటివరకు నాపై ఎటువంటి ఆరోపణలు చేయలేదు. నేను నిర్మాణ సంస్థలకు చాలా సపోర్టివ్‌గా ఉంటాను. ఇందకు కొన్ని ఉదాహరణలు చెప్పదలచుకున్నాను. 'భాస్కర్ ఒరు రాస్కెల్' సినిమా ప్రొడ్యూసర్ నాకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని ఇవ్వడంలో విఫలమయ్యారు. కానీ ఆయన ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకుని నా డబ్బులు నాకు ఇచ్చే తీరాలని ఆయన్ను ఒత్తిడి చేయలేదు. అలాగే నేను నటించి రిలీజ్‌కు సిద్ధమైన 'అదో అంద పరవై పోల' షూటింగ్ సమయంలో నాకు ఓ చిన్న గ్రామంలో వసతి ఏర్పాటు చేశారు. కావాలనుకుంటే సిటీలో హోటల్ రూమ్ బుక్ చేయమని నేను అడగొచ్చు. కానీ చిత్రబృందం సమయం, డబ్బులు వృథా కాకూడదని నేను అడ్జస్ట్ అయ్యానే. అంతేకాదు నేను ఇచ్చిన డేట్స్ కన్నా ఇంకా సమయం కేటాయించాల్సి వచ్చింది. పైగా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకూడదని ఈ సినిమా లాస్ట్ డే షూటింగ్ ఖర్చులన్నీ నేనే భరించాను. ఇక 'ఆడై' (తెలుగులో 'ఆమె') సినిమాని సాలరీ కమ్ ప్రాఫిట్ షేర్ బేసిస్ మీద కమిటై చేశాను. కేవలం అడ్వాన్స్ మాత్రమే తీసుకుని ఈసినిమా షూటింగ్‌ను పూర్తి చేశాను. ఇలా నేను చేస్తున్న సినిమాల నిర్మాణ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, నా అవసరాలకు రెండోప్రాధాన్యతను ఇస్తున్నాను. ఇప్పుడు కూడా చంద్ర ఆర్ట్స్ నిర్మాణ సంస్థ తెరకెక్కించనున్న సినిమాలోని నా పాత్ర కోసం నా సొంత ఖర్చులతో కాస్ట్యూమ్స్ కొనడానికి ముంబై వచ్చాను. ఈ సంస్థ ఎప్పుడూ ఆర్థికపరమైన వివాదాల్లో నిలుస్తూనే ఉంటుంది. నేను ఊటీలో ఏవేవో సౌకర్యాలు అడిగానని, తమ నిర్మాణసంస్థకు నేను సరిపోనని చెప్పి నన్ను హీరోయిన్‌గా తొలగించారు. కనీసం ఈ విషయం గురించి నాతో సరైనచర్చలు జరపకుండానే వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ నేను భారీ పారితోషికం డిమాండ్ చేశానని ఆరోపించారు. 'ఆడై' టీజర్ రిలీజ్ తర్వాత నన్ను తప్పించారు. ఇలాంటి నిర్మాణ సంస్థల ఆలోచనా ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉంది'' అని చెప్పుకొచ్చారు అమలాపాల్. ఇంకా చెబుతూ – ''విజయ్ సేతుపతిగారికి నేను పెద్ద అభిమానిని. ఆయనతో వర్క్ చేయాలని ఎప్పటి నుంచో కోరుకుంటున్నాను. ఇప్పుడు ఇలా ఈ అవకాశం చేజారింది. చంద్ర ప్రొడక్షన్స్ వల్ల ఇండస్ట్రీలో వత్తిపరంగా నా నడత గురించి వినిపిస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకే నేను ఈ వివరణ ఇవ్వాల్సి వచ్చింది'' అని పేర్కొన్నారు అమలా పాల్.

పక్కా ప్లానింగ్!

ఇటు సౌత్ అటు నార్త్‌ని బ్యాలెన్స్ చేసుకుంటున్నారు తమన్నా. ఇక్కడ సినిమాలు కమిట్ అవుతూ అక్కడి సినిమాలకు కూడా డేట్స్ ఇస్తూ పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో వెళుతున్నారు. ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'ఖామోషి' చిత్రంలో కనిపించిన తమన్నా ఇప్పుడు బాలీవుడ్‌లో మరో చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని టాక్. విలక్షణ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'బోలె చూడియా'లో తమన్నా నాయికగా నటించనున్నారట. ఈ సినిమాతో నవాజుద్దీన్ సిద్ధిఖీ సోదరుడు షమాస్ నవాబ్ సిద్ధిఖీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రొమాంటిక్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాలో తొలుత మౌనీ రాయ్‌ను కథానాయికగా ఎంపిక చేశారు. అయితే ఆమె ఈ చిత్రం నుంచి తప్పుకోవడంతో ఆ అవకాశం తమన్నాకి దక్కింది. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న ఒక సమస్యపై ఈ చిత్రకథ ఉంటుందట. కాగా, ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే 'రాజుగారి గది 3' నుంచి తమన్నా తప్పుకున్నారని ఫిల్మ్ నగర్ టాక్. 'సైరా'లో ఆమె ఓ కీలక పాత్ర చేసిన విషయం తెలిసిందే. తమిళంలో సుందర్ .సి దర్శకత్వంలో ఓ సినిమా, 'ఆనందో బ్రహ్మ' తమిళ రీమేక్‌లో నటిస్తున్నారు.

తాగిన మైకంలో...

విజయ్, మమత, రిషీ

విజయ్, మమత, రిషీ, బేబీ సుహాన, సతీష్, లడ్డు, తేజశ్విని ముఖ్య పాత్రల్లో రాజా విక్రమ నరేంద్ర తెరకెక్కించిన చిత్రం 'అమృత నిలయం'. ఆర్.పి. సమర్పణలో రామ మోహన్ నాగుల, ప్రవీణ్ కుమార్ నిర్మించిన ఈ సినిమా పాటలను విడుదల చేశారు. రాజా విక్రమ నరేంద్ర మాట్లాడుతూ– ''తాగిన మైకంలో యువత చేసే పొరపాట్ల వల్ల చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అలాంటి కుటుంబాల్లోని ఓ అంధుడి జీవితం ఆధారంగా ఈ సినిమా నిర్మించాం. మా సినిమా ద్వారా మంచి సందేశం ఇస్తున్నాం. 'అపరాజిత సేవా సమితి'లోని అనాథ బాలికల చేత ఫస్ట్ లుక్, ఆడియో విడుదల చేయించడం హ్యాపీగా ఉంది'' అన్నారు. ''ప్రధాన కథ అనాథగా మారిన అంధుడి జీవితం చుట్టూ తిరుగుతుంది. 'అపరాజిత సేవా సమితి'లోని అనాథ పిల్లలకు కావాల్సిన సదుపాయాలు కల్పించాం. మా బ్యానర్ నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇకపైనా చేస్తాం'' అన్నారు రామమోహన్ నాగుల, ప్రవీణ్ కుమార్.

రొమాంటిక్ థ్రిల్లర్

'రాజ్ సూరియన్, ఆకర్షిక, నస్రీన్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కిన చిత్రం 'నా పేరు రాజా'. అశ్విన్ కృష్ణ దర్శకత్వంలో తెలుగు, కన్నడ భాషల్లో రాజ్ సూరియన్, ప్రభాకర్ రెడ్డి, కిరణ్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. దర్శక-నిర్మాతలు మాట్లాడుతూ– ''యాక్షన్, రొమాంటిక్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రమిది. రాజ్ సూరియన్ మూడు పాత్రల్లో నటించారు. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో రాజీ పడలేదు. ఎల్విన్ జాషువా మంచి సంగీతం అందించారు. రామ్‌గోపాల్ వర్మ లాంటి గొప్ప దర్శకుడి సినిమాలకు చేసిన వెంకట్ సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణ. త్వరలో పాటలు, సినిమాను విడుదల చేస్తాం'' అన్నారు.

ఆకర్షిక, రాజ్

ఆర్మీ చీఫ్‌గా విక్కీ

విక్కీ కౌశల్

'ఉరి' (2019) సినిమా విక్కీ కౌశల్‌కు బాలీవుడ్‌లో కావల్సినంత బ్రేక్‌నిచ్చింది. ఆ తర్వాత 'సర్దార్ ఉదమ్ సింగ్, భూత్: ది హాంటెడ్ షిప్' సినిమాలు ప్రకటించారు విక్కీ. తాజాగా మరో కొత్తచిత్రాన్ని కూడా ఓకే చేశారు. మాజీ మిలటరీ ఆర్మీ స్టాఫ్ చీఫ్ శ్యామ్ మానేక్షా జీవితం ఆధారంగా మేఘన్ గుల్జార్ రూపొందించనున్న సినిమాలో టైటిల్ రోల్ చేయనున్నారు. ''దేశ ప్రథమ ఫీల్డ్ మార్షల్ శ్యామ్ జీవితాన్ని స్క్రీన్ మీద ఆవిష్కరించబోతున్నందుకు గౌరవంగా, గర్వంగా ఫీలవుతున్నాను'' అన్నారు విక్కీ.

సాక్షి స్పోర్ట్స్
శనివారం
29-6-2019

పుల్లెల గోపీచంద్‌కు ఐఐటీ కాన్పూర్ గౌరవ డాక్టరేట్

భారత బ్యాడ్మింటన్ జట్టు చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఐఐటీ కాన్పూర్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. శుక్రవారం విద్యా సంస్థ 52వ స్నాతకోత్సవంలో... గోపీకి ఇస్రో పూర్వ చైర్మన్, ఐఐటీ కాన్పూర్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ అయిన ప్రొఫెసర్ కె.రాధాకృష్ణన్ రజత ఫలకం అందివ్వగా, ఐఐటీ డైరెక్టర్ ప్రొ. అభయ్ కరన్‌దికర్ డాక్టరేట్ ధ్రువపత్రాన్ని ప్రదానం చేశారు.

కోరి గౌఫ్... రికార్డు పుస్తకాల్లోకి

వింబుల్డన్ టోర్నీకి అర్హత పొందిన పిన్న వయస్కురాలిగా ఘనత

లండన్: అమెరికా టీనేజ్ సంచలనం కోరి గౌఫ్ ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో కొత్త రికార్డు సృష్టించింది. ఓపెన్ శకంలో (1968 నుంచి) మెయిన్ 'డ్రా'కు అర్హత పొందిన అతి పిన్న వయస్కురాలిగా (15 ఏళ్ల 122 రోజులు) ఆమె చరిత్ర సృష్టించింది. క్వాలిఫయింగ్ చివరి రౌండ్ మ్యాచ్‌లో కోరి గౌఫ్ 6-1, 6-1తో 19వ సీడ్ గ్రీట్ మినెన్ (బెల్జియం)పై విజయం సాధించింది. మెయిన్ 'డ్రా' తొలి రౌండ్‌లో అమెరికా దిగ్గజం వీనస్ విలియమ్స్‌తో కోరి గౌఫ్ తలపడుతుంది. 2009 వింబుల్డన్‌లో బ్రిటన్‌కు చెందిన లారా రాబ్సన్ 15 ఏళ్ల వయసులో మెయిన్ 'డ్రా'లో ఆడింది. అయితే లారా రాబ్సన్‌కు టోర్నీ నిర్వాహకులు నేరుగా మెయిన్ 'డ్రా'లో ఆడేందుకు వైల్డ్ కార్డు ఇచ్చారు.

ప్రజ్నేశ్ ప్రత్యర్థి రావ్‌నిచ్

లండన్: భారత టెన్నిస్ నంబర్‌వన్ సింగిల్స్ ప్లేయర్ ప్రజ్నేశ్ గుణేశ్వరన్‌కు వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో క్లిష్టమైన 'డ్రా' ఎదురైంది. సోమవారం మొదలయ్యే ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 17వ ర్యాంకర్, 2016 రన్నరప్ మిలోస్ రావ్‌నిచ్ (కెనడా)తో ప్రజ్నేశ్ ఆడతాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్ మెయిన్ 'డ్రా'లో తొలిసారి ఆడిన ప్రజ్నేశ్ మొదటి రౌండ్‌లోనే వెనుదిరిగాడు. డబుల్స్ విభాగంలో భారత్ నుంచి దివిజ్ శరణ్, రోహన్ బోపన్న, లియాండర్ పేస్, జీవన్ నెడుంజెళియన్, పురవ్ రాజా బరిలో ఉన్నారు.

ఒకే పార్శ్వంలో ఫెడరర్, నాదల్

పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), మూడో సీడ్ నాదల్ (స్పెయిన్) ఒకే పార్శ్వంలో ఉన్నారు. ఫలితంగా అంతా సజావుగా సాగితే వీరిద్దరు సెమీఫైనల్లోనే తలపడతారు. మరో పార్శ్వంలో టాప్ సీడ్ జొకోవిచ్ (సెర్బియా) ఉన్నాడు. తొలి రౌండ్‌లో లాయిడ్ (దక్షిణాఫ్రికా)తో ఫెడరర్; సుగిటా (జపాన్)తో నాదల్; కోల్‌ష్రైబర్ (జర్మనీ)తో జొకోవిచ్ ఆడతారు.

లంకను ముంచిన దక్షిణాఫ్రికా!

ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు రెండో విజయం దక్కింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన ఆ జట్టు సెమీస్ రేసు నుంచి నిష్క్రమించిన తర్వాత మరో గెలుపును తమ ఖాతాలో వేసుకుంది. సమష్టి ప్రదర్శనతో శ్రీలంకను చిత్తు చేసి కొంత సాంత్వన పొందింది. పనిలో పనిగా సఫారీలు తమ విజయంతో లంక సెమీస్ అవకాశాలను దెబ్బకొట్టారు. గత మ్యాచ్‌లో స్ఫూర్తిదాయక ప్రదర్శనతో ఇంగ్లండ్‌ను ఓడించి ఆశలు రేపిన ద్వీప దేశం పేలవ బ్యాటింగ్‌తో తలవంచింది. 200 పరుగులు చేయడానికే చెమటోడ్చిన టీమ్ తమకు లభించిన అవకాశాన్ని స్వయంకృతంతో చేజార్చుకుంది. ఫలితంగా మాజీ చాంపియన్‌కు మెగా టోర్నీలో సెమీస్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతం 6 పాయింట్లతో 7వ స్థానంలో ఉన్న శ్రీలంక సెమీస్ చేరాలంటే తమ చివరి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్ (జూలై 1న), భారత్ (జూలై 6న)లపై తప్పనిసరిగా గెలవడంతోపాటు పాక్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్ జట్లు ఆడే మిగతా మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాలి.

ఎట్టకేలకు సఫారీలకు మరో విజయం

9 వికెట్లతో శ్రీలంక చిత్తు • ఆమ్లా, డు ప్లెసిస్ అర్ధసెంచరీలు

బౌలింగ్‌లో రాణించిన ప్రిటోరియస్, క్రిస్ మోరిస్

చెస్టర్ లీ స్ట్రీట్: బౌలింగ్‌లో చక్కటి ప్రదర్శనకు తోడు ఇద్దరు సీనియర్ల బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు వరల్డ్ కప్‌లో రెండో విజయాన్ని అందించాయి. శుక్రవారం ఇక్కడి రివర్‌సైడ్ గ్రౌండ్‌లో జరిగిన పోరులో దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లంక 49.3 ఓవర్లలో 203 పరుగులకే కుప్పకూలింది. అవిష్క ఫెర్నాండో (29 బంతుల్లో 30; 4 ఫోర్లు), కుశాల్ పెరీరా (34 బంతుల్లో 30; 4 ఫోర్లు) టాప్ స్కోరర్లుగా నిలిచారు. అనంతరం దక్షిణాఫ్రికా 37.2 ఓవర్లలో వికెట్ నష్టానికి 206 పరుగులు చేసింది. కెప్టెన్ డు ప్లెసిస్ (103 బంతుల్లో 96 నాటౌట్; 10 ఫోర్లు, 1 సిక్స్), హషీం ఆమ్లా (105 బంతుల్లో 80 నాటౌట్; 5 ఫోర్లు) చక్కటి భాగస్వామ్యంతో జట్టును గెలిపించారు. వీరిద్దరు రెండో వికెట్‌కు అభేద్యంగా 175 పరుగులు జోడించడం విశేషం.

30 దాటలేదు...

శ్రీలంక ఇన్నింగ్స్‌లో ఎనిమిది మంది బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోర్లు చేశారు. కానీ ఒక్కరు కూడా 30 పరుగులు దాటలేకపోయారు. ఇదీ ఆ జట్టు బ్యాటింగ్ పరిస్థితి! ఇన్నింగ్స్ తొలి బంతికే కెప్టెన్ కరుణరత్నే (0)ను ఔట్ చేసి రబడ దక్షిణాఫ్రికాకు అద్భుత ఆరంభాన్ని ఇచ్చాడు. ఈ దశలో కుశాల్, ఫెర్నాండో ఎదురుదాడికి దిగి కొన్ని చూడచక్కటి షాట్లు ఆడారు. వీరిద్దరి భాగస్వామ్యమే లంక ఇన్నింగ్స్‌లో చెప్పుకోదగ్గ అంశం. ఈ జోడి రెండో వికెట్‌కు 58 బంతుల్లోనే 67 పరుగులు జోడించింది. అయితే తన వరుస ఓవర్లలో వీరిద్దరిని ఔట్ చేసి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' ప్రిటోరియస్ దెబ్బ కొట్టాడు. ఫెర్నాండో మిడాఫ్‌లో క్యాచ్ ఇవ్వగా... కుశాల్ బంతిని వికెట్లపైకి ఆడుకున్నాడు. ఐదు పరుగుల వ్యవధిలో వీరు వెనుదిరిగిన తర్వాత లంక బ్యాటింగ్ మరింత పేలవంగా సాగింది. మాథ్యూస్ (29 బంతుల్లో 11; ఫోర్) విఫలమవగా... సఫారీ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేని కుశాల్ మెండిస్ (51 బంతుల్లో 23; 2 ఫోర్లు), ధనంజయ డి సిల్వా (41 బంతుల్లో 24; 2 ఫోర్లు), జీవన్ మెండిస్ (46 బంతుల్లో 18; ఫోర్, సిక్స్) పెద్ద సంఖ్యలో బంతులు వృథా చేశారు. ఒక దశలో 58 బంతుల పాటు లంక ఒక్క ఫోర్ కూడా కొట్టలేక పోయింది. చివర్లో చెలరేగగలడని భావించిన తిసారా పెరీరా (25 బంతుల్లో 21) ప్రభావం చూపలేకపోవడంతో శ్రీలంక తక్కువ స్కోరుకే పరిమితమైంది.

భారీ భాగస్వామ్యం...

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సఫారీ ఓపెనర్లు డి కాక్ (15), ఆమ్లా వేగంగా ఇన్నింగ్స్ ప్రారంభించారు. మలింగ లయ తప్పడంతో అతని తొలి 2 ఓవర్లలో 4 ఫోర్లతో 19 పరుగులు రాబట్టారు. మలింగ అద్భుత యార్కర్‌తో డి కాక్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో దక్షిణాఫ్రికా తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత మాత్రం లంకకు మళ్లీ ఎలాంటి అవకాశం దక్కలేదు. ఆమ్లా, డు ప్లెసిస్ చక్కటి సమన్వయంతో ప్రశాంతంగా పరుగులు తీస్తూ జట్టును గెలుపు దిశగా నడిపించారు. ఈ జోడీని విడదీసేందుకు లంక బౌలర్లు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఈ క్రమంలో ఆమ్లా 56 బంతుల్లో, డు ప్లెసిస్ 70 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. 68 పరుగుల వద్ద ఆమ్లాను అంపైర్ ఎల్బీగా ప్రకటించినా దక్షిణాఫ్రికా సమీక్ష కోరి సానుకూల ఫలితం పొందింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడి ఆమ్లా, ప్లెసిస్ మిగతా పనిని పూర్తిచేశారు.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	నె.ర.రే.	పా
ఆస్ట్రేలియా	7	6	1	0	0.906	12
భారత్	6	5	0	1	1.160	11
న్యూజిలాండ్	7	5	1	1	1.028	11
ఇంగ్లండ్	7	4	3	0	1.051	8
బంగ్లాదేశ్	7	3	3	1	-0.133	7
పాకిస్తాన్	7	3	3	1	-0.976	7
శ్రీలంక	7	2	3	2	-1.186	6
దక్షిణాఫ్రికా	8	2	5	1	-0.080	5
వెస్టిండీస్	7	1	5	1	-0.320	3
అఫ్గానిస్తాన్	7	0	7	0	-1.634	0

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు, నె.ర.రే-నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు

ప్రిటోరియస్

తేనెటీగల దాడి నుంచి తప్పించుకునేందుకు మైదానంలో అంపైర్లు, ఆటగాళ్లు ఇలా...

స్కోరు వివరాలు

శ్రీలంక ఇన్నింగ్స్: కరుణరత్నే (సి) డు ప్లెసిస్ (బి) రబడ 0; కుశాల్ పెరీరా (బి) ప్రిటోరియస్ 30; ఫెర్నాండో (సి) డు ప్లెసిస్ (బి) ప్రిటోరియస్ 30; కుశాల్ మెండిస్ (సి) మోరిస్ (బి) ప్రిటోరియస్ 23; మాథ్యూస్ (బి) మోరిస్ 11; ధనంజయ డి సిల్వా (బి) డుమిని 24; జీవన్ మెండిస్ (సి) ప్రిటోరియస్ (బి) మోరిస్ 18; తిసారా పెరీరా (సి) రబడ (బి) ఫెలుక్‌వాయో 21; ఉడాన (సి అండ్ బి) రబడ 17; లక్మల్ (నాటౌట్) 5; మలింగ (సి) డు ప్లెసిస్ (బి) మోరిస్ 4; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (49.3 ఓవర్లలో ఆలౌట్) 203.**

వికెట్ల పతనం: 1-0, 2-67, 3-72, 4-100, 5-111, 6-135, 7-163, 8-184, 9-197, 10-203. **బౌలింగ్:** రబడ 10-2-36-2, మోరిస్ 9.3-0-46-3, ప్రిటోరియస్ 10-2-25-3, ఫెలుక్‌వాయో 8-0-38-1, తాహిర్ 10-0-36-0, డుమిని 2-0-15-1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డి కాక్ (బి) మలింగ 15; ఆమ్లా (నాటౌట్) 80; డు ప్లెసిస్ (నాటౌట్) 96; ఎక్స్‌ట్రాలు 15; **మొత్తం (37.2 ఓవర్లలో వికెట్ నష్టానికి) 206.**

వికెట్ల పతనం: 1-31. బౌలింగ్: మలింగ 10-1-47-1, ధనంజయ 4-0-18-0, లక్మల్ 6-0-47-0, తిసారా పెరీరా 5.2-1-28-0, జీవన్ మెండిస్ 7-0-36-0, ఉడాన 5-0-29-0.

ఆసీస్‌తో కివీస్ అమీతుమీ

సాయంత్రం గం.6 నుంచి స్టార్ స్పోర్ట్స్-3లో ప్రత్యక్ష ప్రసారం

విలియమ్సన్

లండన్: ప్రపంచ కప్‌లో ఇప్పటికే సెమీస్ చేరిన ఆస్ట్రేలియా... అందుకు మరొక్క విజయం దూరంలో ఉన్న న్యూజిలాండ్ శనివారం ఇక్కడ తలపడనున్నాయి. మ్యాచ్ మ్యాచ్‌కు దుర్బేధ్యంగా మారుతూ అన్ని రంగాల్లో చెలరేగి ఆడుతున్న ఆసీస్‌ను అడ్డుకోవడం కివీస్‌కు సవాలే. బ్యాటింగ్‌లో ఓపెనర్లు కెప్టెన్ ఫించ్, వార్నర్, బౌలింగ్‌లో స్టార్క్, కమిన్స్ కంగారూలను ముందుండి నడిపిస్తున్నారు. ఎడం చేతి వాటం పేసర్ బెహ్రెన్‌డార్ఫ్ గత మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై విరుచుకుపడిన తీరు చూస్తే ఆ జట్టు బౌలింగ్ ఎంత భీకరంగా ఉందో తెలుస్తోంది. మోస్తరుగా ఆడుతున్న స్టీవ్ స్మిత్, ఉస్మాన్ ఖాజా కూడా బ్యాట్ ఝుళిపిస్తే ఆసీస్‌ను ఆపడం ఎవరి తరం కాదు. న్యూజిలాండ్‌కు ఓపెనర్ల పేలవ ఫామ్ పెద్ద సమస్యగా మారింది. విధ్వంసకరంగా ఆడగల గప్టిల్, మున్రో కనీసం పది ఓవర్లైనా నిలవడం లేదు. వీరిద్దరూ టోర్నీలో ఇప్పటివరకు ఒక్కో అర్ధ శతకం మాత్రమే చేశారు. అద్భుత ఫామ్‌తో గట్టెక్కిస్తున్న కెప్టెన్ విలియమ్సన్... పాక్‌తో మ్యాచ్‌లో సాధారణ స్కోరుకు పరిమితం కావడం ఓటమికి కారణమైంది. రాస్ టేలర్, లాథమ్ మరిన్ని పరుగులు సాధించాల్సి ఉంది. బౌల్ట్, హెన్రీ, ఫెర్గూసన్ రూపంలో నాణ్యమైన పేసర్లు ఉండటంతో బౌలింగ్‌లో కివీస్‌కు బెంగలేదు. ఆల్‌రౌండర్లు నీషమ్, గ్రాండ్‌హోమ్, స్పిన్నర్ సాన్‌ట్నర్ జట్టును కష్టాల నుంచి బయట పడేస్తున్నారు. అయితే, బ్యాటింగ్‌లో అంచనాలకు మించి రాణిస్తేనే జట్టు ఆసీస్‌కు పోటీ ఇవ్వగలదు.

ముఖాముఖి రికార్డు : రెండు జట్ల మధ్య ఇప్పటివరకు 136 మ్యాచ్‌లు జరగ్గా 90 మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, 39 మ్యాచ్‌ల్లో న్యూజిలాండ్ నెగ్గాయి. ఏడింట్లో ఫలితం తేలలేదు. ప్రపంచ కప్‌లో 10 మ్యాచ్‌ల్లో తలపడగా ఏడింట్లో ఆసీస్, మూడు మ్యాచ్‌ల్లో కివీస్ గెలుపొందాయి.

గెలుపు... రన్‌రేట్ రెండూ కీలకమే!

- అఫ్గాన్‌తో నేడు పాకిస్తాన్ మ్యాచ్
- మధ్యాహ్నం 3 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

లీడ్స్: కనుచూపు మేరలో మిణుకుమిణుకుమంటున్న ప్రపంచ కప్ సెమీఫైనల్ బెర్తును అందుకునే ఆలోచనలో ఉన్న మాజీ చాంపియన్ పాకిస్తాన్... శనివారం పసికూన అఫ్గానిస్తాన్‌తో తలపడనుంది. తాము విజేతగా నిలిచిన 1992 కప్ తరహాలోనే పరిస్థితులు కలిసొస్తున్నందున ముమ్ముందు సమీకరణాలు అనుకూలించాలంటే ఈ మ్యాచ్‌లో ఆ జట్టు నెట్ రన్‌రేట్‌ను మెరుగుపర్చుకుంటూ గెలవాల్సి ఉంటుంది. నిలకడగా ఆడే వన్‌డౌన్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజమ్‌కు హారిస్ సొహైల్ తోడవడంతో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి ఊపులోకొచ్చింది సర్ఫరాజ్ బృందం. ప్రత్యర్థి ఇప్పటికే పూర్తిగా పోరాటం చాలించిన నేపథ్యంలో పాక్ పని కాసింత తేలికే కానుంది. యువ పేసర్ షాహీన్ అఫ్రిది కివీస్‌పై మూడు వికెట్లతో చెలరేగడం జట్టు బౌలింగ్ వాడిని పెంచింది. కనీసం ఒకటి రెండైనా సంచలనాలు సృష్టిస్తుందని అంచనాలున్న అఫ్గాన్... కప్‌లో ఆ స్థాయి ప్రదర్శనే కనబర్చలేదు. దీంతో భారత్‌తో మినహా మరే మ్యాచ్‌లోనూ ప్రతిఘటన చూపలేకపోయింది. ముజీబ్ ఫర్వాలేకున్నా మిస్టరీ స్పిన్నర్ రషీద్ ఖాన్ బ్యాట్స్‌మెన్‌ను అంతగా ఇబ్బంది పెట్టలేకపోతున్నాడు. బ్యాటింగ్‌లో కెప్టెన్ గుల్బదిన్ నైబ్ నిరాశ పరుస్తున్నాడు. ఆమిర్, రియాజ్, అఫ్రిది పేస్ త్రయాన్ని ఎదుర్కొంటూ ఆల్‌రౌండర్లు నబీ, రహ్మత్ షా రాణిస్తేనే జట్టుకు గెలుపు అవకాశాలుంటాయి. అయితే, ప్రపంచ కప్ సన్నాహక మ్యాచ్‌లో అఫ్గాన్... పాక్‌కు షాకిచ్చింది. మళ్లీ అలాంటి సంచలనం ఏమైనా నమోదవుతుందేమో చూడాలి.

ముఖాముఖి రికార్డు

ఇరు జట్ల మధ్య ఇప్పటివరకు మూడు వన్డేలు జరగ్గా అన్నింట్లోనూ పాకిస్తానే గెలిచింది. ప్రపంచ కప్‌లో తలపడటం మాత్రం ఇదే మొదటిసారి.

బ్లూ+ఆరెంజ్

ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో కొత్త జెర్సీతో బరిలోకి భారత్

బర్మింగ్‌హామ్: ప్రపంచ కప్‌లో ఆదివారం ఇంగ్లండ్‌తో జరిగే పోరులో భారత జట్టు ధరించే 'అవే' జెర్సీని శుక్రవారం బీసీసీఐ విడుదల చేసింది. ముందు భాగంలో ముదురు నీలం రంగు... భుజాలు, వెనక భాగం పూర్తిగా నారింజ రంగుతో కనిపించేలా ఈ జెర్సీని 'నైకీ' సంస్థ డిజైన్ చేసింది. కొన్నాళ్ల క్రితం భారత్ ఉపయోగించిన ప్రాక్టీస్ డ్రెస్ పోలికలు ఇందులో కనిపిస్తున్నాయి. రేపు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఆతిథ్య ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ కొత్త జెర్సీతో బరిలోకి దిగుతుంది. ఫుట్‌బాల్ తరహాలో హోం, అవే మ్యాచ్‌లకు వేర్వేరు జెర్సీలను వేసుకునే సంప్రదాయాన్ని ఐసీసీ తొలిసారిగా ఈ ప్రపంచ కప్‌లో ప్రవేశపెట్టింది. భారత్, ఇంగ్లండ్ రెండు జట్లూ నీలి రంగునే వాడుతుండటంతో వాటి మధ్య తేడా చూపించేందుకు టీమిండియా ఆటగాళ్లు నారింజ రంగు జెర్సీని వేసుకోబోతున్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 'హోమ్' టీమ్ కాగా, భారత్‌ను 'అవే' జట్టుగా నిర్ధారించారు.

రంగు మార్చడం అవసరమా..!

ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లు చూసిన తర్వాత సగటు క్రికెట్ అభిమానికి వేర్వేరు జట్ల జెర్సీలు మనసులో ముద్రించుకుపోయే ఉంటాయి. భారత్, ఇంగ్లండ్ టీమ్ రంగులు పేరుకు 'బ్లూ' అయినా వీటి మధ్య ఎంతో తేడా ఉంది. అది స్పష్టంగా కనిపిస్తోంది కూడా. పైగా ఫుట్‌బాల్ తరహాలో ఆట గాళ్ల మధ్య గందరగోళానికి కారణమయ్యే 'కలర్ క్లాషెస్' క్రికెట్‌లో కనిపించదు. ఫుట్‌బాల్‌లో 22 మంది ఒకేసారి మైదానంలో ఉండటంతో పాటు సహచరుడికి పాస్‌లు అందించడం అతి కీలకమైన అంశం. కాబట్టి ఇబ్బంది లేకుండా పూర్తిగా భిన్నమైన రంగు జెర్సీలను ఆట గాళ్లు ధరిస్తారు. క్రికెట్‌లో ఇద్దరు బ్యాట్స్‌మెన్ కూడా పిచ్ వదిలి రారు. ఎదురుగా కనిపించే సహచరుడితో సమన్వయం ఉంటే సరిపోతుంది. ఫీల్డింగ్ జట్టు దృష్టి కూడా ఇద్దరు బ్యాట్స్‌మెన్‌పైనే ఉంటుంది తప్ప ఇతర ఆటగాళ్లతో గందరగోళానికి తావు లేదు. మొత్తంగా ఈ జెర్సీ రంగు మార్పు వ్యవహారం పటాటోపం, హంగామా కోసం చేసినట్లనిపిస్తుంది. ఏదో ఒక సాకుతో కాస్త ఆకర్షణ తెచ్చే ప్రయత్నం చేయడం తప్ప వాస్తవంగా చూస్తే ఈ మార్పుకు ఎలాంటి అర్థం లేదు.

బ్రాత్‌వైట్‌కు జరిమానా

మాంచెస్టర్: వెస్టిండీస్ ప్లేయర్ కార్లోస్ బ్రాత్‌వైట్ మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత పడింది. గురువారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రాత్‌వైట్ ఐసీసీ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.8ను ఉల్లంఘిస్తూ అంపైర్‌తో దురుసుగా ప్రవర్తించాడు. దీంతో మ్యాచ్ రిఫరీ క్రిస్ బ్రాడ్ అతని ఫీజులో 15 శాతం కోత విధించారు. దీంతో పాటు అతనికి ఒక డీమెరిట్ పాయింట్‌ను ఇచ్చారు. దీంతో ప్రస్తుతం అతని ఖాతాలో రెండు డీమెరిట్ పాయింట్లు చేరాయి. 42వ ఓవర్లో బ్రాత్‌వైట్ వేసిన బంతిని అంపైర్ ఇల్లింగ్‌వర్త్ వైడ్‌గా ప్రకటించడంతో అతను దురుసుగా తన అసహనాన్ని వ్యక్తం చేశాడు.

'మేం గెలవడం వారికి ఇష్టం లేదు'

లండన్: ఆస్ట్రేలియా చేతిలో ఓటమి అనంతరం ఇంగ్లండ్ జట్టు తమ దేశానికే చెందిన మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలను ఎదుర్కొంటుంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో సారథి మోర్గాన్ భయపడ్డాడని కెవిన్ పీటర్సన్ చురకలంటించగా.. వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని మాజీ సారథి మైకేల్ వాన్ కామెంట్ చేశాడు. దీంతో 'కొంతమందికి ఇంగ్లండ్ గెలవడం ఇష్టం లేదు. ఎప్పుడెప్పుడు ఓడిపోతుందా.. అంటూ జట్టుపై విమర్శలు చేయడానికి ఎదురుచూస్తున్నారు' అని ఓపెనర్ బెయిర్‌స్టో స్పందించాడు. దీనిపై ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించిన మైకేల్ వాన్.. 'బెయిర్ స్టోవి తప్పుడు ఆరోపణలు. ఇంతకుముందెన్నడూ లేనంత మద్దతు ప్రస్తుతం ఇంగ్లండ్‌కు లభిస్తుంది. అయితే నువ్వు, మీ జట్టు నిరాశ పరుస్తున్నారు. రెండు మ్యాచ్‌లు గెలిచి సెమీస్‌కు వెళ్లండి చాలు' అని అన్నారు. బెయిర్‌స్టో వ్యాఖ్యలు దారుణమైనవి అని, ఇంగ్లండ్ ఓడిపోవాలని ఎవరూ అనుకోవడంలేదని అలా మాట్లాడటం భావ్యం కాదని పేర్కొన్నారు.

ఇదిగో చూడండి.... నేను నాటౌట్!

ట్విట్టర్‌లో రోహిత్ శర్మ అసంతృప్తి

మాంచెస్టర్: వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో తనను ఔట్‌గా ప్రకటించిన థర్డ్ అంపైర్ నిర్ణయంపై భారత ఓపెనర్ రోహిత్ శర్మ ట్విట్టర్‌లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. తన ఔట్‌కు సంబంధించిన ఫొటోను శుక్రవారం పోస్ట్ చేశాడు. ఈ ఫొటోలో బ్యాట్‌కు బంతి తగల్లేదని... బంతి రోహిత్ కుడివైపు ప్యాడ్‌కు తగిలిందని స్పష్టంగా కనిపిస్తోంది. కీమర్ రోచ్ వేసిన ఆరో ఓవర్ చివరి బంతి రోహిత్ బ్యాట్, ప్యాడ్ మధ్య నుంచి కీపర్ పై హోప్ చేతుల్లోకి వెళ్లింది. వెంటనే విండీస్ జట్టు అప్పీల్ చేసింది. మొదట ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ నాటౌట్‌గా ప్రకటించారు. దాంతో వెస్టిండీస్ రివ్యూకి వెళ్లింది. సమీక్షలో థర్డ్ అంపైర్ మైకెల్ గోవ్... ఔట్‌గా ప్రకటించారు. దీనిపై రోహిత్ మైదానంలోనే అసంతృప్తి వ్యక్తం చేయగా, ప్రేక్షకుల గ్యాలరీ నుంచి మ్యాచ్ చూస్తున్న అతని భార్య రితిక సైతం అసహనాన్ని ప్రదర్శించింది.

ఆసియా టీమ్ స్నూకర్ రన్నరప్ భారత్

దోహా: ఆసియా టీమ్ స్నూకర్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో పంకజ్ అద్వానీ, లక్ష్మణ్ రావత్, ఆదిత్య మెహతాలతో కూడిన భారత్ 2-3 (1-79, 1-71, 58-18, 67-39, 9-69) ఫ్రేమ్‌ల తేడాతో పాకిస్తాన్-2 జట్టు చేతిలో ఓడిపోయింది. సెమీఫైనల్లో టీమిండియా 3-2 (95-46, 55-42, 28-74, 43-51, 69-29) ఫ్రేమ్‌ల తేడాతో మయన్మార్ జట్టును ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో టీమిండియా 3-0 (98-0, 74-22, 68-17) ఫ్రేమ్‌లతో పాకిస్తాన్-1 జట్టుపై విజయం సాధించింది.

సాక్షి బిజినెస్
శనివారం
29-6-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
192 ▼	53 ▼
39,395	11,789

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం॥లకు)

నాస్‌డాక్	7,991	▲ 24
డోజోన్స్	26,588	▲ 61
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,426	▲ 23
డాక్స్	12,399	▲ 128
షాంఘై	2,979	▼ 18
నికాయ్	21,275	▼ 62

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఫామన్‌కుక్	68.28	69.92
£	బ్రిటన్ పౌండ్	ఫామన్‌కుక్	86.00	89.15
€	యూరో	ఫామన్‌కుక్	77.09	80.02
¥	జపాన్ ఎన్ (100)	ఫామన్‌కుక్	62.99	65.44
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఫామన్‌కుక్	47.42	49.57
S$	సింగపూర్ డాలర్	ఫామన్‌కుక్	50.17	51.95
SAR	సౌదీ రియాల్	ఫామన్‌కుక్	17.68	19.39
UAE D	యూఏఈ దిర్హామ్	ఫామన్‌కుక్	18.10	19.61
¥	చైనా యువాన్	ఫామన్‌కుక్	9.42	10.78

5జీ మొబైల్స్ వస్తున్నాయ్!!

2020లో వెల్లువలా కొత్త టెక్నాలజీ ఫోన్లు • సిద్ధం చేసుకుంటున్న తయారీ కంపెనీలు • రూ.15,000-20,000 శ్రేణిలోనూ లభించే చాన్స్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇప్పటి వరకు భారత మొబైల్ మార్కెట్లో 4జీ స్మార్ట్‌ఫోన్లనే చూశాం. వచ్చే ఏడాది నుంచి తదుపరి తరం 5జీ స్మార్ట్‌ఫోన్లు వస్తున్నాయి. దేశంలో 5జీ స్పెక్ట్రం వేలం 2020లో జరిగే అవకాశం ఉంది. స్పెక్ట్రం అందుబాటులోకి రాగానే కొత్త టెక్నాలజీతో మోడళ్లను ప్రవేశపెట్టేందుకు తయారీ కంపెనీలు రెడీ అయ్యాయి. ఇప్పటికే పలు కంపెనీలు ఆవిష్కరించబోయే మోడళ్లను ప్రకటించాయి కూడా. ధరల అంశం భారత మార్కెట్లో కీలకం కావడంతో మోడళ్ల ప్రైస్ రూ.15,000- 20,000 శ్రేణిలో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం టెలికం, రుణ సంస్థలతో కంపెనీలు చర్చిస్తున్నాయి. బండిల్ ఆఫర్లు, రుణ సదుపాయం ద్వారా విక్రయాలను పెంచుకోవాలన్నది కంపెనీల ఆలోచన.

రెడీ అవుతున్న కంపెనీలు..

ఎల్‌జీ, సామ్‌సంగ్, హువావే, షావొమీ, లెనోవో, మోటో, ఓపో, వివో, వన్ ప్లస్ ఇప్పటికే 5జీ మోడళ్లను రూపొందించాయి. వీటితోపాటు నోకియా, నుబియా, రియల్‌మీ, జడ్‌టీఈ, ఏసూస్-జెన్‌ఫోన్, హానర్ తదితర బ్రాండ్లు వరుసలో ఉన్నాయి. స్పెక్ట్రం అందుబాటులోకి రాగానే ఈ కంపెనీలు భారత్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్లను మార్కెట్ చేసేందుకు రెడీ అయ్యాయి. రూ.20,000 లోపు ధరలో కూడా వీటిని అందుబాటులోకి తెచ్చేందుకు తయారీ సంస్థలు కసరత్తు చేస్తున్నాయి. అయితే విడి భాగాల ధరలు దిగివస్తాయి కాబట్టి భవిష్యత్తులో 5జీ మోడళ్ల ధర మరింత తగ్గుతుందని ఎల్‌జీ చెబుతోంది.

ముగ్గురు కలిస్తేనే..

మొబైల్స్ తయారీ సంస్థలు, టెలికం కంపెనీలు, రుణ సంస్థలు కలిస్తేనే దేశంలో 5జీ విస్తరణ వేగంగా జరుగుతుందని ఎల్‌జీ మొబైల్స్ బిజినెస్ హెడ్ అద్వైత్ వైద్య 'సాక్షి' బిజినెస్ బ్యూరోకు వెల్లడించారు. 'రూ.15,000-20,000 ధరలో సైతం 5జీ ఫోన్లు మార్కెట్‌లోకి వస్తాయి. తొలుత టాప్-5 నగరాలకే 5జీ సేవలు పరిమితం కావొచ్చు. తర్వాత దశలవారీగా టాప్-20లోకి అడుగుపెడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 5జీ ఫోన్ల అమ్మకాలు అధికమవ్వాలంటే పైన చెప్పినట్టుగా మూడు విభాగాలు ఏకమవ్వాల్సిందే. రుణ సంస్థలు ఈఎంఐలను ప్రోత్సహించాలి. టెలికం కంపెనీలు బండిల్ ఆఫర్లను అందివ్వాలి. అప్పుడే రూరల్ లోనూ 5జీ ప్రాచుర్యంలోకి వస్తుంది' అని వివరించారు.

ఇదీ భారత మొబైల్స్ విపణి..

దేశవ్యాప్తంగా ఈ ఏడాది 30 కోట్ల మొబైల్ ఫోన్లు అమ్ముడవుతాయని అంచనా. ఇందులో స్మార్ట్‌ఫోన్ల వాటా 15-16 కోట్లు ఉంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మరోపక్క, ఏటా స్మార్ట్‌ఫోన్ల విక్రయాలు 12-15 శాతం పెరుగుతున్నాయి. మొబైల్స్ విక్రయాల్లో రూ.8,000-15,000 శ్రేణి వేగంగా వృద్ధి చెందుతోంది. ఈ విభాగంలో మోడళ్ల వాటా అత్యధికంగా 45-50 శాతంగా ఉంది. కొత్తగా స్మార్ట్‌ఫోన్లు కొంటున్న వారిలో గ్రామీణప్రాంత కస్టమర్ల వాటా 40 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో రూ.6,000-12,000 ధరల శ్రేణి పాపులర్ అయింది. ఈ సెగ్మెంట్లో 60% అమ్మకాలు రూ రల్ మార్కెట్‌లో జరుగుతున్నాయి. మిగిలిన 40 శాతం టాప్ 50 నగరాలు, పట్టణాలు కైవసం చేసుకున్నాయి.

స్మార్ట్‌ఫోన్ ప్రీమియం వైపు మార్కెట్..

యూజర్లు ఖరీదైన మోడళ్ల వైపు అప్‌గ్రేడ్ అవుతున్నారు. ఈ ఏడాది అమ్ముడయ్యే 15-16 కోట్ల స్మార్ట్‌ఫోన్లలో అప్‌గ్రేడ్ అయ్యేవారి సంఖ్య 25 శాతం వరకు ఉంటుందని తెలుస్తోంది. మూడేళ్లలో సగటు విక్రయ ధర 15 శాతం పెరిగిందంటే కస్టమర్లు చేస్తున్న వ్యయం అర్థం చేసుకోవచ్చు. ఇక రూ.8,000-20,000 ధరల శ్రేణి ఏటా 30 శాతం అధికమవుతోంది. దీనికి ప్రధాన కారణం 4జీ సేవలు రావడమే. అలాగే బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలు పెద్ద ఎత్తున ఈఎంఐలను ప్రోత్సహించడం కూడా కలిసి వచ్చింది.

చిన్న పొదుపు పథకాలపై తగ్గిన వడ్డీ

- 10 బేసిస్ పాయింట్లు కుదింపు
- ఆర్‌బీఐ సరళతర విధానమే కారణం

న్యూఢిల్లీ: చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను ప్రభుత్వం 10 బేసిస్ పాయింట్లు (0.1 శాతం) తగ్గించింది. జూలై- సెప్టెంబర్ మధ్య కాలానికి సవరించిన తాజా రేట్లు వర్తిస్తాయని ఆర్థిక మంత్రిత్వశాఖ తెలిపింది. 2019- 20 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికానికి తాజా రేట్లను నోటిఫై చేసింది. ద్రవ్య, పరపతి విధాన ప్రాతిపదికన ప్రతి మూడు నెలలకు ఒకసారి చిన్న పథకాలపై పొదుపురేట్లను కేంద్రం సమీక్షించి, మార్పులు, చేర్పులు లేదా యథాతథస్థితిపై ఒక నిర్ణయం తీసుకునే సంగతి తెలిసిందే. తాజాగా తగ్గిన రేట్ల వివరాలను క్లుప్తంగా చూస్తే...

- వార్షికంగా 4 శాతంగా ఉన్న పోస్టల్ పొదుపు డిపాజిట్ల రేట్ల మినహా, ఇతర అన్ని పథకాలపై రేట్లు 10 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతం) తగ్గాయి.
- పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్‌ఎస్‌సీ) వడ్డీరేట్లు 8 శాతం నుంచి 7.9 శాతానికి తగ్గాయి.
- కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) రేటు 113 నెలల మెచ్యూరిటీకి 7.6 శాతంగా ఉంది. ఇప్పుడు 112 నెలలకు ఈ రేటు 7.7 శాతంగా ఉంది.
- బాలికా పొదుపు పథకం- సుకన్య సమృద్ధి యోజన అకౌంట్‌పై రేటు 8.5శాతం నుంచి 8.4 శాతానికి తగ్గుతోంది.
- ఏడాది నుంచి మూడేళ్ల టర్మ్ డిపాజిట్ల రేటు 6.9 శాతంగా ఉంది. వడ్డీని మూడు నెలలకు ఒకసారి కలుపుతారు. ఐదేళ్ల డిపాజిట్ రేటు 7.7 శాతంగా ఉంది.
- రికరింగ్ డిపాజిట్ రేటు ప్రస్తుత 7.3 % నుంచి 7.2 శాతానికి తగ్గుతుంది.
- సీనియర్ సిటిజన్ల ఐదేళ్ల డిపాజిట్‌కు వచ్చేరేటు 8.7 శాతం నుంచి 8.6 శాతానికి తగ్గుతుంది.

ఆర్‌బీఐ నిర్ణయాల నేపథ్యం...

ఆర్థిక వ్యవస్థలో మందగమనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) బ్యాంకులకు తానిచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీరేటు- రెపో (ప్రస్తుతం 5.75 శాతం) రేటును తగ్గిస్తూ వస్తోంది. జూన్ 6వ తేదీన ఆర్‌బీఐ పరపతి విధాన కమిటీ తీసుకున్న నిర్ణయంతో రెపో రేటు 6 శాతం నుంచి 5.75 శాతానికి తగ్గింది. రెపో రేటు తగ్గించడం జనవరి నుంచీ ఇది మూడవసారి. రెండు నెలలకోసారి జరిగే సమీక్షలో గడిచిన ఆరు నెలల్లో మూడు సార్లు 0.25 శాతం చొప్పున రేటును ఆర్‌బీఐ తగ్గిస్తూ వస్తోంది. జూన్ 6 రేటు తగ్గింపుతో రెపో తొమ్మిదేళ్ల కనిష్ట స్థాయికి చేరినట్లయింది. దీనికితోడు వ్యవస్థలో వడ్డీరేట్లు మరింత తగ్గుతాయనీ సంకేతాలను ఇచ్చింది.

జెట్ కోసం ఉద్యోగుల కన్సార్షియం బిడ్

ఆది గ్రూప్‌తో కలిసి 75 శాతం వాటా కొనుగోలుకు ప్రకటన

న్యూఢిల్లీ: దివాలా ప్రక్రియలో ఉన్న జెట్ ఎయిర్‌వేస్‌ను కొనుగోలు చేసేందుకు ఆ సంస్థ ఉద్యోగులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జెట్‌లో 75 శాతం వాటా దక్కించుకోవడానికి బిడ్ వేస్తామని.. ఇందుకోసం బ్రిటన్‌కు చెందిన ఆది గ్రూప్‌తో జట్టు కట్టామని జెట్ ఎయిర్‌వేస్ ఉద్యోగుల కన్సార్షియం శుక్రవారం ప్రకటించింది. ఎస్‌బీఐ నేతృత్వంలోని 26 బ్యాంకుల కన్సార్షియం దాఖలు చేసిన దివాలా పిటిషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అనుమతించిన సంగతి తెలిసిందే. 90 రోజుల్లోగా దివాలా ప్రక్రియను పూర్తి చేయాలని కూడా ఎన్‌సీఎల్‌టీ సబంధిత అధికారికి ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకులకు జెట్ రుణ బకాయిలు రూ.8,500 కోట్లు కాగా.. వెండార్లు, లీజుదారులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాన్ని కలిపితే బకాయిలు రూ.25,000 కోట్లమేర ఉంటాయని అంచనా. 'ఎన్‌సీఎల్‌టీ దివాలా ప్రక్రియ ద్వారా జెట్‌లో 75 శాతం వాటా కోసం ఆదిగ్రూప్, జెట్ ఎయిర్‌వేస్ ఉద్యోగుల కన్సార్షియం భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. దేశ విమానయాన రంగ చరిత్రలోనే ఇదో కొత్త అధ్యాయానికి తెరతీయనుంది. కంపెనీలోని ప్రతి ఒక్క ఉద్యోగిని కూడా యజమానిగా మార్చే దిశగా ఈ చర్యలు దోహదం చేస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ 'సబ్‌కా సాథ్ సబ్‌కా విశ్వాస్' అనే కలను సాకారం చేసేందుకు ఇది తోడ్పడుతుంది' అని ఉద్యోగుల కన్సార్షియం, ఆదిగ్రూప్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి.

ఐపీఓకు గో ఎయిర్!

- ఇష్యూ సైజు రూ.1,700- 2,000 కోట్లు
- డిసెంబర్ లేదా జనవరిలో పబ్లిక్ ఇష్యూ

ముంబై: బడ్జెట్ ధరల విమానయాన సంస్థ, గో ఎయిర్ త్వరలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుంది. గతంలో ఐపీఓ ప్రణాళికను అటకెక్కించిన ఈ కంపెనీ నిధుల సమీకరణ నిమిత్తం ఐపీఓకు సిద్ధమవుతోందని తెలిసింది. బ్రిటానియా ఇండస్ట్రీస్, బోంబే డైయింగ్‌వంటి కంపెనీలను నిర్వహిస్తున్న వాడియా గ్రూప్ నేతృత్వంలోని ఈ కంపెనీ, తన ఐపీఓ కోసం సిటీ, మోర్గాన్ స్టాన్లీ వంటి అంతర్జాతీయ దిగ్గజాలతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే మర్చంట్ బ్యాంకర్లు, అడ్వైజరీ సంస్థల నియామకం ఖరారు కానున్నట్లు ఆ వర్గాలు తెలియజేశాయి.

ఇష్యూ సైజు రూ.2,000 కోట్ల రేంజ్‌లో...!

గో ఎయిర్ ఈ ఐపీఓ ద్వారా రూ.1,728- 2,047 కోట్లశ్రేణిలో నిధులు సమీకరించే అవకాశాలున్నాయి. ఐపీఓ సంబంధిత కసరత్తు ప్రాథమిక దశలోనే ఉండటంతో ఇష్యూ సైజుపై ఇంకా స్పష్టత రాలేదు. విమానయాన రంగంలో చివరగా వచ్చిన ఐపీఓ అంటే ఇండిగో ఐపీఓనే చెప్పుకోవాలి. 2015, అక్టోబర్‌లో ఇండిగో విమానయాన సంస్థను నిర్వహిస్తున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఐపీఓకు వచ్చింది. రూ.765 ఇష్యూ ధరతో ఈ కంపెనీ రూ.3,000 కోట్లు సమీకరించింది. ఇష్యూ ధర నుంచి చూస్తే, ఈ షేర్ దాదాపు రెట్టింపైంది.

మార్కెట్ పరంగా నాలుగో స్థానం

భారత విమానయాన రంగంలో గో ఎయిర్‌ది నాలుగో స్థానం. 11.1 శాతం మార్కెట్ వాటా ఈ కంపెనీకి ఉంది. విమాన సర్వీసులను సకాలంలో నడపడంలో గో ఎయిర్ కంపెనీయే అగ్రస్థానంలో ఉంది. నిర్వహణ పరంగా, ఆర్థిక పరంగా గో ఎయిర్ ట్రాక్ రికార్డ్ బావుందని నిపుణులంటున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,525 కోట్లుగా ఉన్న ఆదాయం 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.4,553 కోట్లకు పెరిగింది. నికర లాభం రూ.205 కోట్ల నుంచి 44 శాతం వృద్ధితో రూ.295 కోట్లకు పెరిగింది. కాగా మార్కెట్ ఊహాగానాలపై స్పందించబోమని గో ఎయిర్, సిటీ, మోర్గాన్ స్టాన్లీలు ఐపీఓ వార్తలపై వ్యాఖ్యానించడానికి నిరాకరించాయి.

ఇదే సరైన సమయమని..

భారత విమానయాన రంగంలో ప్రస్తుతమున్న పరిస్థితులు... ఐపీఓకు రావడానికి గో ఎయిర్‌ను పురికొల్పుతున్నాయని నిపుణులంటున్నారు. ఈ కంపెనీ వందకు పైగా ఎయిర్ బస్ ఏ320 నియోస్ విమానాలను ఆర్డర్ చేసింది. వీటికి చెల్లించడానికి భారీ మొత్తంలో నిధులు కావాలి. మరోవైపు భారీ రుణ భారంతో కుదేలైన జెట్ ఎయిర్‌వేస్ కంపెనీ ఈ ఏడాది ఏప్రిల్‌లో తన కార్యకలాపాలను నిలిపేసింది. ప్రస్తుతం భారత విమానయాన రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీల్లో స్టాక్ మార్కెట్లో లిస్టైన విమానయాన సంస్థలు రెండే ఉన్నాయి. స్పైస్‌జెట్, ఇండిగో. స్టాక్ మార్కెట్లో లిస్టైన ఈ రెండు విమానయాన సంస్థల వేల్యూయేషన్లు అధికంగా ఉన్నాయని, తామ కూడా స్టాక్ మార్కెట్లో లిస్టయితే మంచి విలువ సాధించగలమని ఈ కంపెనీ భావిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్‌లో గానీ, వచ్చే ఏడాది జనవరిలోగానీ ఈ కంపెనీ ఐపీఓ వచ్చే అవకాశాలున్నాయి. మొత్తం మీద మార్పిక్కల్లా ఐపీఓ తప్పకుండా వస్తుందని సమాచారం.

'క్యూర్-ఆల్' స్మార్ట్ హెల్త్‌కేర్ సేవలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హెల్త్‌కేర్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ రంగంలో ఉన్న యూఎస్ కంపెనీ సాయిన్స్ హెల్త్‌టెక్ తాజాగా 'క్యూర్-ఆల్' పేరుతో నూతన సేవలను హైదరాబాద్‌లో ప్రారంభించింది. వైద్యుల అపాయింట్‌మెంట్లు, మందుల కొనుగోలు, ల్యాబొరేటరీల్లో టెస్టుల బుకింగ్ వంటి సేవలన్నీ ఒకే యాప్‌లోకి తీసుకొచ్చింది. మెడికల్ రికార్డులను ఈ యాప్‌లో భద్రపర్చుకోవచ్చు. ఇప్పటి వరకు 10,000 మందికిపైగా తమ సేవలను వినియోగించుకున్నారని సాయిన్స్ ఫౌండర్ రఘు వీర్ శుక్రవారమిక్కడ మీడియాకు వెల్లడించారు. '200 మంది వైద్యులు ప్రస్తుతం మాతో భాగస్వాములయ్యారు. భారత్‌లో వైద్య రంగంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ డ్రగ్ డేటాను అభివృద్ధి చేశాం. మందులను సిఫార్సు చేసేందుకు ఈ డేటా వైద్యులకు ఎంతో ఉపయుక్తం గా ఉంటుంది. సమీపంలోని మందుల షాపులను ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చి కస్టమర్లకు చేరువ చేస్తాం. క్యూర్-ఆల్ కోసం రూ.50 కోట్లు పెట్టుబడి పెట్టాం. 50 మంది ఉద్యోగులున్నారు. డిసెంబరుకల్లా మరో 75 మందిని నియమించుకుంటాం. సాయిన్స్‌కు హైదరాబాద్, విజయవాడలో కార్యాలయాలున్నాయి. ఈ కంపెనీలో సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 250 నుంచి 400లకు చేరుస్తాం. అట్లాంటాలో 170 మంది పని చేస్తున్నారు' అని వివరించారు.

సాయిన్స్ ఫౌండర్ రఘు వీర్

ఎస్‌బీఐ ఎగవేతదారులు వీరే...

పది మంది బడా ఉద్దేశపూర్వక డిఫాల్టర్ల వివరాల వెల్లడి

ముంబై: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ, ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొట్టిన పదిమంది పెద్ద ఖాతాదారుల వివరాలను వెల్లడించింది. ఇందులో ఫార్మా, జెమ్స్, జ్యుయలరీ, విద్యుత్ రంగ కంపెనీలు ఉన్నాయి. ఈ కంపెనీలతోపాటు, వీటికి సంబంధించి కొంత మంది డైరెక్టర్లను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించింది. ఈ పది ఖాతాల నుంచి ఎస్‌బీఐకి రూ.1,500 కోట్ల మేర రుణాలు వసూలు కావాల్సి ఉంది. తీసుకున్న రుణాలను వడ్డీతోపాటు 15 రోజుల్లోపు చెల్లించకపోతే చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్‌బీఐ హెచ్చరించింది.

కంపెనీ	బకాయి (రూ.లలో)
స్పాంకో లిమిటెడ్	347,30,45,322
క్యాలిక్స్ కెమికల్స్	327,81,97,772
లోహ ఇస్పాత్ లిమిటెడ్	287,30,52,225
ఆరో గోల్డ్ జ్యుయలరీ	229,05,43,248
ఎక్సెల్ మెటల్ ప్రాసెసర్స్	61,26,00,000
మైక్రోకాస్ట్ ఇన్‌ఫ్రా	56,73,00,000
మెటల్ లింక్ అలాయ్స్	53,79,00,000
లీసైలంట్ ఆటో ఇండియా	32,71,00,000
రంగరా ఇండస్ట్రీస్	29,71,00,000
గ్లోబల్ హైటెక్ ఇండస్ట్రీస్	27,80,00,000

జీవితకాల గరిష్టస్థాయికి ఫారెక్స్ నిల్వలు

426.416 బిలియన్ డాలర్లకు చేరిక

ముంబై: విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్స్) జీవితకాల గరిష్టస్థాయికి చేరాయి. ఆర్‌బీఐ తాజాగా వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈఏడాది జూన్ 21తో ముగిసిన వారంలో ఏకంగా 4.215 బిలియన్ డాలర్ల పెరుగుదలతో 426.416 బిలియన్ డాలర్లకు ఎగశాయి. గణనీయంగా పెరిగిన విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు, రూపాయి మారకం విలువ స్థిరంగా ఉండడం వంటి సానుకూల అంశాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఏప్రిల్ 13న విదేశీ మారక నిల్వలు 426.028 బిలియన్ డాలర్లకు చేరి జీవితకాల గరిష్ట స్థాయిని నమోదుచేసిన విషయం తెలిసిందే కాగా, ఆర్‌బీఐ అతి జోక్యం కారణంగా ఈసారి అంతకుమించి నమోదయ్యాయి. తాజా నిల్వలు వచ్చే 10నెలల దిగుమతులకు సరిపడేంత స్థాయిలో ఉన్నాయని ఫారెక్స్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌కు ఈమేరకు నిల్వలు ఉండాలని విశ్లేషించారు. ఇక తాజా వారంలో.. మొత్తం మారక నిల్వల్లో ప్రధాన భాగంగా డాలర్ల రూపంలో పేర్కొనే విదేశీ కరెన్సీ ఆస్తులు (ఎఫ్‌సీఏ) 4.202 బిలియన్ డాలర్లు పెరిగి 398.649 బిలియన్ డాలర్లకి చేరాయి.

ట్రావెల్ టికెట్ల కోసం జియోబస్

- బస్, విమాన టికెట్లతో పాటు హోటల్స్, క్యాబ్స్
- నెలకు 8 వేల టికెట్లు; రూ.5 లక్షల ఆదాయం
- ఏడాదిలో యుటిలిటీ బిల్స్, నగదు బదిలీ సేవల్లోకి
- 'స్టార్టప్ డైరీ'తో ఫౌండర్ మురళీ కృష్ణ

హైదరాబాద్, బిజినెస్‌బ్యూరో: బస్, రైలు, విమాన టికెట్ల బుకింగ్ సేవల్లోకి మరో తెలుగు కంపెనీ ఎంట్రీ ఇచ్చింది. హైదరాబాద్‌కు చెందిన 'జియోబస్.ఇన్' ప్రయాణ టికెట్లతో పాటు హోటల్స్, క్యాబ్స్ బుకింగ్స్, హాలిడే ప్యాకేజెస్, రీచార్జ్ వంటి ఇతర సేవలను కూడా అందిస్తుంది. ప్రతి టికెట్ బుకింగ్‌పై 5 శాతం రాయితీ అందిస్తున్నట్లు కంపెనీ ఫౌండర్ మురళీ కృష్ణ బండారుపల్లి 'స్టార్టప్ డైరీ'తో చెప్పారు. మరిన్ని వివరాలివీ..

మాది గుంటూరు జిల్లా పెదనందిపాడు. ఎంసీఏ పూర్తయ్యాక.. హైదరాబాద్‌లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగంలో చేరా. సెలవు రోజుల్లో ఇంటికెళ్లిన ప్రతిసారీ బస్, ట్రెయిన్ టికెట్స్ కోసం నేను పడ్డ శ్రమే.. జియోబస్.ఇన్‌కు పునాది వేసింది. నాతో పాటూ మరొక పది మంది ఫ్రెషర్స్‌కు ఉద్యోగం కల్పించొచ్చనే ఉద్దేశంతో రూ.12 లక్షల పెట్టుబడితో జియోబస్.ఇన్‌ను ప్రారంభించాం.

టికెట్లు, హోటల్స్, రీచార్జ్‌లు..

ప్రస్తుతం బస్సు, విమాన టికెట్లు, హోటల్స్, క్యాబ్ బుకింగ్స్, హాలిడే ప్యాకేజెస్, రీచార్జ్ సేవలను అందిస్తున్నాం. బస్ టికెట్ల విభాగంలో 150 మంది ఏజెంట్లు, 300 మంది బస్ ఆపరేటర్లు నమోదయ్యారు. ఈట్రావోస్, రెడ్‌బస్, అభిబస్, టికెట్‌గూస్‌లతో, క్యాబ్స్ కోసం క్లియర్‌కార్ రెంట్, సవారీ, మోజియోలతో ఒప్పందం చేసుకున్నాం. రీచార్జ్ కోసం సైబర్‌ప్లాట్, భీమ్‌కో, ఇన్‌స్టాంట్ పేలతో, హోటల్ గదుల కోసం ఓయో, ఎక్స్‌ఎంఎల్ రూమ్స్‌తో ఒప్పందం చేసుకున్నాం. జెట్, స్పైస్ జెట్, ఇండిగో వంటి అన్ని విమానయాన సంస్థల టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చు.



హాలిడే ప్యాకేజెస్ ప్రత్యేకం..

హాలిడే ప్యాకేజెస్‌లో శ్రీశైలం, తిరుపతి ఉన్నాయి. ప్రయాణ టికెట్లు, భోజన వసతి ఏర్పాట్లతో పాటూ దైవ దర్శనం కూడా కంపెనీయే అందిస్తుంది. నెల రోజుల్లో శ్రీశైలం, కాళహస్తి ప్రాంతాలను కూడా చేర్చనున్నాం. వచ్చే ఏడాది కాలంలో ప్రభుత్వ రవాణా టికెట్ల బుకింగ్స్‌తో పాటూ యుటిలిటీ బిల్లుల చెల్లింపులు, నగదు బదిలీ, ప్యాకర్స్ అండ్ మూవర్స్ సేవలను కూడా ప్రారంభిస్తాం.

నెలకు 8 వేల బుకింగ్స్..

ప్రస్తుతం నెలకు 8 వేల టికెట్లు బుకింగ్ అవుతున్నాయి. వీటిల్లో బస్, హోటల్స్ బుకింగ్స్ వాటా 60 శాతం వరకుంటాయి. షిరిడీ, తిరుపతి, విజయవాడ రూట్లలో ఎక్కువ టికెట్లు బుకింగ్స్ అవుతున్నాయి. గత నెలలో రూ.5 లక్షల ఆదాయాన్ని ఆర్జించాం. త్వరలోనే మార్కెటింగ్ కోసం రూ.15 లక్షల నిధులను సమీకరించనున్నాం. ఆస్ట్రేలియాలోని పలువురు స్నేహితులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.com కు మెయిల్ చేయండి...

ఆసియా టాప్-20 ఖరీదైన నగరాల్లో 'ముంబై'

మెర్సెర్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: ఆసియాలోని టాప్-20 ఖరీదైన నగరాల జాబితాలో ముంబై చోటు దక్కించుకుంది. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చేవారికి ఈ నగరం అత్యంత ఖరీదైనదని గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ మెర్సెర్ తన నివేదికలో పేర్కొంది. ఇక అత్యధిక నివాస గృహాల ధరలను కలిగిన సిటీల్లో ప్రపంచ స్థాయి రికార్డును నెలకొల్పినట్లు తెలిపింది. జీవన వ్యయంపై ఈ సంస్థ 209 నగరాల్లో సర్వే నిర్వహించగా.. ముంబై 67వ స్థానంలో ఉంది. ఇక్కడి బయట తిండి ధరలు, యుటిలిటీస్ క్షీణతను నమోదుచేసినప్పటికీ.. నివాస గృహాల ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. కాస్ట్ లీవింగ్ పరంగా తాజా సర్వేలో న్యూఢిల్లీ 118వ స్థానంలో ఉంది. చెన్నై (154), బెంగళూరు (179), కోల్‌కతా (189) స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాల జాబితాలో ఈసారి కూడా హాంకాంగ్, టోక్యో, సింగపూర్, సియోల్ వరుసగా తొలి స్థానాల్లో నిలిచాయి.

2018-19లో క్యాడ్ 2.1%

ముంబై: కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్- ఎఫ్‌డీఐ, ఎఫ్‌ఐఐ, ఈసీబీలు మినహా ఒక నిర్దిష్ట కాలంలో దేశంలోకి వచ్చీ-పోయే విదేశీ మారకద్రవ్యం మధ్య నికర వ్యత్యాసం) 2018-19 ఆర్థిక సంవత్సరంలో 2.1 శాతంగా (స్థూల దేశీయోత్పత్తి విలువతో పోల్చి) నమోదయ్యింది. విలువ రూపంలో ఈ పరిమాణం 57.2 బిలియన్ డాలర్లు. కాగా 2017-18లో క్యాడ్ జీడీపీ విలువలో 1.8 శాతమే (48.7 బిలియన్ డాలర్లు).

మార్చి త్రైమాసికంలో సానుకూలం

అయితే 2018-19 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి)లో క్యాడ్ ఆ కాలపరిధి జీడీపీతో పోల్చితే కేవలం 0.7 శాతంగా (4.6 బిలియన్ డాలర్లు) ఉండడం గమనార్హం. 2017-18 ఇదే త్రైమాసికకాలంలో ఈ రేటు 1.8 శాతం (13 బిలియన్ డాలర్లు)గా ఉంది. 2018-19 డిసెంబర్ త్రైమాసికంలో కూడా క్యాడ్ భారీగా 2.7 శాతం (27.7 బిలియన్ డాలర్లు) ఉండడం గమనార్హం. మార్చి త్రైమాసికంలో ఎగుమతులు-దిగుమతుల మధ్య నికర వ్యత్యాసం-వాణిజ్యలోటు తక్కువగా ఉండడం క్యాడ్‌కు కలిసి వచ్చిన అంశం.

భారత్ విదేశీ రుణ భారం 543 బిలియన్ డాలర్లు

ముంబై: భారత్ విదేశీ రుణ భారం 2019 మార్చి ముగిసేనాటికి 543 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ఆర్‌బీఐ శుక్రవారం ఈ గణాంకాలను విడుదల చేసింది. దీనిప్రకారం 2018 మార్చి ముగింపుతో పోల్చిచూస్తే భారత్ విదేశీ రుణ భారం 2.63 శాతం (13.7 బిలియన్ డాలర్లు) పెరిగింది. స్వల్పకాలిక, వాణిజ్య రుణాలు పెరగడం, ప్రవాస భారతీయుల (ఎన్ఆర్ఐ) డిపాజిట్లు వంటి అంశాలను ఆర్‌బీఐ తన గణాంకాల్లో ప్రస్తావించింది. కాగా 2019 మార్చి నాటికి జీడీపీలో విదేశీ రుణ నిష్పత్తి 19.7 శాతం ఉంది. 2018 మార్చినాటికి ఈ నిష్పత్తి 20.1 శాతం కావడం గమనార్హం. భారత్ విదేశీ రుణాల్లో వాణిజ్య రుణాలు 38 శాతం. ఎన్ఆర్ఐ డిపాజిట్లు 24 శాతం. స్వల్పకాలిక ట్రేడింగ్ రుణం 18.9 శాతం.

ఎంఎస్ఎంఈలకు

రూ.10 లక్షల ఇన్‌స్టంట్ ఓడీ యస్ బ్యాంకు క్లిక్ ఓడీ

ముంబై: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఖాతాదారులకు క్లిక్ ఓడీ (ఓవర్ డ్రాఫ్ట్) సదుపాయాన్ని ప్రయివేటు రంగ యస్ బ్యాంకు ప్రకటించింది. ఈ సదుపాయం కింద ఎంఎస్ఎంఈలు రూ.10 లక్షల వరకు అన్‌సెక్యూర్డ్ ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయాన్ని డిజిటల్ రూపంలో, ఎటువంటి పత్రాలు అవసరం లేకుండా పొందొచ్చని బ్యాంకు తెలిపింది. ఖాతాల తీరు, క్రెడిట్ హిస్టరీ ఆధారంగా ఎంపిక చేసిన కస్టమర్లకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్టు బ్యాంకు తెలియజేసింది. బ్యాంకు ఎంఎస్ఎంఈ పోర్టల్‌లో లాగిన్ అయి ఈ ఓడీని పొందొచ్చు. 2019-20లో యస్ బ్యాంకు తన ఎంఎస్ఎంఈ పోర్టల్ ద్వారా రూ.100 కోట్లను పంపిణీ చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంది.

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	34,860	0
బంగారం (22 క్యారెట్లు)	33,200	0
వెండి (కిలో)	40,600	0
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	34,170	▲ 160
బంగారం (22 క్యారెట్లు)	32,540	▲ 150
వెండి (కిలో)	40,600	0
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	34,170	▲ 160
బంగారం (22 క్యారెట్లు)	32,540	▲ 150
వెండి (కిలో)	40,600	0
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	33,900	
బంగారం (22 క్యారెట్లు)	31,340	
వెండి (కిలో)	38,700	
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	34,170	
బంగారం (22 క్యారెట్లు)	32,540	
వెండి (కిలో)	40,600	
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	35,180	▲ 160
బంగారం (22 క్యారెట్లు)	32,540	▲ 150
వెండి (కిలో)	40,600	0

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	59.24 రాత్రి 11.30కు	$59.43 గురువారం ముగింపు
బ్రెంట్	65.48 రాత్రి 11.30కు	$65.67 గురువారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 29-6-2019

విశాఖ	435-00
చిత్తూరు	463-00
వరంగల్	418-00
చెన్నై	470-00
ముంబై	472-00
విజయవాడ	420-00
నమక్కల్	455-00
గోదావరి	420-00
28-6-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	415-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.75
బెంగళూరు	445-00
కోల్‌కత్త	453-00
ఢిల్లీ	390-00

11,800 దిగువకు నిఫ్టీ

- ఫండ్స్‌పై సెబీ కఠిన నిబంధనలు
- అంతంత మాత్రంగా అంతర్జాతీయ సంకేతాలు
- సాధారణం కంటే తక్కువగానే వర్షాలు
- 192 పాయింట్లు పతనమై 39,395కు సెన్సెక్స్
- 53 పాయింట్లు తగ్గి 11,789కు నిఫ్టీ

మ్యూచువల్ ఫండ్స్‌పై నిబంధనలను కఠిన తరం చేస్తూ సెబీ నిర్ణయాలు తీసుకోవడం ప్రతికూల ప్రభావం చూపడంతో స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల్లో ముగిసింది. జీ-20 సమావేశం నేపథ్యంలో అమెరికా- చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నివారణకు చర్చలు జరిగే అవకాశాలుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మార్కెట్ క్షీణతకు ఒక కారణమని నిపుణులు పేర్కొన్నారు. గత నాలుగు వారాల్లో నైరుతి రుతుపవనాల కారణంగా వర్షాలు అంతంతమాత్రంగానే కురిశాయన్న వార్తలు, అంతర్జాతీయ సంకేతాలు బలహీనంగా ఉండటం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 192 పాయింట్లు తగ్గి 39,395 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 53 పాయింట్లు పతనమై 11,789 పాయింట్ల వద్ద ముగిశాయి. లోహ, కమోడిటీ షేర్లు కూడా పతనమయ్యాయి. రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లు లాభపడటంతో నష్టాలు పరిమితమయ్యాయి. అయితే వారం పరంగా చూస్తే, సెన్సెక్స్, నిఫ్టీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు, నిఫ్టీ 65 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి. మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఆఫర్‌చేసే లిక్విడ్ స్కీమ్స్.. తమ నిధుల్లో కనీసం 20 శాతం మేర నగదు, ప్రభుత్వ సెక్యూరిటీలు వంటి లిక్విడ్ అసెట్స్‌లోనే ఇన్వెస్ట్ చేయాలని సెబీ ఆదేశించింది. అంతేకాకుండా షేర్ల తనఖాగా రుణాలిచ్చిన కంపెనీలతో తదనంతర చెల్లింపుల ఒప్పందాలు కుదుర్చుకోవడంపై నిషేధం విధించింది. మరోవైపు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్‌కంపెనీలపై మరింత నిఘా అవసరమంటూ ఆర్‌బీఐ ఆర్థిక స్థిరత్వ నివేదిక వెల్లడించింది. ఈ అంశాలన్నీ ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముడి చమురు ధరలు ఫ్లాట్‌గా ట్రేడవుతున్నా, డాలర్‌తో రూపాయి మారకం విలువ 4 పైసలు పెరగడం... మార్కెట్‌పై పెద్దగా ప్రభావం చూపించలేదు. సెన్సెక్స్ లాభాల్లో ఆరంభమైనప్పటికీ, వెంటనే నష్టాల్లోకి జారిపోయింది. ఆ తర్వాత తేరుకొని మళ్లీ లాభాల్లోకి వచ్చింది. వెంటనే మళ్లీ నష్టాల బాట పట్టింది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,072
ఎన్ఎస్ఈ	31,226
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	6,17,278
ఎఫ్ఐఐ	- 514
డీఐఐ	182

- ఒక దశలో 89 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ మరో దశలో 224 పాయింట్లు నష్టపోయింది. రోజంతా 313 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది.

ఆల్‌టైమ్ హైకి ఎస్‌బీఐ

మొండి బకాయిల సమస్య తగ్గుముఖం పట్టే అవకాశాలున్నాయని, 2020, మార్చి నాటికి మొత్తం రుణాల్లో మొండి రుణాలు 9 శాతానికి తగ్గగలవన్న తాజా ఆర్‌బీఐ నివేదిక నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. ఇంట్రాడేలో ఈ షేర్లు 12 శాతం వరకూ పెరిగాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) జీవిత కాల గరిష్ట స్థాయి, రూ.365ను తాకింది. చివరకు శాతం 0.3 శాతం నష్టంతో రూ.361 వద్ద ముగిసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఐఓబీలు 1-7 శాతం రేంజ్ లాభాలతో ముగిశాయి. ఎస్‌బీఐతో పాటు బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, గోద్రేజ్ ప్రాపర్టీస్, హావెల్స్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ, ఒబెరాయ్ రియల్టీ, ట్రెంట్ తదితర షేర్లు ఇంట్రాడేలో ఆల్‌టైమ్ హైలను తాకాయి. కాక్స్ అండ్ కింగ్స్ పతనం కొనసాగుతోంది. శుక్రవారం ఈ షేర్ 10 శాతం లోయర్ సర్క్యూట్‌తో రూ.36 వద్ద ముగిసింది. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను వాయిదా వేసే అవకాశాలున్నాయన్న వార్తల కారణంగా రిలయన్స్ క్యాపిటల్ షేర్ 6 శాతం నష్టంతో రూ.66 వద్ద ముగిసింది.

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
GAIL	311.85	1.7
BAJAJFINSV	8,549.90	1.26
BAJFINANCE	3,685.30	1.18
AXISBANK	809.75	1.16
ADANIPORTS	410.2	0.91
HINDUNILVR	1,788.90	0.82
MARUTI	6,539.00	0.81
BRITANNIA	2,747.10	0.78
TECHM	707.45	0.78
NTPC	141.1	0.68

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
YESBANK	108.5	-3.47
IBULHSGFIN	607	-3.26
INFRATEL	266.3	-3.09
COALINDIA	253.25	-2.37
INDUSINDBK	1,420.00	-2.08
TATAMOTORS	162.45	-2.05
ZEEL	336.95	-1.91
EICHERMOT	19,130.00	-1.79
RELIANCE	1,254.00	-1.58
ONGC	168	-1.52

కొచర్ దంపతులు, దూత్‌ను ప్రశ్నించిన ఈడీ

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంకు మాజీ సీఈవో అయిన చందాకొచర్, ఆమె భర్త దీపక్ కొచర్, వీడియోకాన్ గ్రూపు ప్రమోటర్ వేణుగోపాల్ ధూత్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం ప్రశ్నించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద వారిని ప్రశ్నించి సమాధానాలను అధికారులు నమోదు చేసుకున్నారు. బ్యాంకు చీఫ్‌గా ఉన్న చందాకొచర్ ఉన్న సమయంలో వీడియోకాన్ గ్రూపునకు రుణం జారీ అనంతరం ఆమె కుటుంబానికి లబ్ది కలిగినట్టు అరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. చందాకొచర్, ఇతరుల ఆస్తుల వివరాలను దర్యాప్తు అధికారులు విశ్లేషించే పనిలో ఉన్నారు. ఆ తర్వాత మనీలాండరింగ్ చట్టం కింద వారి ఆస్తులను జప్తు చేయనున్నట్టు సమాచారం. ఇదే కేసులో చందాకొచర్ బావ రాజీవ్‌కొచర్‌ను సైతం ఈడీ ప్రశ్నించింది.

ద్రవ్యలోటు @ రూ.3,66,157 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ ఆదాయ-వ్యయాలకు మధ్య నికర వ్యత్యాసం ద్రవ్యలోటు ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో (ఏప్రిల్, మే) రూ.3,66,157 కోట్లుగా నమోదయింది. ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల కాలంలోనే బడ్జెట్ అంచనాల్లో 52 శాతానికి ద్రవ్యలోటు ఎగయడం గమనార్హం. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) శుక్రవారం ఈ గణాంకాలను విడుదల చేసింది. 2019- 2020లో ద్రవ్యలోటు రూ.7.03 లక్షల కోట్లు ఉంటుందని ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనా వేసింది. ఇది స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విలువలో 3.4 శాతానికి మించి ఉండకూడదన్నది బడ్జెట్ నియమం. ఇక 2019- 20 సంవత్సరానికి ప్రభుత్వం అంచనా వేసిన రెవెన్యూ వసూళ్లలో తొలి రెండు నెలల్లో 7.3 శాతం వరకూ వచ్చాయి. ఇదే కాలంలో ప్రభుత్వ వ్యయాలు చూస్తే, మొత్తం ఆర్థిక సంవత్సరం అంచనాల్లో 18.4 శాతంగా (రూ.5.12 లక్షల కోట్లు) ఉన్నాయి.

టాటా మోటార్స్‌కు భాగస్వామి కావాలి

టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: భవిష్యత్ వృద్ధి కోసం టాటా మోటార్స్‌కు నూతన భాగస్వామి అవసరం ఉందని టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. 2018-19 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో... ఆయన వాటాదారులకు పలు వ్యూహాలను తెలియజేశారు. ''జాగ్వార్ లాండ్ రోవర్ (జేఎల్ఆర్) గడిచిన ఏడాదికాలం నుంచి సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే, వ్యయాలను తగ్గించడానికి కంపెనీకి చెందిన బ్రిటిష్ శాఖ తగిన చర్యలు తీసుకుంటోంది. ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో సమర్థవంతమైన భవిష్యత్ పెట్టుబడి కోసం భాగస్వామిని చూస్తోంది. టాటా మోటార్స్‌కు రాబోయే కొన్నేళ్లు నిర్ణయాత్మకమైనవి. ప్రపంచస్థాయి పోటీని తట్టుకుని భవిష్యత్ తరం ఆటోమొబైల్ సంస్థగా నిలదొక్కుకోవడం కోసం తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. భాగస్వామి కావాల్సిందీనికే. బలమైన కార్యాచరణపై దృష్టి సారించడం ద్వారా ఇబ్బందులు లేనటువంటి సరైన పెట్టుబడి మార్గాన్ని అన్వేషిస్తున్నాం. దేశీ కార్యకలాపాల పరంగా.. 2017 జూలైలో టర్నరౌండ్ కార్యక్రమం మొదలైంది. ఇందులో భాగంగా సంస్థ వ్యాపారంలోని వివిధ అంశాలను పరిష్కరించడానికి సమగ్రమైన చర్యలను చేపట్టాం. ఈ చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నా. భౌగోళిక-రాజకీయ వాణిజ్య పరిస్థితి, బ్రెగ్జిట్ అనిశ్చితి, చైనాలో మందగమనంతో పాటు దేశీయంగా బీఎస్-సిక్స్ అమలు, వినియోగదారుల వ్యయం తగ్గడం వంటి స్వల్పకాలిక సవాళ్లు ఆటోపరిశ్రమలో ఉన్నాయి'' అని చంద్రశేఖరన్ వివరించారు.

ఎలక్ట్రిక్ వాహనాల ప్రణాళిక బలంగా ఉండాలి..

ప్రభుత్వం, ఆటో పరిశ్రమ కలిసి ఒక బలమైన ఎలక్ట్రిక్ వాహనాల ప్రణాళికను రూపొందించాలని చంద్ర చెప్పారు. పర్యావరణ అభివృద్ధి, సుస్థిర లక్ష్య సాధన, డిమాండ్ పెరిగేలా ఈ ప్రణాళిక ఉండాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి టాటా మోటార్స్ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

డీహెచ్ఎఫ్ఎల్ ఫలితాలు 13కు వాయిదా

న్యూఢిల్లీ: నిధుల కొరతతో అల్లాడుతున్న దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీహెచ్ఎఫ్ఎల్) తన ఆర్థిక ఫలితాలను రెండు వారాలు (13కు)వాయిదా వేసింది. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసిక ఫలితాలతో పాటు గత ఆర్థిక సంవత్సర వార్షిక ఫలితాలు కూడా ఈ కంపెనీ ఇంకా వెల్లడించలేదు. శుక్రవారం వీటిని వెల్లడించడానికి వీలుగా గతంలోనే సెబీ నుంచి గడువు తీసుకుంది. కాకపోతే శుక్రవారం కూడా వెల్లడించలేదు. కొంత మంది డైరెక్టర్లు అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని నిర్వహణ అడ్డంకుల కారణంగా ఈ ఫలితాలను వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. శుక్రవారం డీహెచ్ఎఫ్ఎల్ షేర్ 12 శాతం నష్టంతో రూ.72 వద్ద ముగిసింది.

ఒక్కసారి రుణాలు రోలోవర్!

నిధుల కొరత కంపెనీలకు మేలు: అసోచామ్

న్యూఢిల్లీ: తీవ్ర నిధుల కొరత సమస్యలను ఎదుర్కొంటున్న వ్యాపార సంస్థలకు రుణాలను బ్యాంకులు ఒక్కసారి రోలోవర్ (రుణాలకు గడువు పొడిగింపు) చేయాలని అసోచామ్ సూచించింది. దాంతో అవి సమస్యల నుంచి బయటపడడానికి సాయం చేసినట్టవుతుందని పేర్కొంది. ఎన్‌బీఎఫ్‌సీ కంపెనీలకు నిధుల లభ్యత ఉండేలా చూడాలని, కార్పొరేట్ పన్ను రేట్లు తగ్గించాలని, పెట్టుబడులకు రాయితీలు కల్పించాలని కోరింది. ఆర్థిక వృద్ధి పునరుద్ధరణకు, ఉపాధి కల్పనకు ఈ చర్యలు అవసరమని సూచించింది. నిధుల కొరత సమస్యతో కంపెనీలు ఎన్‌సీఎల్‌టీ ముందుకు వెళ్లడం సమస్యకు పరిష్కారం కాబోదని తెలిపింది.

ఖర్చు తగ్గాలి.. ఆదాయం పెరగాలి

ఇండియన్ బ్యాంకు వృద్ధికి ప్రణాళిక రెడీ : ఎండీ, సీఈవో పద్మజ చుండూరు ప్రకటన

చెన్నై: ఆస్తుల నాణ్యత, ఆదాయం, లాభాలు పెంచుకోవడం వంటి బహుముఖ అంశాలతో కూడిన వృద్ధి ప్రణాళికను ఇండియన్ బ్యాంకు సిద్ధం చేసుకుంది. లాభాలతో కూడిన వృద్ధి కోసం ప్రధానంగా కాసా డిపాజిట్లు పెంచుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం, ఫీజు ఆదాయం పెంచుకోవడం, ఎన్‌పీఏలకు కళ్లెం వేయడం, రుణ వసూళ్లను పెంచుకోవడం ఈ ప్రణాళికలో భాగమని ఇండియన్ బ్యాంకు ఎండీ, సీఈవో పద్మజ చుండూరు శుక్రవార మిక్కడ చెప్పారు. ఈ చర్యలు వాటాదారులకు ఎంతో విలువను సమకూరుస్తాయని బ్యాంకు వార్షిక సాధారణ సమావేశంలో చెప్పారామె. ''సమర్థవంతమైన, అత్యున్నత కస్టమర్ సర్వీస్‌లను ఆఫర్ చేయడంపై మా దృష్టి కొనసాగుతుంది. బ్యాంకు అంతర్జాతీయ వ్యాపారం రూ.4.30 లక్షల కోట్లకు చేరుకుంది. రుణాల్లో 16.20 శాతం, డిపాజిట్లలో 16.20 శాతం, కాసా 9.17 శాతం వృద్ధిని నమోదు చేశాయి'' అని ఆమె వివరించారు. కేవలం 18 నెలల్లోనే కొత్తగా రూ.లక్ష కోట్ల వ్యాపారాన్ని సాధించినట్టు తెలియజేశారు. రికార్డు స్థాయిలో రూ.4,880 కోట్ల నిర్వహణ లాభాన్ని, రూ.322 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్టు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల నాణ్యత మెరుగుపడిందన్నారు.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	410.2	406.5
ASIAN PAINT	1358.15	1361.4
AXIS BANK L	808.55	800.45
BAJAJ AUTO	2827.05	2865.85
BAJAJ FINSE	8524.65	8443.9
BAJAJ FINAN	3681.1	3642.2
BHARTI AIRT	346.65	348.65
BHARAT PETR	392.45	392.2
BRITANNIA I	2743.7	2725.9
CIPLA LTD	553.45	551.95
COAL INDIA	253.8	259.4
EICHER MOTO	19138.8	19479.3
GAIL (INDIA	311.95	306.65
GRASIM INDU	914.1	921.8
HCL TECHNOL	1064.65	1062.75
HDFC LTD	2192.1	2195.45
HDFC BANK L	2443.75	2462.3
HERO MOTOCO	2581.5	2598.4
HINDALCO I	207.05	206.1
HINDUSTAN U	1787.6	1774.4
INDIABULLS	607.7	627.45
ICICI BANK	437.1	440.95
INDUSIND BA	1410.5	1450.2
BHARTI INFR	267.05	274.8
INFOSYS LIM	732	730.55
INDIAN OIL	155.9	156.6
ITC LTD	273.85	273.5
JSW STEEL L	276.6	277.35
KOTAK MAHIN	1477.1	1481.6
LARSEN & TO	1553.2	1550.9
MAHINDRA &	655.35	657.9
MARUTI SUZU	6534.65	6486.7
NTPC LTD	141.35	140.15
OIL AND NAT	167.75	170.6
POWER GRID	206.9	207.7
RELIANCE IN	1253.1	1274.15
STATE BANK	361.25	362.15
SUN PHARMAC	400.95	402.8
TATA MOTORS	162.55	165.85
TATA STEEL	504.4	510.7
TATA CONSUL	2227.2	2252.55
TECH MAHIND	706.6	701.95
TITAN COMPA	1334.7	1329.2
ULTRATECH C	4555.85	4599.15
UPL LIMITED	937.45	943.5
VEDANTA LIM	174.35	176.85
WIPRO LTD	280.5	282.1
YES BANK LI	108.75	112.4
ZEE ENTERTA	338.65	343.5

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1602.45	1602.85
ACC LIMITED	1562.15	1581
AMBUJA CEME	212.85	218.45
ASHOK LEYLA	87.25	88
BAJAJ HOLDI	3598.25	3616.4
BANDHAN BAN	538.75	537.8
BANK OF BAR	121.6	121.4
BHEL	73.15	74.7
BIOCON LIMI	250.55	248.35
BOSCH LIMIT	16338.65	16551.3
CADILA HEAL	241.7	237.85
COLGATE PAL	1127.7	1128.2
CONTAINER C	570.05	569.85
DABUR INDIA	400.5	401.1
DLF LIMITED	188.55	185.6
AVENUE SUPE	1397.9	1390.55
GENERAL INS	218.35	207
GODREJ CONS	663.1	668.25
HAVELLS IND	786.15	794.4
HDFC AMC LI	2061.6	2036.65
HDFC LIFE I	464.05	455.15
HINDUSTAN P	290.05	289.3
HINDUSTAN Z	244.1	244.6
ICICI LOMBA	1112.55	1120.7
ICICI PRU L	388.65	373.45
VODAFONE ID	12.15	12.35
INTERGLOBE	1557.95	1583.35
L&T FINANCE	115.15	116.1
LUPIN LIMIT	754.75	765.7
MARICO LIMI	370.55	370.85
UNITED SPIR	584.95	576.15
MOTHERSON S	121.95	121.45
MRF LTD	56609.6	56501.95
NHPC LTD	24.8	24.95
THE NEW IND	149.35	148.75
NMDC LTD.	112.95	113.05
ORACLE FIN	3170.65	3179.8
PAGE INDUST	20581.7	20642.3
PIRAMAL ENT	1946.4	1941.3
PETRONET LN	245.1	249.15
P&G HYGIENE	10714.85	10866.4
PIDILITE IN	1214.45	1223.15
STEEL AUTHO	50.75	52.2
SBI LIFE IN	723.7	726.95
SHREE CEMEN	21820.8	21887.9
SIEMENS LTD	1311.35	1294.2
SHRIRAM TRA	1080.45	1098.65
UNITED BREW	1339	1321.65

A B C D

3M INDIA LI	23215.8	23018.45
5PAISA CAPI	212.95	214.45
63 MOONS TE	112	112.1
8K MILES SO	88.6	93.25
AARTI DRUGS	530.7	531.95
AARTI INDUS	1778.05	1782.3
AAVAS FINAN	1499.3	1505.25
ABBOTT INDI	8887.95	8914.6
ACCELYA SOL	862.7	871.35
ACTION CONS	95.25	97.05
ADANI ENTER	150.5	152.85
ADANI GAS L	170.1	167.45
ADANI POWER	51.35	51.5
ADANI TRANS	224.15	221.2
ADF FOODS L	272.75	272
ADHUNIK IND	81.2	79.75
ADITYA BIRL	91.8	93.35
ADITYA BIRL	215.35	212.95
ADOR WELDIN	347.85	347.95
ADVANCED EN	169.75	170
ADVANI HOT.	62.1	60.55
AEGIS LOGIS	199.5	201.9
AGARWAL IND	124.85	126.45
AGC NETWORK	110	109.05
AGRI-TECH (	56.15	53
AGRO TECH F	501.5	507.3
AHLADA ENGI	73.45	71.05
AHLUWALIA C	331	330.1
AIA ENGINEE	1793.55	1749.8
AJANTA PHAR	955.8	956.1
AJMERA REAL	168.95	168.9
AKSHARCHEM	285.55	283.45
AKZO NOBEL	1796.8	1797.5
ALBERT DAVI	396.8	393.95
ALEMBIC PHA	508.75	495.75
ALICON CAST	556.5	559.95
ALKEM LABOR	1669	1682.5
ALKYL AMINE	820.1	816.1
ALLCARGO LO	106.55	107.8
ALLSEC TECH	317	316.7
ALPHAGEO (I	417.15	425.95
AMBER ENTER	824.75	821.9
AMBIKA COTT	1059.75	1067.5
AMRUTAJAN H	300.5	301.65
ANJANI PORT	167.5	167.25
APAR INDUST	578.15	589.2
APCOTEX IND	563	560.1
APEX FROZEN	256.3	262.95
APL APOLLO	1501.15	1510.3
APOLLO HOSP	1359.2	1312.45
APOLLO MICR	121.45	122.3
APOLLO SIND	927.35	912.8
APOLLO TYRE	200.65	202.9
APTECH LIMI	144.25	146.85
ARIHANT SUP	54.85	53.2
ARMAN FIN S	409.6	407
ARROW GREEN	72.4	60.35
ARTEM GLOBA	54.3	54.1
ARVIND FASH	680.5	698.9
ARVIND LIMI	63.3	66.1
ARVIND SMAR	101.1	102.85
ASAHI INDIA	218.35	218.5
ASAHI SONGW	139.35	141.55
ASHIANA HOU	122	121.95
ASHOKA BUIL	140.65	140.6
ASIAN GRANI	251.05	255.2
ASIAN HOTEL	132.25	130.

84 కేజీబీవీల అప్‌గ్రేడేషన్

ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రవేశాలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మరో 84 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను (కేజీబీవీ) ప్రభుత్వం జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి జనార్దన్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాటిలో ఈ విద్యా సంవత్సరం 11వ తరగతితో, వచ్చే ఏడాది 12వ తరగతితో ప్రవేశాలు చేపట్టనున్నారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియాల్లో ప్రారంభించే ఈ కాలేజీల్లో ప్రతిసెక్షన్‌లో 40 మంది విద్యార్థినులకు అవకాశం కల్పిస్తారు.

సెట్-2019 హాల్‌టికెట్లు రెడీ

సాక్షి, హైదరాబాద్: జూలై 5, 6 తేదీలలో జరిగే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్-2019 (టీఎస్‌సెట్) హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్‌సెట్ సభ్య కార్యదర్శి ప్రొ.యాదవరాజు శుక్రవారం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 కేంద్రాలలో జరిగే పరీక్షకు 44,600 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. టీఎస్‌సెట్‌లో తొలిసారిగా ఆన్‌లైన్ పరీక్షా విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు.

నేటితో సీపీజీఈటీ దరఖాస్తుల ముగింపు

హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కామన్ పీజీఈటీ-2019 దరఖాస్తులను అపరాధ రుసుము రూ. 2,000తో తీసుకునే గడువు నేటితో ముగియనుంది. ఇప్పటి వరకు తమకు 91,500 దరఖాస్తులు చేరినట్లు సీపీజీఈటీ కన్వీనర్ కిషన్ శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూలై 1 సాయంత్రం నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. జూలై 8 నుంచి జరిగే ప్రవేశ పరీక్షల కోసం జంట నగరాల్లోని ఐదు పరీక్షా కేంద్రాలతోపాటు పాత జిల్లా కేంద్రాలలో కూడా ఏర్పాట్లు చేశామన్నారు. పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూడాలని కన్వీనర్ కిషన్ సూచించారు.

ఏఐఎంఎస్‌టీ పేరు టీఐఎంఎస్‌టీగా మార్పు

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (ఏఐఎంఎస్‌టీ) పేరును తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీఐఎంఎస్‌టీ)గా ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు కుటుంబ సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతాకుమారి జీవో జారీ చేశారు.

గుర్తింపులేని కులాలపై 5 వరకు విచారణ

సాక్షి, హైదరాబాద్: గుర్తింపులేని 30 కులాలను బీసీ జాబితాలో చేర్చడానికి వచ్చిన వినతులపై నేటి నుంచి వచ్చే నెల 5 వరకు (ఆదివారం మినహా) ఖైరతాబాద్‌లో బహిరంగ విచారణ, ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు తెలిపారు. విచారణలో భాగంగా ఎవరైన వ్యక్తులు, సంస్థలు, సంఘాలు, తమ విజ్ఞప్తులు, సూచనలు, ఆక్షేపణలను లిఖిత పూర్వకంగా, మౌఖికంగా కమిషన్‌కు సమర్పించవచ్చునని వెల్లడించారు.

'జమ్మూ-కశ్మీర్' బిల్లుకు టీఆర్ఎస్ మద్దతు

సాక్షి, న్యూఢిల్లీ: జమ్మూ-కశ్మీర్ రిజర్వేషన్ల (సవరణ) బిల్లుకు టీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ బిల్లును శుక్రవారం లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి ప్రవేశపెట్టిన అనంతరం జరిగిన చర్చలో టీఆర్ఎస్ పార్టీ తరపున లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ బిల్లు వల్ల అంతర్జాతీయ సరిహద్దు నుంచి 10 కి.మీలోపు ఉన్న ప్రదేశంలోని విద్యా సంస్థలు, విద్యాపరంగా, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడం, అక్కడి స్థానిక ప్రజల రక్షణకు 15 వేల బంకర్ల నిర్మాణం చేపట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ టీఆర్ఎస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక రిజర్వేషన్ల అమలు వల్ల స్థానిక ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జమ్మూ-కశ్మీర్‌లో ప్రత్యేక రిజర్వేషన్లు సహా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రిజర్వేషన్లకు తమ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి నుంచి మద్దతు తెలుపుతున్నారన్నారు.

ప్రజల ఆకలి తీర్చేదెవరు?

- రైతుల పట్టణ వలసలపై గవర్నర్ నరసింహన్ ఆవేదన
- విత్తన విప్లవం రావాలి... ప్రపంచ ఆకలి తీరాలని ఆకాంక్ష

సాక్షి, హైదరాబాద్: ''గ్రామీణ రైతులు పట్టణాలకు వలస వెళ్తే ప్రజల ఆకలి తీర్చేదెవరు? పట్టణాలకు గ్రామాల నుంచి వస్తున్న వలసదారులకు ఉపాధి కల్పన ఎలా సాధ్యం?''అని ప్రశ్నించారు రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్. నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయానికి అనువైన వాతావరణంతోనే రైతులను గ్రామాల్లో ఉంచగలమని ఆయన స్పష్టంచేశారు. అంతర్జాతీయ విత్తన పరీక్షల సంఘం (ఇస్టా) కాంగ్రెస్ హైదరాబాద్‌లో శుక్రవారం ముగిసింది. ఈ సదస్సులో గవర్నర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ 'విశ్వమంతా విత్తన విప్లవం రావాలి. ప్రపంచ ఆకలి తీరాలి. ఆహార భద్రతతో మానవాళి సంతోషంతో మురవాలి. విత్తనం పుట్టుక మొదలు అభివృద్ధి వరకు సమగ్ర చర్చ జరగాలని' గవర్నర్ పిలుపునిచ్చారు. వ్యవసాయంలో విత్తనం చాలా కీలకం అని, కల్తీ విత్తనం అమ్మడం అంటే ఆత్మహత్యకు కారణం అయినట్లేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విత్తన చట్టంతో కల్తీ విత్తనాల మీద ఉక్కుపాదం మోపామని తెలిపారు. తగ్గుతున్న నేలలు, నీటి వనరులు, విద్యుత్తు సదుపాయం నేపథ్యంలో ప్రపంచ మానవాళి భవిష్యత్తు ఆహారభద్రతకు విత్తన విప్లవం రావాలని కోరారు. పారిశ్రామీకరణ తప్పనిసరని అదే సమయంలో వ్యవసాయ వనరులు తరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన విత్తనమే దీని పరిష్కార మార్గమని నరసింహన్ అన్నారు. నాణ్యతపై సంపూర్ణ పరిశోధన జరగాలని సూచించారు. మన దేశ ప్రజల జీవనానికి వ్యవసాయమే ప్రధాన ఆధారమన్నారు. వారి ఆర్థికవృద్ధి సాగు బాగుతోనే ముడిపడి ఉందన్నారు. ఈ సదస్సు నిర్వహణ ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా సంతోష బీజాలు వెల్లి విరి సేందుకు దోహదపడాలన్నారు. సదస్సు నిర్ణయాలు రైతుల పొలాలలో అన్వయించుకునేలా ఉపయోగపడాలని గవర్నర్ ఆకాంక్షించారు.

రైతు అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి: నిరంజన్‌రెడ్డి

రైతు అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని రకాల వనరులను ఉపయోగించుకుని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 'ఇస్టా'సదస్సు నేపథ్యంలో తెలంగాణ నాణ్యమైన విత్తనోత్పత్తికి చిరునామా కావాలన్నారు. రాష్ట్రంలో 3 లక్షల మంది శిక్షణ పొందిన విత్తనోత్పత్తిదారులు ఉన్నారన్నారు. మూడు లక్షల ఎకరాలలో ఇప్పటికే విత్తనాల ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఏడాదికి 65 లక్షల క్వింటాళ్ల విత్తనాల దిగుబడి వస్తుందని, దేశంలోని పది రాష్ట్రాలకు తెలంగాణ నుంచి విత్తనాలు సరఫరా అవుతున్నాయని మంత్రి తెలిపారు. విత్తన రంగ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇస్టా-భారత విత్తన పరిశ్రమ కలిసి పనిచేయాలన్నారు. దేశంలో విత్తన కల్తీని నివారించేందుకు సీడ్ ట్రేసబిలిటీ (విత్తన గుర్తింపు) టెక్నాలజీతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో విత్తనమే ప్రధాన పథకమన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి మాట్లాడుతూ 'ఇస్టా' సదస్సు నిర్వహణతో తెలంగాణ విత్తన పరిశ్రమను ప్రపంచస్థాయికి ప్రదర్శించ గలిగామన్నారు. రైతులకు విత్తన రంగంపై ఏర్పడిన అవగాహనతో ఖర్చు తగ్గడంతో పాటు మరింత విత్తన సాగు విస్తీర్ణం పెరుగుతుందని, పూర్తిస్థాయిలో విత్తనరంగ సామర్థ్యాన్ని విదేశాలకు ఎగుమతి ద్వారా సద్వినియోగ పరుచుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్టా చైర్మన్ క్రెగ్ మెక్ గ్రిల్, రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రాహుల్ బొజ్జా, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వర్ రావు, డైరెక్టర్ డాక్టర్ కేశవులు తదితరులు హాజరయ్యారు. గవర్నర్‌కు వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఇస్టా సదస్సు ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న గవర్నర్ నరసింహన్

నేటి నుంచి మెడికల్ కన్వీనర్ సీట్లకు

సర్టిఫికెట్ల పరిశీలన

- వచ్చే నెల ఐదో తేదీ వరకు కొనసాగనున్న ప్రక్రియ
- షెడ్యూల్ ప్రకటించిన కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోని కన్వీనర్ కోటా ఎంబీబీఎస్, బీడీఎస్‌లలో ప్రవేశాలకు శనివారం నుంచి వచ్చే నెల 5 వరకు ధ్రువపత్రాల పరిశీలనకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య వర్సిటీ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 2019-20 విద్యాసంవత్సరంలో కన్వీనర్ కోటాలో కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. మొత్తం నీట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందిన వారిలో 13 వేల మందికి పైగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు వీసీ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఆధారంగా ప్రొవిజనల్ మెరిట్ జాబితాను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు.

5 కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన

ఐదో తేదీ వరకు వరంగల్‌లో ఒక కేంద్రం, హైదరాబాద్‌లో నాలుగు కేంద్రాల్లో.. మొత్తం ఐదు కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలనకు అధికారులు ఏర్పాట్లు చేశారు. నాన్ లోకల్ అభ్యర్థులతో పాటు స్పెషల్ కేటగిరీ అభ్యర్థులకు జేఎన్టీయూలో ఈ నెల 29 నుంచి 5వ తేదీ వరకు, అలాగే లోకల్ అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఏవీ కాలేజ్, పీజీఆర్ ఆర్‌సీడీఈ ఉస్మానియా క్యాంపస్, వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో 29 నుంచి జూలై 4 వరకు, నిజాం కాలేజీలో జూలై 1 నుంచి 4 వరకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుంది. ధ్రువపత్రాలు పరిశీలన అనంతరం తుది మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. పూర్తి సమాచారం www.knruhs.in, www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్‌లలో చూడొచ్చని యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్)కు 10 శాతం రిజర్వేషన్ల అమలు, అందుకోసం అదనంగా 25 శాతం సీట్ల పెంపుపై ఎంసీఐకి పది కాలేజీలు దరఖాస్తు చేసిన సంగతి తెలిసిందే.

'ఇంజనీరింగ్' ఫీజు పెంపు దిశగా కసరత్తు

- నేడు యాజమాన్యాలతో టీఎస్‌సీహెచ్‌ఈ, ఏఎఫ్‌ఆర్‌సీ భేటీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజు పెంపు దిశగా కసరత్తు మొదలైంది. యాజమాన్య ప్రతిపాదిత ఫీజును అమలు చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. కొత్త ఫీజులు ఖరారు చేసే వరకు కొంత మేర ఫీజు పెంచేందుకు అధికార వర్గాలు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా ఈనెల 29న యాజమాన్యాలతో సమావేశం నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి, ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిటీ చర్యలు చేపట్టాయి. కొత్త ఫీజులను ఖరారు చేసేవరకు ఇప్పటివరకు వసూలు చేసిన ఫీజులనే అమలు చేయాలని కోరాలన్న నిర్ణయానికి వచ్చాయి. అయితే యాజమాన్యాలు అందుకు అంగీకరిస్తాయా లేదా అన్నది తేలాల్సి ఉంది.

10 నుంచి 15 శాతం వరకు..

పాత ఫీజుల అమలుకు యాజమాన్యాలు ఒప్పుకోకపోతే ఎలా ముందుకు సాగాలన్న ఆలోచనలు ప్రభుత్వం ఇప్పటికే చేసింది. కాలేజీలు ప్రతిపాదించిన ఫీజును అమలు చేస్తే మాత్రం తల్లిదండ్రులు తీవ్ర వ్యతిరేకత వస్తుందన్న నిర్ణయానికి అధికారవర్గాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మధ్యేమార్గంగా కొంత మేర ఫీజు పెంపునకు అంగీకరించాలన్న అలోచనల్లో అధికారులు ఉన్నట్లు తెలిసింది. 29న ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్యభవన్‌లో సమావేశం నిర్వహిస్తోంది. ఇందులో యాజ మాన్యాల నిర్ణయం మేరకు ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల షెడ్యూల్ ఆధారపడి ఉంది. ఈ నెల 27 నుంచే వెబ్ ఆప్షన్లను ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ కోర్టు తీర్పు కాపీ అందలేదని ప్రవేశాల కమిటీ వెబ్‌ఆప్షన్ల ప్రక్రియను వాయిదా వేసిం ది. వచ్చే నెల 1 నుంచి 4 వరకు వెబ్‌ఆప్షన్లు స్వీకరించేలా షెడ్యూల్‌ను సవరించిం ది. యజ మాన్యాలు అధికార వర్గాల ప్రతిపాదనలకు ఒప్పుకోకపోతే ఇంజనీరింగ్ ప్రవేశాల షెడ్యూ ల్‌ను మరికొన్నాళ్లు వాయిదా వేసి, ఫీజులు ఖరారు చేయాలన్న ఆలోచనల్లో ఉన్న ట్లు సమాచారం. 10 నుంచి 15 రోజుల్లో ఫీజులను ఖరారు చేశాకే ముందుకు సాగే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఇక కోర్టు తీర్పు కాపీ బుధవారం రాత్రి అందింది. అది అందాక ఆగమేఘాలపై కోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు సిద్ధమైంది. అయితే శుక్రవారం నాడు కూడా అప్పీల్ చేయలేకపోయింది.

కోర్టును ఆశ్రయించిన కాలేజీలకూ..

మొదట కోర్టును ఆశ్రయించిన 6 కాలేజీల్లోనే యాజమాన్య ప్రతిపాదిత ఫీజును అమలు చేయాలని కోర్టు తీర్పునివ్వగా, అదే తీర్పును తమకు వర్తింపజేయాలని మరో 75 కాలేజీలు కోర్టుకు వెళ్లాయి. వాటికి కూడా కోర్టు అదే తీర్పును అమలు చేయాలని శుక్రవారం ఉత్తర్వులిచ్చినట్లు ఉన్నత విద్యా మండలి వర్గాలు పేర్కొన్నారు. ప్రభుత్వం గురువారం ఏఎఫ్‌ఆర్‌సీకి చైర్మన్‌ను నియమించింది. ప్రక్రియ చేపట్టినా ఫీజుల ఖరారుకు 10 రోజుల సమయం పట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే యాజమాన్యాలతో చర్చించేందుకు 29న సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. కొత్త ఫీజులను ఖరారు చేశాక హెచ్చు తగ్గులను సర్దుబాటు చేసుకునే వెసులుబాటున్నా అది కారణంగా అయ్యే పరిస్థితి వస్తుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.

గురుకుల టీచర్స్ TET Paper - I&II
TGT/PGT/PET/LIBRARIANS
S.I/కానిస్టేబుల్స్
FREE DEMO: 30-06-2019 at 10.08 am
RAMAIAH COMPETITIVE COACHING CENTRE
Opp: Konark Theatre Dilsukhnagar, Hyd
Cell :8885555202 9246208422

అబ్బూరి ఛాయాదేవి కన్నుమూత

- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన సాహితీవేత్త
- ఆమె కోరిక మేరకు ఈఎస్ఐ వైద్య కళాశాలకు పార్థివదేహం అప్పగింత
- కళ్లను సేకరించిన ఎల్వీ ప్రసాద్ వైద్యులు
- సీఆర్ ఫౌండేషన్‌లో భౌతికకాయానికి ప్రముఖుల నివాళి
- సంతాపం తెలిపిన సీఎం కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: ప్రముఖ సాహితీవేత్త, కథా రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి (85) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు వృద్ధాశ్రమంలో కన్నుమూశారు. తన మరణానంతరం దేహాన్ని ఖననం చేయరాదని, వైద్య పరీక్షలకు ఇవ్వాలన్న కోరిక మేరకు ఆమె భౌతికకాయాన్ని ఈఎస్ఐ వైద్య కళాశాలకు అప్పగించారు. అలాగే కళ్లను ఎల్వీ ప్రసాద్ వైద్యులు సేకరించారు. ఆమె 1933 అక్టోబర్ 13న రాజమండ్రిలో జన్మించారు. మద్దాల వెంకటాచలం, రమణమ్మ ఆమె తల్లిదండ్రులు. ప్రముఖ రచయిత, విమర్శకుడు, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు అబ్బూరి వరదరాజేశ్వరరావు ఆమె భర్త. ఆయన చాలాకాలం క్రితమే చనిపోయారు. వారికి పిల్లలు లేరు. వయోభారం కారణంగా ఛాయాదేవి బాగ్‌లింగంపల్లిలోని సొంతింటిని అమ్మేసి 2012లో సీఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి వెళ్లారు. అప్పటి నుంచి అక్కడే ఉంటున్నారు. ఛాయాదేవి మరణవార్త తెలియడంతో అభిమానులు, పలువురు రచయితలు, జర్నలిస్టులు సీఆర్ ఫౌండేషన్‌కు చేరుకొని ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు.

కంటతడి పెట్టించిన లేఖ...

భూమిక సంపాదకులు కొండవీటి సత్యవతిని కూతురిలా భావించిన ఛాయాదేవి... సీఆర్ ఫౌండేషన్‌కు వచ్చిన సమయంలో 2012 మే 21వ తేదీన సత్యవతికి ఓ లేఖ రాశారు. అప్పటి నుంచి ఆ లేఖను ఆమె చదవలేదు. ఛాయాదేవి మరణంతో అందరి సమక్షంలో ఆ లేఖను చదివి వినిపించారు. లేఖను చదివిన సత్యవతితో పాటు అక్కడ ఉన్నవారంతా కన్నీటిపర్యంతమయ్యారు.

(లేఖ పూర్తి పాఠం ఫ్యామిలీలో)

కీర్తి బాధితురాలిని అనేవారు: సత్యవతి

సోషల్ మీడియాలో ఎవరైనా తన గురించి పోస్టులు చేస్తే ఛాయాదేవి విసుగుచెందేవారని, ఎవరైనా ఫోన్ చేసి అభినందించినా తాను కీర్తి బాధితురాలిననే వారని కొండవీటి సత్యవతి గుర్తుచేసుకున్నారు. చిన్న బొమ్మలు, బొకేను గిఫ్ట్ ఇస్తే దాన్ని ఓ కళాఖండంగా తీర్చిదిద్ది షో కేస్‌లో పెట్టే వారని, ఒంటరిగా ఉన్నాననే భావన ఆమెలో ఎప్పుడూ కనిపించలేదన్నారు.

సీఎం కేసీఆర్ సంతాపం...

అబ్బూరి ఛాయాదేవి మృతిపట్ల సీఎం కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అయిన ఛాయాదేవి తెలుగు సాహిత్య రంగానికి చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

వదిన స్ఫూర్తితో రచయిత్రిగా..

తన సోదరుడు మద్దాల గోపాలకృష్ణ భార్య, ప్రముఖ రచయిత్రి రుక్మిణి స్ఫూర్తిగా ఛాయాదేవి ఎన్నో కథలు రాశారు. బోన్‌సాయ్ బ్రతుకు, ప్రయాణం సుఖాంతం, ఆఖరికి ఐదు నక్షత్రాలు, ఉడ్‌రోజ్ కథలు ఆమెకు మంచిపేరు తెచ్చిపెట్టాయి. బోన్‌సాయ్ బ్రతుకు కథని 2000 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో పెట్టింది. ఆమె రాసిన 'తన మార్గం' కథా సంపుటికి 2005లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 1996లో తెలుగు విశ్వవిద్యాలయం అవార్డును, 2003లో వాసిరెడ్డి రంగనాయకమ్మ ప్రతిభా పురస్కారాన్ని ఆమె అందుకున్నారు. పురుషాధిపత్య విలువలపై సునిశితమైన విమర్శనాస్త్రాలను సంధిస్తూ ఆమె రాసిన కథలు పాఠకులను ఎంతో ఆలోచింపజేశాయి. స్త్రీల జీవితాల్లోని దృక్కోణాలను కథల్లో ఛాయాదేవి ఆవిష్కరించారు. ఛాయాచిత్ర కథనం పేరిట బాల్యం నుంచి బ్లాక్ అండ్ వైట్ ఫొటోలతో తన జీవిత చరిత్రను వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.

జస్టిస్ ఎన్.వి.రమణతో సీఎం కేసీఆర్ భేటీ

సాక్షి, హైదరాబాద్: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు భేటీ అయ్యారు. సంజీవరెడ్డినగర్‌లో జస్టిస్ రమణ ఇంటికి వెళ్లిన కేసీఆర్ దాదాపు గంట పాటు ఆయనతో సమావేశమయ్యారు. న్యాయమూర్తుల ఖాళీల భర్తీపై వీరిద్దరు చర్చించినట్లు తెలిసింది. ఇప్పటికే తెలంగాణ హైకోర్టు కొలీజియం సిఫారసు చేసిన ఏడుగురు న్యాయవాదుల పేర్ల గురించి కూడా చర్చ జరిగినట్లు సమాచారం.

స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: విద్యుత్ స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టును హైదరాబాద్‌లోని స్కాడా కార్యాలయంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్పీడీసీఎల్) సీఎండీ జి.రఘుమారెడ్డి ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు అమలుకోసం ఈసీఐఎల్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఇంధన మంత్రిత్వ శాఖ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్ట్‌కు గతంలో రూ.41.82 కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా 8,800 గృహ వినియోగదారులకు సింగిల్ ఫేజ్ మీటర్లు అమర్చినట్లు తెలిపారు. 11 కేవీ ఫీడర్ల ఆటోమేషన్ కోసం ఆటో-రేక్లోజర్స్, రింగ్ మెయిన్ యూనిట్స్, ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్స్ వంటి ఆటోమేషన్ పరికరాలను అమర్చామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ పనితీరును/ఫలితాలను బట్టి భవిష్యత్‌లో ఈ స్మార్ట్ మీటర్ విధానాన్ని విస్తరింపజేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస రెడ్డి, కె.రాములు, మదన్ మోహన్‌రావు, ఎస్.స్వామి రెడ్డి, పి.నరసింహారావు పాల్గొన్నారు.

అన్ని దారులు బీజేపీవైపే: లక్ష్మణ్

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీనే అసలైన ప్రత్యామ్నాయమని, ఇక అన్ని దారులూ తమ వైపేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. బీజేపీ మినహా ఇతర పార్టీల్లో ఏమీ లేదన్న భావన ప్రజల్లో వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర టీడీపీ నేతలు మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ చాడా సురేశ్‌రెడ్డి, మాజీ మంత్రి బోడ జనార్దన్ తదితరులు గురువారం ఢిల్లీలో బీజేపీలో చేరారు. వారితో కలసి లక్ష్మణ్ శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో పోటీ చేయలేని దుస్థితిలో టీడీపీ ఉందని, కాంగ్రెస్ పోటీ చేసినా ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. టీఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందన్నారు. కేసీఆర్‌లో అభద్రతాభావం నెలకొందని, నిద్రలో కూడా బీజేపీ గురించే కలవరిస్తున్నారన్నారు. త్వరలోనే ప్రజలు టీఆర్ఎస్‌ను పక్కకు తప్పిస్తారని, ఆ పార్టీ నేతల్లో ఇప్పటికే అంతర్మథనం మొదలైందని, వారిని నిలదీసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. 2023 తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని, మోదీ తరహా పాలనను అందిస్తామన్నారు.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792